శ్రీ కృష్ణ పరమ గురుభ్యో నమః.

శ్రీ వెలుగోటి

సర్వజ్ఞకుమారయాచేంద్ర భూపాల

విరచితంబైన

294.592

మనస్సాక్ష్యము.

అనుతత్త్వగ్రంథము.

చెన్నపురి, తండ్యార్‌పేట
తిరువట్టూర్ హైరోడ్డులోనుండు
శారదాంబా విలాస ముద్రాక్షరశాలయందు
నాల్గవ పర్యాయము
ముద్రింపబడినది.

౧౮ ర్జాతీ సం॥

జూలై నెల.

MADRAS

1113

మనస్సాక్ష్యమను

తత్త్వగ్రంథము నందలి విషయ సూచిక.

పుటసంఖ్య,	విషయములు.
౧	భూమిక.
౩	ఈగ్రంథము వ్రాయుటకుఁ గారణము.
౫	ఈగ్రంథము వ్రాయు సాహసము.
౬	లోకతత్త్వనూపణ.
౮	గ్రంథారంభము.
౯	సర్వమతములు చేరిన మతత్రయము
,,	అనాత్మవాదుల మతస్వరూపము.
౧౧	ఆత్మవాదుల మతస్వరూపము.
౧౪	పరమాత్మ వాదుల మతస్వరూపము.
,,	శివ నారాయణాది రూపములు సందిగ్ధము లనుట.
౨౨	వేదములలో నన్నిభాగములు ప్రమాణములు కావనుట.
౨౪	మనవేదములు దైవ ప్రోక్తములు గావు ఋష్యాదులే చెప్పినవనుట.
౨౫	వేదాదులందుఁ బరస్పర విరోధములు.
౨౮	తత్త్వములు ఛందస్సులచేతను ఋషులచేతను నానాప్రకారములుగఁ జెప్పబడె యున్నవనుట.
౩౩	స్మృత్యాదులు ఈవలి వారలు చెప్పినవనుట.
౩౪	వేదము లనాదులు గావనుట.
౩౫	సంస్కృత భాషలోనుండు వేదములేమి ఇతర భాషలలో నుండు వేదములేమి దేవుడు చెప్పినవిగాని పంపినవిగాని కావనుట.
౩౬	అంతటి వేదాదులు దేవుడు చెప్పినవి గావనుటకు సూక్ష్మములుగాఁ గనుపెట్టఁదగిన విరోధములు.

పుటసంఖ్య.	విషయములు.
౩౮	మనస్సాక్షి గోచర సిద్ధాంతము.
౪౨	మతస్థులు చెప్పే ప్రపంచ సృష్టిభేదములు.
౪౩	అనుమాన ప్రమాణ సిద్ధకారణ స్వరూపము.
,,	సర్వకారణ కారణ స్వరూపోపాసన.
౪౬	విషయాదు లనుభవించుచునే భగవంతు నుపాసింపవచ్చు ననుట
౪౯	సర్వకాల సర్వదేశముల యందును భగవంతుని నిరీక్షింపవచ్చుననుట.
౫౬	ఉపోద్ఘాత స్తోత్రశ్లోకములు.
,,	మంగళశ్లోకము.
,,	క్షమాపణ.
,,	తత్వప్రశ్నరూపకప్రార్థన.
౫౭	మనస్సాక్షిగోచరము.
౫౮	ఉపాసనక్రమము.
,,	అనిశ్చిత జీవ స్వరూపము.
,,	పరిపూర్ణ మనో నిశ్చయము.
౫౯	భగవద్గుణ క్రియా ప్రతిపాదక సర్వేశ్వరాది నామస్తోత్ర శ్లోకములు.
౬౧	జగన్నాథనామస్తోత్రము.
౬౩	చరమశ్లోకము.
,,	ఉపోద్ఘాత స్తోత్ర శ్లోకములకు భావము.
,,	మంగళశ్లోకమునకు భావము.
౬౫	క్షమాపణ.
౬౬	తత్వప్రశ్నరూపకప్రార్థన.

పుటసంఖ్య.	విషయములు.
౬౯	కర్మముయొక్క యనాదిత్వమెట్టిది.
,,	ధర్మాధర్మ స్వరూపమెట్టిది
౭౧	మనస్సాక్షిగోచరము.
౭౨	శరణాగతి
౭౩	ఉపాసనక్రమము.
,,	బ్రహ్మేతరానుభూత విషయోపాసనలు.
౭౭	అద్వార సద్వారోపాసనలవివరము.
౮౨	అనిశ్చితజీవస్వరూపము.
,,	పరిపూర్ణ మనోనిశ్చయము.
౮౩	సర్వేశ్వర స్తోత్రమునకు అర్థము.
౮౯	జగన్నాథ నామ స్తోత్రమున కర్థము.
౧౦౩	జగన్నాథాద్యసాధారణ నామములు శ్రీభగవద్గీతాది గ్రంథముల నుండి గ్రహింప బడినవనుట.
౧౦౪	నారాయణ నామముహిరణ్యగర్భవాచక మనుట.
౧౦౫	చరమశ్లోక భావము.
౧౦౭	ప్రాయశ్చిత్తములలో కృచ్ఛ్ర చాంద్రాయణాదులకంటె భగవన్నామ స్మరణము ముఖ్యమనుట.
౧౦౮	భగవన్నామ స్మరణము ముఖ్య ప్రాయశ్చిత్త మన్నందుకు ప్రమాణము.
౧౦౯	అనుతాప పడుట ప్రాయశ్చిత్తము కాదనుట.
,,	పుణ్యపాప స్వరూప నిర్ణయము.
౧౧౪	యుక్తి శాస్త్రముయొక్కయు ఉపదేశశాస్త్రముయొక్కయు వివరణము.
౧౧౫	కొందరి మతస్థుల దురభ్యాస దురాచారములు.

పుటసంఖ్య, విషయములు.

౧౧౬ దురాచారములు గలమతములు.



౧౨౧ ఈగ్రంథ సమష్టిభావము ఈయంగుళీయకము నందలి రెం అక్షరములం దిమిడియున్నదనుట.

౧౨౪ జగన్నాథునిం బ్రతిపాదించు ముఖ్యశ్లోకము.

,, ఇహమునకు మానము బరమునకు నామమును ముఖ్యసాధనమనుట.

౧౨౬ ఎల్లవారికిం దెలియుటకై యిందు గ్రామ్య పదంబులను బ్రయోగింపబడ్డవనుట.

శ్రీకృష్ణ పరమ గురుభ్యోనమః.

మనస్సాక్ష్యము-అనుగ్రంథము.

భూమిక.

నేననేక దేశములు తిరిగి యనేక మతముల రహస్యముల దెలిసి కొనియు ననేక మతస్వరూపములం దెలుపు శంకరవిజయాదిగ్రంథములను దబిస్తానే మజాహెబు అను ఫార్సీ గ్రంథమును జూచియు వినియు ననేకులతో వాదించియు వైదికమతంబులనంబడు త్రిమతంబుల పండితుల వల్లదద్విషయములు చక్కగా బోధపరచుకొనియు వేదాంతగ్రంథముల బెక్కుజూచియు ననేకసంవత్సరములు దీర్ఘాలోచన జేసియు శ్రుతిస్మృత్యాది స్వరససిద్ధములై యుక్తిసహములైన తత్త్వాంశములు భగవత్ప్రేరణవల్ల నాబుద్ధికిగోచరించినవి యుదహరించి శ్రీవెలుగోటిబంగారు యాచేంద్ర భూపాల కుమారుండను సర్వజ్ఞ కుమార యాచేంద్రాభిధానుండ నగు నేను మొదల శ్రీ గీతార్థ సారసంగ్రహం బను గ్రంథమురచించినాడను.

అయితే అనేకభాషలతో వారివారి వేదములుండగా సంస్కృతభాషతోనుండు శ్రుతిస్మృత్యాదులలో స్వరససిద్ధములైనయంశములు మొదల గ్రంథముగానేల వ్రాసితిరంటే సంస్కృతభాష బహుభాషలకు మాతృభాషగానున్నందున వ్రాసితిని ఎట్లనగా. ఈభాషలో తఱుచుగా నామంబులకు, ప్రకృతి ప్రత్యయముల వలన నర్థ నిర్ణయము గలిగియున్నది ఇందువలన సమస్తభాషలు సంస్కృతభాషలో నుండు నానాపదార్థములను జెప్పు పర్యాయనామములలో నొక్కొక్క నామములో నుండి తద్భవతత్సమములుగాను నితరభాషలలో ఆపదార్థములకే నామములు పుట్టియున్నవి.

ఈప్రకారముగా నితరభాష పర్యాయ నామములలో నుండి సంస్కృత భాషగాని తదితరసమస్త భాషలుగాని పుట్టియుండలేదు ఇందుకు నిదే నిదర్శనము.

అయితేఅరబ్బీభాషమాత్రము సంస్కృత పర్యాయ నామములవలన తద్భవములుగా కొన్నివస్తువులనామములు పుట్టినవేగాని ప్రాయశః దేశ్యనామములుగనున్నవి ఇంతేగాక సంస్కృతభాషకుదేశము లేదు అక్షరములు లేవు అయితే కొందరు నాగరము అక్షరములలో బాలబోధఅక్షరములను, మహారాష్ట్రములో బాలబందుఅక్షరములను, ద్రవిడములో గ్రంథాక్షరములను, సంస్కృతభాషయొక్క అక్షరములని వారువారు చెప్పుచున్నారుగాని అట్లుగావు ఇంగ్లీషులో, వ్రాసే అక్షరములకున్ను, గ్రంథములుఅచ్చువేసేఅక్షరములకున్ను;ఎట్లుభేదముగానున్నవో ఆలాగే యెగువ వ్రాసినభాషలలో గ్రంథములువ్రాయుటకు ఏర్పఱచుకొన్న అక్షరములేగాని సంస్కృతభాషకు సంబంధించిన అక్షరములుగావు.

ఇట్టిహేతువులచేత సమస్తభాషలకు మాతృభాషగా నున్నదిగానసంస్కృతభాషలోనుండువేదాదులందుగలభాగములు స్వరససిద్ధములుగానుండునవి మొదలవ్రాసితిని. వేదబాహ్యులు దానినొప్పుకొనరుగనుక ప్రత్యక్షానుమాన ప్రమాణయుక్తిసహాముగాసారాంశపంచకంబును నను గ్రంథమును రచించినాడను.

ఇంకననేకసేశ్వరమతస్థులవేదశాస్త్రములలోనునుండు భాగములు నామనస్సాక్షితో యోచించి యుక్తమైనవి గ్రహించి "దైవము సత్యముగానున్నాడని" నిశ్చయించి యట్టి జగత్కర్తయైనసర్వేశ్వరుని నుపాసించురీతి జగన్నాథుడునాబుద్ధికి గోచరింపజేసిన చరమాభిప్రాయమును దెలిపెడు నీమనస్సాక్ష్యము అనునీగ్రంథమును వ్రాయుచున్నాడను.

ఇందుకు మూడంశములుముందుగా వివరించవలసిన యావశ్య కముగానున్నది అవియెవ్వియనిన.

౧, ఈగ్రంథము వ్రాయుటకు గారణంబును
౨, ఇట్లివ్వగువ్రాయనిదివ్రాయుటయందు నాయొక్క సాహసంబును
౩, ఇందునగురించిలోకపమాపణంబును

ననునివిమూడు.

—(*) ఈగ్రంథము వ్రాయుటకు గారణము. (*)—

ఏమనగా ననేకమతస్థులయొక్క వారివారి వేదశాస్త్రములలో నుండుభాగములు రెండు.

౧, ధర్మములను దెల్పు కర్మకాండము.
౨, తత్వములను దెల్పుజ్ఞాన కాండము.

మొదటిది దేశకాల కులాగతములుగా దేహారోగ్య పారిశుద్ధ్యా దులకును అసహ్యానివృత్తికిని నితరులజీవనోపాయమునకును అప్పటప్ప టివిద్యమానములను బట్టి బుద్ధిమంతులచే నేర్పరచ బడిన ధర్మములు గలది కర్మకాండము.

అయితే ఆప్రకారము ఆచరించుటకొరకు అర్థవాదములుగా అపూర్వముగలుగునట్లుశాస్త్రములలోవ్రాసియున్నారు అదిసరికాదు ఇందుకు నిదర్శనము కొన్నిటికి అకరణేప్రత్యవాయమని చెప్పియుండు నదిసరియగునా. యెందువల్లనంటే అభావమువలన భావోత్పత్తిగలు గునా. "అభావాత్ భావోత్పత్తి గలుగదు" అని శంకరాచార్యులవా రు తైత్తిరీయోపనిషద్భాష్యములో వ్రాసియున్నారు. యోచించుడు. గాననందులోవిశేషములుగా వ్రాయవలసినది అంతగా ఆవశ్యకమని తోచలేదు.

అయినప్పటికిన్ని కొంచెము వ్రాయ వలసియున్నది ఏమనగా అన్నాదులిచ్చుటకు నందరుపాత్రులే యని యనేకమతస్థుల శాస్త్రము

లలో ప్రవాసియున్నారు హూణులుమాత్రము కాని నొప్పరు ఏలనంటే అవయవలోపాదులవలననేవిధమైనవృత్తిచేసుకొనిజీవింపజాలక యు వాలకుబోషకులులేకయు నుండు నశక్తులకుమాత్రముఅన్నాదులిచ్చు టయీశ్వరప్రీతియగునుగాని సోమరితనముచేతగష్టముచేయజాలక నా నావిధవేషములువేసుకొనియాచించువారికన్నాదులిచ్చుట యీశ్వరప్రీ తిగాదు ఏలననగా వారివారికి దేవుడిచ్చినశక్తిచేతకష్టపడిసంపాదించి జీవించుటవలన వారికిమదముతగ్గియెదటివారికష్టమునుతెలిసి మంచిగా ప్రవర్తించుదురు అట్లులేక అరోగదృఢగాత్రులుగానుండి యాచించు వారికిఅన్నాదులిచ్చినయెడలవారుకష్టముచేయకున్నందునమదముహె చ్చి దుర్విషయంబుల బ్రవేశించి లోకులను శ్రమపఱచుటకుహేతువగు చున్నదిఅనిచెప్పెదరుఇందుకు అధర్వణవేదము గోపథబ్రాహ్మణములో గుడ్డివారికి, కుంటివారు మొదలగు నసమర్థులకు, నన్నముఇవ్వవలెనని చెప్పబడియున్నది ఇందువల్ల మంచివారికిచ్చిన యెడలభగవద్ప్రీతికలు గునుగనుక ఇది సరిగానున్నది మరియును॥ శ్లో॥ పాత్రాపాత్రవిశేషో స్తి ధేనుపన్నగయోరివ । తృణాత్సంజాయతేక్షీరంక్షీరాత్సంజాయ తేవిషం॥ అనియున్నది గోవునకు అల్పమైనతృణము నిచ్చుటవలన క్షీర మును గలుగజేయుచున్నది పామునకుపాలుబోసిననువిషమును గలుగ జేయుచున్నది యిందువల్ల అన్నాదులిచ్చుటకు అందరుపాత్రులుగారు ఇకపాత్రులెవరనియంటే॥ విరక్తులు, ఆశ్రితులు, ఇతరవృత్తితో జీవింప జాలనియశక్తులయ్యునుబోషకులులేనివారు. వీరికిఅన్నాదులిచ్చుట యీ శ్వరప్రీతికరమగుననియుక్తికి వచ్చుచున్నది. సరే అయితే ఆశ్రితులకు ఇవ్వడము ప్రత్యుపకారముగా నేర్పడునుగాని భగవత్ప్రీతికర మెట్లగు ననియంటే ఇందుకు ప్రాచీనశ్లోకము ॥ అత్యాసన్నంపరిత్యజ్యమునేర్ధ త్తంచనిష్ఫలం॥ అనియున్నదిమరియును॥ మనుః ॥ శ్లో॥ శక్తఃపరజనేదా తాస్వజనేదుఃఖజీవిని। మధ్వాపాతోవిషాస్వాదస్సధర్మప్రతిరూపకః॥

శ్లో॥ భృత్యానాముపరోధేనయత్కరోత్యౌర్ధ్వదైహికం। తద్భవేదసుఖోదర్కం జీవతశ్చ మృతస్యచ ॥ అనియున్నది, అనగా, తనజనము దుఃఖముచేతజీవించుచుండగా శక్తుడయ్యును పరజనవిషయమైయిచ్చువాడగునేని, అది, పైకితేనెవలె నుండి పిమ్మట విషమును బోలెడు, ధర్మప్రతిరూపకము. అనగా ధర్మమువలె నుండు నధర్మము. అని భావము.

భృత్యులను కష్టపెట్టి, తా నేధర్మముచేయుచున్నాడో, అది తనకు నిహమునందును బరమునందును, ససుఖంబు గలుగజేయును. అనిభావము. గనుక ఆశ్రితపోషణముఖ్యధర్మమైయున్నది.

రెండవది.—తత్వములనుదెల్పుజ్ఞానకాండము ఇదియుక్తిసహితములై మనస్సాక్షికిరాదగినయంశములుగలది.

అయితే వారివారివేదశాస్త్రములయందుండు తత్వాంశములుకొన్నికొన్నివాస్తవములు కావు ఏలనంటే కొన్ని యుక్తిసహములు కాకయు, నేకవాక్యతలేకయు, నున్నందుననవినిజములైన సాక్ష్యములు కాజాలవు ఆవిరోధములు ఈగ్రంథములో వెనుక వివరించు చున్నాడను. ఇందువల్ల కేవలము మనస్సాక్షికి వచ్చు తత్వాంశములను జేర్చి యీ గ్రంథమువ్రాయవలసి వచ్చినది. ఇది కారణము.

—(*) ఈగ్రంథము వ్రాయుసాహసము. (*)—

ఏమనగా సమస్తమైనమతస్థులువారివారివేదశాస్త్రములరీతిగా దత్వములనమ్మిప్రవర్తించుచుండగానందుకు భంగముగానితరమతప్రతిక్షేపపూర్వకముగానేను ఈగ్రంథమును వ్రాయడము సాహసమేను.

అయితే యుక్తిసహములుకాకయు మనస్సాక్షికిరాకయునుండినా ఆతత్వములే ప్రమాణములని అంధపరంపరగానాయామతస్థుల నెంచుకొమ్మని భగవదుద్దేశ్యములేదు ఇందుకు భాగవతములోదశమ మందు శ్రుతిగీతాప్రారంభమునకు పూర్వము॥ శ్లో॥ బుద్ధీంద్రియమనఃప్రాణా

జ్ఞానానామసృజత్ప్రభుః । మాత్రార్థంచ భవార్థంచ ఆత్మనేకల్ప నాయచ॥ అని చెప్పియున్నది. ఇందుకు బుద్ధీంద్రియమనః ప్రాణములను జనులకు ప్రభువైన దేవుడు కలుగజేసియున్నాడు ఏలననగా నైహికాముష్మికములయందు వాడు తనకు మేలుగలుగజేసుకొనుకొరకు అనిభావము కాబట్టి వాడివాడి బుద్ధిచేత నాలోచించితే యుక్తిసహములుగా తన మనస్సాక్షికి రాని యంధపరంపరాప్రాప్తములైన తత్తచ్ఛాస్త్రోక్త తత్వములను ఎట్లునమ్మి ప్రవర్తించవచ్చును ॥శ్లో॥ గతానుగతికోలోకో నలోకః పారమార్థికః॥ అనగా, లోకము ముందుబోయినవారి వెంటనే పోవునది వస్తుస్థితి నెఱుగునది గాదు. అనున్యాయముగా నిప్పుడు అందఱు అదేలాగున ప్రవర్తించుచున్నారు. అట్లుప్రవర్తించుటలో, అందుల లోపలోపములుండినట్లయితే తనకేయనర్థము గాదా?

అయితే యామతస్థులకందఱికి చెర్పువస్తే నాకు రానిమ్మని ఆయా శాస్త్రమతాభిమానము నుంచుకొని ప్రవర్తించడము బుద్ధిలేని పశుధర్మముగాని మొగువ వ్రాసిన శ్లోకప్రకారముగ మనుష్యధర్మము గాదు.

అయితే నీకుదోచిన ప్రకారము నీవు నడుచుకొనవచ్చునే వారి వారికి తమమతములయందు సంశయములు గలిగేలాగున ఇతరమత ప్రతిక్షేపపూర్వకముగానీ గ్రంథమును వ్రాసియేల ప్రచురము చేయవలయునని తలచెదరు. ఇందులోనందరికి మేలుగలిగేదిగా నున్నందున నున్ను తాముసంపాదించిన పదార్థములను తామేయనుభవించవలెనన్న లోభము నాకు దేవుడు కలుగచేయనందున నున్ను యీగ్రంథము వ్రాసి ప్రచురము జేసితిని.

—(*)లోకక్షమాపణ(*)—

ఏమనగా సేశ్వరమతస్థుల శాస్త్రములలో నుండు యుక్తి సహములగా మనస్సాక్షికి రాదగిన యంశములు సేశ్వర మతస్థు లందరును

ముఖ్యముగా నొప్పుకొనియుండునవి సర్వశక్తిగల భగవంతు డున్నా డనియు ఆయననుస్మరించుచు వారివారి సద్ధర్మములను దప్పక దేవుడికి భయపడి సర్వమునకు దేవుడే గతియని దృఢవిశ్వాసముతో నడుచుకొమ్మని ముఖ్యముగా జెప్పియుండునవియే యీగ్రంథములో వ్రాయ బడుచున్నవి. ఇందువల్లనివి సేశ్వరమతస్థులకు నాక్షేపణీయములు గావు.

అయితే మధుమక్షికము కిట్టమునుద్రోసివేసి మధువును గ్రహించినరీతిగా నన్నిమతములలోను మనబుద్ధికియుక్తికి రానితత్వాంశములను ద్రోసివేసి మనస్సాంతికి వచ్చునంశములు మాత్రము ఈగ్రంథముగా వ్రాసినాడను. గనుక లోపములున్నయెడల క్షమించి సేశ్వర మతస్థులందఱు నీగ్రంథమును అంగీకరింతురని నమ్ముతాను అట్లంగీకరించక యీాస్యాసూయలతో నీగ్రంథమును నిందించువారికి నేనుభయపడను ఏలనంటే శ్రీమహాభారతము తెనుగులో ॥గీ॥ బుద్ధిమంతులవలన దుర్బుద్ధులధికు। వలన హీనులురూపసివలనం జెనంటి । వీరసూయలు సేయుదురీరసమున। నింతయు నెఱుంగవలవ దేయీాపువత్స ॥ అనియున్నదికాబట్టివిద్యాబుద్ధులు లేనివారుగుణగ్రహణము చేయజాలక యెదటిమేలోర్వలేక దూషణగా పిచ్చియాక్షేపములు చేయుదురు ఇందుకు ॥ శ్లో ॥ దహ్యమానా స్సుతీవ్రేణనీచాఃపరయశోగ్నినా । అశక్తాస్తత్పదంగంతుం తతోనిందాంప్రకుర్వతే ॥ అనియున్నది అనగా తీవ్రమైనపరులకీర్తియనునగ్నిచే నీచులు దహింపబడుచు, దత్పదముసుబొంద నశక్తులు గావున వారల నిందించుచున్నారు. అనిభావము. కాబట్టి అదినాకు భూషణమేను. యేలనంటే తమతమ మతములలో నేను జెప్పియుండు తత్వదోషములను మధ్యస్థులైన బుద్ధిమంతులయెదట పరిహారము చెప్పినన్ను ఒప్పించలేక అశక్తదుర్జనస్వభావముతో దూషించడము నాకు భూషణమేను ఎట్లనగా సింహమునుబూచి శునకము మొరగునట్లు. ఇందువల్ల తనలోపమును

నాయతిశయమును స్ఫుటముగావారు బయలు పరచు కొన్నట్టులగును వారలకు నింతే ప్రయోజనము. కాబట్టి యీగ్రంథమును వ్రాయు చున్నాను.

—(❀) గ్రంథారంభము. (❀)—

అయితే యీమనస్సాక్ష్యగ్రంథములో నందఱికి దెలియుటకు సులభముగా నతి సంగ్రహముగా దేలిక యగు వాడుకమాటలతో వ్రాయుచున్నాడను.

ఏమతకర్తలున్ను మనస్సాక్షికముగా నాలోచింపకనే నానా విధములుగ శాస్త్రములలో జెప్పియున్నారు యేలనంటే యెట్లుచెప్పి నను యెట్లుజేసినను సుఖదుఃఖాదులందరికి వారివారియదృష్టాను సార ముగా గలుగుటను బట్టి నిర్ణయముగాసుఖడంభ ద్రవ్యలోకసంగ్ర హార్థముగబక్షపాతముచేత మతగ్రంథములు వ్రాసిరిసుఖదుఃఖములు వారివారి యదృష్టానుసారముగ భగవంతుడు జరిపించు విషయమై దృ ష్టాంతము వ్రాసెదను-వారువారుభగవదంశములని చెప్పు రామకృష్ణులు, క్రీస్తు,మహంమదుమొదలగువార్ల విషయములలోనేమి, కొందఱికి వార్ల సంతతివార్ల విషయములలోనేమి, జరిగినకష్టములు దుర్మరణములు యోచించితే తెలియు చున్నది ఇంతయేగాక ,,అయోని జావతార మనిచెప్పంబడు నృసింహావతారము సంగతి విష్ణుభక్తులు కల్పించి చె ప్పినదిగానున్నది ఏలనంటేహిరణ్యకశిపుడు తపస్సుకు వెళ్లినప్పుడు ఆయనభార్య ప్రహ్లాదుడిని గర్భమందు గలిగి యున్నట్టున్నది అనేక దివ్యసంవత్సరములు తపస్సు చేసి వరముల బొంది వచ్చి హిరణ్యకశి పుడు అనేక సంవత్సరములు ప్రభుత్వముజేసిన వెనుక అప్పుడు చదువు కొనుబాలుడుగా నుండు ప్రహ్లాదునికొరకు నృసింహరూపము యె త్తినట్టున్నది.

ఈకాలవ్యత్యయ విరోధమును యోచించుడు. మరియును శివభక్తులు యీనృసింహుడువల్ల తెలియకలోకములను పాడుచేయుచునుంటే శివుడుశరభావతారమెత్తి యీనృసింహుని జంపినట్టు శరభోపనిషత్తులోను స్కాందాది పురాణములలో నున్న వ్రాసియున్నారు ఇట్లనేయీశరభుడిని విష్ణుశార్దూలావతారమెత్తి చంపినట్టుశాస్త్రములలోనున్నట్టువింటాను యిందువల్ల శానామట్టుకు యీవిషయములలో న్యాయాభక్తులు నిర్ణయముగా కల్పించిన యంశములు ఇట్టివి శానాయున్నవి యీలాటి వాటిలోనున్నశివకేశవులు ఒకరనొకరు చంపినట్టున్నదియిందువల్ల నెప్పటికెన్ని వారివారియదృష్టప్రకారముగ దేవుడు జరిపించే తీరునని యోచించవచ్చును.

అయితే దేవుడు సర్వశక్తి గలవాడు గనుక యనన్యగతిక శరణాగతి వలన దేవుడికి దయ వచ్చిన యెడల వారి కష్టములను బోగొట్టనున్ను గలడు అని తోచుచున్నది.

—(*)సర్వమతములు చేరిన మతత్రయము.(*)—

లోకములో నుండు మతము లన్నియు అనాత్మాత్మపరమాత్మవాదులమతములను నిమ్నాషు మతములలోనేయంతర్భూతములు కొన్నికొన్నిమతములు స్వల్పభేదములు మాత్రము కలిగి యున్నవేగాని తర్కింపగా సమష్టిపర్యాకాష్ఠ లిమ్మూడేయగునుఅనాత్మవాదులమతమనగాస్వభావవాదుల మతము ఆత్మవాదుల మతమనగా జీవబ్రహ్మవాదుల మతముపరమాత్మవాదులమతమనగా చిదచిత్తులకు నీశ్వరుడైజగత్కర్తయైన పరమాత్మనుపాసించు వారిమతము.

—(*)అనాత్మవాదుల మతస్వరూపము.(*)—

స్వభావవాదులు ప్రపంచము స్వభావమువల్లగలిగినదని చెప్పుచున్నారు అట్లగుపక్షమునవస్తుస్వభావములను దెలుపునాయాశాస్త్రం.

ఋలనున్న ప్రకారముగ రసవాదములవలన గాని యోగాదులవలన గాని వా
ట్లవాట్లస్వభావములచేత నణిమాదిసిద్ధులుగలుగజేసికొని జరామరణా
దులుగలుగకుండ నెల్లప్పటికిఁబ్రతికియుండవచ్చును మఱియును దానురూ
పాంతరముబొందుటయు బరకాయప్రవేశంబు చేయుటయు జచ్చిన
ప్రాణులబ్రతికించుటయు ననునీలాటిపనులను జేయవచ్చును అట్లులేదు
కాబట్టి అట్లుచెప్పగూడదు.

ఏలననగా స్వభావము జడమాటచేతనున్ను అందువల్ల వస్తువులు
గాని వస్తుగతస్వభావములుగాని తమంతటగలుగజాలవు గనుకనున్ను
అయ్యావి ప్రప్రథమమందు సర్వజ్ఞత్వసర్వశక్తిత్వాదులుగలవాడు అనే
కోపయోగముల కొఱకు యోచించి నిర్మించవలసినదిగా నుండుటచే
తనున్ను ప్రపంచము తనంతట గలిగినదని చెప్పగూడదు ఏలనంటే లో
కములో నచేతన వస్తువులయందుండుదత్తత్స్వభావముల నెఱింగి చే
యుటకుగర్త యొకడులేకయే గడియారము టిల్లిగ్రాం పొగబండి మొ
దలైనవితమంతటకాజాలవు అచేతనమిశ్రితశిల్పములేగలుగుటకునిట్లుండ
గా జేతనాచేతనమిశ్రితచిత్రవిచిత్రప్రపంచము పరమకర్తలేనిదైకాజాల
దు. ఈలాటిప్రత్యక్షానుమానప్రమాణయుక్తులెన్ని జెప్పినను ఒప్పుకొనక
మొండివాదముచేయు నాస్తికులతో పూర్వము ఆస్తికులుచెప్పినయీక
డపటియుక్తివల్ల నాస్తికులుయుక్తిచెప్పజాలక పోయినారు ఏదనగా॥
శ్లో॥ నాస్తిచేన్నాస్తినోహాని రస్తిచేన్నాస్తికోహతః॥ అనిచెప్పినారు.

అనగాభగవంతుడులేనిపక్షమందు ఆస్తికునికిహానిలేదు ఉన్నప
క్షమందునాస్తికుడు ఈశ్వరుడులేడని చెప్పుటవల్ల ఆయనచేతశిక్షింప
బడుచున్నాడు అనియున్నదిగావుననాస్తికులును స్వభావవాదులు నైన
యనాత్మవాదుల మతము సరిగాదు. ఈవిషయమువిపులముగానేనుజె
ప్పిననాస్తికధ్వాంతభాస్కరములో నున్నది చూడుడు.

—(*) ఆత్మవాదుల మతస్వరూపము (*)—

జీవబ్రహ్మవాదులునైన శాంకరాద్వైతులు జీవుడేబ్రహ్మమని యు తక్కినవిమిథ్యయనియు జెప్పుచున్నారు అజ్ఞానదుఃఖాదు లనుభ వించుచున్నందున దనజీవాత్మ పరమాత్మ కానేరదు.

అయితే భ్రమచేతనజ్ఞానోపాధిలోజిక్కి యాపరమాత్మజీవా త్మయై దుఃఖాదు లనుభవించుచున్నాడను నెడల భ్రమించువాడు భ్రి మాధారరజ్జువు బూర్వముచూడబడుసర్పము నీమూడు లేకయేభ్రిమగ లుగదు ఇన్నియుంటేద్వైతముగలుగును ఇందువల్ల జగన్మిథ్యాత్వ నిరసనమాయెను మరియునుభ్రిమయెవరికి బ్రహ్మముసర్వోపాధివినిర్ము క్తుడునిర్గుణుడు నిర్వికారుడు అవ్యక్తుడు అతీంద్రియుడుఅద్వితీయుడు సత్యజ్ఞానానందస్వరూపుడుననియు జగత్తుమిథ్యయనియు వారేచెప్పు చు నట్టిబ్రహ్మమునకు భ్రిమయెట్లుగలుగుననియంటే ఆభ్రిమయునుభ్రి మయేయనిచెప్పుచున్నారు ఆపక్షములోరజ్జుసర్పభ్రిమముగూడా భ్రమ యయ్యేనేని సర్పము యథార్థము కావలసివచ్చును అందువలన ప్ర పంచముయథార్థమే కావలసివచ్చును మరియుమృషారూపమాయో పాధివలన ఈశ్వరుడైతాను బహువిధములయ్యేద నని సంకల్పాదులు గలిగి యబద్ధమైన యవిద్యచేతను నుపాధులుగల్పించి యందుదాను ప్ర వేశించి యుపాధివల్లినలేశవ్యవస్థగలిగి జీవాత్మయైయజ్ఞానదుఃఖాదు లనుభవించుచున్నాడని వారుచెప్పుచున్నారు ఇట్లెట్లుచెప్పనగును ఆప క్షములో మాయావిద్యలకు సత్యత్వమున్నూబ్రహ్మమునకు నిర్గుణనిర్వి కారాద్యనుపపత్తియు గలుగును. ఇంతేగాక ప్రపంచము మిథ్య (అన గాదబ్బర)యనియిందుకు స్వప్నదృష్టాంతము చెప్పుచున్నారు.

ప్రపంచము స్వప్నమువలె మిథ్యయయ్యేనేని ప్రపంచపదార్థ ములు అర్థక్రియాకారు లెట్లగును అనియంటే స్వప్నములో నింద్రియ

స్ఖలనాద్యర్థక్రియలు గలుగలేదాయని చెప్పుచున్నారు స్వప్నములో విషయిఅయినవీడిజ్ఞానముఅర్థక్రియాకారియైస్ఖలనాదులు గలిగించినదే గానివిషయమైనస్త్రీచేయునఖదంతక్షతాదులు దీనియందు గలుగలేదు గనుకస్వప్నవిషయములు అర్థక్రియాకారులుకాలేవు అనిచెప్పితే స్వప్నపదార్థంబులుస్వప్నములోఅర్థక్రియాకారులైనట్లు తెలియరాలేదాయని జవాబుచెప్పుతారు ఆయాస్వప్నపదార్థము లాస్వప్నపర్యవసానములోపోవుచున్నవిజాగ్రత్తలో ననుభూతపదార్థములు సుషుప్త్యాద్యవస్థావ్యవధానములుగలిగిననుతిరిగి జాగ్రదవస్థలయందు ఏకరూపములుగానుండుటచేత స్వప్నదృష్టాంతము చెప్పగూడదు ఇందువల్లనే వ్యాససూత్రములలోద్వితీయాధ్యాయమందుద్వితీయపాదములో ౨౮, ౨౯ సూత్రములలో, నాభావఉపలబ్ధేః వైధర్మ్యాచ్చనస్వప్నాదివత్, అనిచెప్పబడియున్నదిమరియుమాండూక్యోపనిషత్తుకు గౌడపాదాచార్యులవారుచేసినకారికలలోసృష్టిప్రకరణమందలిపరపక్షోపన్యాసములో, స్వప్నమాయాస్వరూపేతిసృష్టిరన్యైర్వికల్పితా, యనిచెప్పి, దేవస్యైషస్వభావోయమాప్తకామస్యకాస్పృహా, అనిసిద్ధాంతముచేసియున్నారు ఇంతేగాకచక్షురాది విషయమై అర్థక్రియాకారియగు ప్రపంచము భ్రమయయ్యేనేని పుణ్యపాపములే లేకపోవలసివచ్చును మరియును ప్రమకు విషయంబేదోకానరాదు ప్రమకువిషయంబగు హవార్థము కనుపించనవుడుభ్రమయనుశబ్దమునకుప్రవృత్తినిమిత్తకమెట్లోయోచించుడుఇందుకు జగత్తుమిథ్యయని బ్రహ్మసత్యమని చెప్పుచున్నారు ఎట్లనగా నిర్వికల్పసమాధిలో ప్రపంచము తోచదు గనుక ప్రపంచము మిథ్య యని చెప్పుచున్నారు

ఇందుకు నిద్రా మూర్ఛాదులలో ప్రపంచము తోచలేదే యింతమాత్రము చేతనే ప్రపంచము లేదని యెట్లు చెప్పనగును ఆకా

లమునందు ఇతరులకు గూడా ప్రపంచము లేకపోవునాః మరియును ప్రపంచమును జూచి ఇందుకు గర్త యుండవలె నని యగుపడని బ్రహ్మము ననుమాన ప్రమాణముచేత నంగీకరింప వలసినదిగా నుండునపుడు జగత్తే అబద్ధమైతే బ్రహ్మము నెందుకు నంగీకరింప వలెను. ఇందుకు భోజప్రబంధాంతర అద్వైత మత ఖండనమందు ॥ శ్లో॥ జగన్మృషైవేతి భవన్మతంచే త్క్రిం కల్ప్యతే బ్రహ్మ నిరర్థకం తత్ ।ఆకారశూన్యేన గతక్రియేణ కర్తవ్య మేతేన కిమ స్తిలోకే॥ అని యున్నది ॥

అనగా జగత్తు అబద్ధమని మీమతములో నున్నట్టాయెనా యెందుకు నిరర్థకముగా బ్రహ్మమును గల్పించ వలసినది బ్రహ్మ మిట్టివాడని చెప్పుటకు వల్ల లేకపోయెను సంకల్ప సృష్ట్యాది క్రియలు లేక పోయెను అట్టి బ్రహ్మము అబద్ధమైన ప్రపంచమున కేమి యుపయోగము అని యిట్లు జెప్పబడి యున్నది మఱియును భగవద్గీతలలో॥ శ్లో ॥ అసత్యమప్రతిష్ఠంతే జగ దాహు రనీశ్వరం । అపరస్పర సంభూతం కిమన్య త్క్రామ హైతుకం । ఏతాందృష్టిమవష్టభ్య నష్టాత్మానోల్పబుద్ధయః। ప్రభవంత్యుగ్రకర్మాణః క్షయాయజగతో హితాః॥ అని జగదసత్యత్వాది నిరాకరణము చేయబడి యున్నది మరియును॥ శ్లో ॥ జీవఈశో విశుద్ధాచి త్తథా జీవేశయో ర్భిదా । అవిద్యా తచ్చితో ర్యోగ షడస్మాక మనాదయష్షు అని అద్వైతులు చెప్పెదరు ఇందుకు అర్థము జీవుడు, ఈశ్వరుడు, విశుద్ధచిత్తు అనగా పరబ్రహ్మము, జీవునకు ఈశ్వరునకు నుండు భేదము, అవిద్య, అవిద్యకు చిత్తుకు నుండు సంయోగము. నీయారు అనాదులని భావము.ఆదిలేనివాటికి నంతము గలుగదు అంతము గల్గు పక్షమున నీయాఱింటిలో జేరిన విశుద్ధ చిత్తయిన పరబ్రహ్మమునకున్ను అంతము గలుగ వలసి వచ్చును అన్నిటికి అంతముగలిగి దీనికి అంతము గలుగదని చెప్పుమాట వారి శిష్యు లొప్పుకొనవల

సిన మాటగా నున్నదిగాని శ్లోకశైలిని బట్టి మనస్సాక్షికి రాదగిన మాటగాదు. మఱియు విశ్వగుణాదర్శనమందు. ౮౭౩, శ్లో॥ దృశ్యం మిథ్యా దృష్టికర్తాఽపి మిథ్యా దోషో మిథ్యేత్యేవయాధీరమీషాం। సాధిష్ఠానాం శేపి కింనేతి చింతా సాధిష్ఠానాం పండితానా ముదేతి ॥ అని యున్నది అనగా దృశ్యంబును, ద్రష్టయును, దోషంబును మిథ్యయను ఏబుద్ధి ఈయద్వైతులకు గలుగుచున్నదో ఆబుద్ధిఅధిష్ఠాన రూప బ్రహ్మాది విషయమందును ఎందువలన కలుగదు అనుచింత శ్రేష్ఠపండితులకు బొడముచున్నది అనుట. గావున నాత్మవాదుల మతము సరిగాదు ఇందువలన జడప్రాయమై బట్టబయలు వంటి నిర్గుణబ్రహ్మ మున్నాడని చెప్పుటయు లేనిప్రాయమే యగును.

ఇందులో బ్రసక్తాను ప్రసక్తముగా నొకసంగతి వ్రాయుచున్నాను. అద్వైతులమీద పోటీకిరామానుజ మత వైష్ణవులు తమ మతము విశిష్టాద్వైత మని పేరు పెట్టుకొన్నారు. ఇందుకు హేతువు ద్వైతాద్వైత నిర్వికార సవికార శ్రుతులకు సామంజస్యము గలుగుట కని చెప్పు చున్నారు విశిష్టాద్వైతము అని చెప్పుటవలన నిర్విశేష శ్రుతికి విరోధము గలుగుట అట్లుండగా బ్రహ్మమునకు చిదచిత్తులు అపృథక్ సిద్ధ విశేషణము లని చెప్పుటవలన నచిద్గత వికారములు చిద్గతాజ్ఞాన దుఃఖాదులు బ్రహ్మమునకు కలుగ వలసి వచ్చు నని యడిగితే యచిద్గత వికారము ఉపాదాన కారణ శ్రుత యుండుట వలన బ్రహ్మమునకు సద్వారముగా గలుగు చున్నదనియు చిద్గతాజ్ఞాన దుఃఖాదులు బ్రహ్మమునకు లేవని శ్రుతి యుండుటవలన నవి సద్వారముగా నైన గలుగ వనియు జెప్పెదరు.

రెండు విశేషణములు దీపమునకు ప్రభవలెనే అపృథక్సిద్ధ విశేషణములుగా బ్రహ్మమునకు నుండునపుడు ఒకవిశేషణ గత ధర్మము

సద్వారముగా బ్రహ్మమునకు గలుగడమును, మఱియొక విశేషణగత ధర్మము సద్వారముగ నైన బ్రహ్మమునకు గలుగక పోవడమును ఇంతకంటె నేమి యసంగత మున్నది.

మఱియు విశిష్టము అద్వైతము అనుటానికి అర్థమడిగితే, కారణ దశలో నుండు సూక్ష్మ చిదచిద్విశిష్ట బ్రహ్మమునకును, కార్య దశలో నుండు స్థూల చిదచిద్విశిష్ట బ్రహ్మమునకును అభేదము అని అర్థము చెప్పుచున్నారు. ఇది యేమి పిచ్చిమాటో యోచించుడు. ఎట్లనగా, జగత్సృష్టికి పూర్వమున నుండు బ్రహ్మమునకును, సృష్ట్యనంతరమున నుండు బ్రహ్మమునకును, భేదమని యెంత పశువున కైన సంశయము గలుగునా ? అట్టి సందేహము గలిగితే గదా ఆసంశయ నివారణము కొఱకు అద్వైత పదము ప్రయోగింప వలెను.

కాబట్టి విశిష్ట మతమని చెప్ప వచ్చును గాని విశిష్టాద్వైత మతమని చెప్పుట సరిగాదు.

మఱియు, జగత్తు మిథ్యయని చెప్పువారికి పోటీకి జగత్తు సత్యమని చెప్పుచున్నారు. ఎట్లనగా. స్వప్నంబును భ్రమయును వస్తువుల రూపనామంబులును ప్రపంచములో జేరినవేగాన నివియును సత్యంబులే యని చెప్పుచున్నారు. ఎట్లనగా జగత్తు స్వప్నము వంటి మిథ్యయని శాంకరాద్వైతులు చెప్ప చున్నారు. వారిమీద పోటీకి స్వప్నములో రథములు, రథ్యములు దేవుడు సృజించు చున్నాడని యొక శ్రుతిని జెప్పి యిది సత్యమని చెప్పుచున్నారు. అది సత్యమైతే స్వప్న విషయములు అర్థక్రియా కారులు కావలసి వచ్చును. భ్రమ సత్యమను విషయమందు, రజ్జు సర్పాది భ్రమ దృష్టాంత విషయము. ంలో, రజ్జువందును సర్పమందును బంచీకరణ ప్రక్రియచేత పంచ భూతావయవములే యుంటున్నవి. అయితే కొన్ని దోషముల

చేత సర్వావయవములు ప్రతిభాసించినందున సర్పమని తలచెదరు గావున యీజ్ఞానము ప్రమయేగాని భ్రమ కాదని చెప్పుచున్నారు. అట్టి జ్ఞానము ప్రమయయ్యెడి పక్షమందు సర్పమందుండు నర్థక్రియలు రజ్జువందు గలుగ వలసి వచ్చును ఇంతేగాక తల్లి నిద్రించుచుండగా జీకటిలో భార్య యని క్రీడించిన యెడల మాతృ భార్యల యుభయ శరీరముల యందు పంచ భూతావయవములే యుండుటను బట్టి యదిదోషావహమే కాక పోవలసి వచ్చును. మరియు నీ మతము నందు స్వప్నంబును భ్రమయును ప్రమయయ్యేనేని భ్రమకు విషయమే లేక పోయెనే ? లోకములో భ్రమ శబ్దమునకు ప్రవృత్తినిమిత్తక మెట్లని యంటే, రజ్జుసర్పాదుల యందు పంచభూతావయవములే యుండినను కొన్ని దోషముల వలన రజ్జు వందుండు భూయస్త్వావయవములు ప్రతిభాసింపక సర్పము నందుండు చాక చక్యాదులు ఆరజ్జువు నందు తోచినందున, సర్పముగా దోచుట అది భ్రమ యని చెప్పుచున్నారు. ఆపక్షము నందును రజ్జువందుండు విశేషముగా నుండు నవయవములు తోచక లేని సర్పావయవములు రజ్జు వందు తోచుట అవి సత్య మెట్లగును.

మఱియు వస్తువుల రూపనామంబులు సత్యము లెట్లు దీపాదులు అవి పుట్టక ముందును నశించిన వెనుకను వాటి యునికిలేనప్పుడు రూపముగాని తత్ప్రయుక్త నామము గాని, యెట్లు సత్యముగానుండును అని యడిగితే యుక్తి చెప్పజాలక కోపముచేత మీకు దెలియదని దురుక్తులచేత శేషపూరణము చేయుచున్నారు.

అయితే మీరీప్రపంచము నేమని చెప్పెదరంటే, తత్వ ప్రశ్న రూపక ప్రార్థన శ్లోకముల యందు ఈలాటివి నిశ్చయింప సాధ్యములు గావను సంగతి దెలుపుచున్నాను, అయినను వేద శాస్త్ర

ములలో ప్రపంచ దృష్టాంతములుగ రజ్జుసర్పము, మరు మరీచిక, స్వప్నము, మృద్ఘటము, జలబుద్బుదము, తంతుపటము, ఊర్ణనాభి, ఇవిమొదలయినవి చెప్పబడియున్నవి, వీట్లకు మతస్థులు చెప్పుసాధర్మ్యములు ఒకదానియందుండు నవి యొకదాని యందులేవు అయితే మాకు నొక సాధారణధర్మము మాత్రము అన్నిటియందు గనుపించు చున్నది యేదియనగా అనిత్యత్వము. ఇందుకుగీతలలో ద్వితీయాధ్యాయములో॥ శ్లో.॥ అవ్యక్తాదీని భూతాని వ్యక్త మధ్యాని భారత । అవ్యక్త నిధనాన్యేవ తత్రకా పరివేదనా॥ అనియున్నది గావున ప్రపంచపదార్థములు వానివాని యుత్పత్తికి పూర్వము లేక వానివాని యంతమునకు వెనుకనులేక పోయిన మాత్రముచేత మిథ్యయనిగాని వర్తమానకాలములో నర్థక్రియా కారులగుటచేత త్రికాలాబాధ్యములైన సత్యములని గాని చెప్పగూడదు. ఇందువలన ప్రపంచము అనిత్యమని చెప్పవలసినట్టు తోచుచున్నది.

—(*) పరమాత్మవాదుల మతస్వరూపము. (*)—

పరమాత్మవాదులు చిదచిత్తులకు, నీశ్వరుడై జగత్కర్తయైనవాడు,పరమాత్మయని చెప్పుచున్నారు. ఇది సత్యము, సర్వేశ్వరుడు సర్వజ్ఞుడు సర్వశక్తిస్వరూపుడు, సర్వవ్యాపకుడు, సర్వకారణ కారణమునైన, పరమాత్మ చేయకయే, చేతనాచేతన మిశ్రితమైపరిమితిలేని అనేకోపయోగములు గల యీచిత్రవిచిత్రప్రపంచము గలుగజాలదు ఇతరులు చిదచిన్మిశ్రితము చేసి నూతనముగా నొక తృణమునైన బుట్టించగలరా కాబట్టి పరమాత్మవాదుల మతమే యుత్తమము.

—(*) శివనారాయణాదిరూపములు సందిగ్ధములనుట.(*)—

అయితే శివనారాయణాది రూపములు కారణములని యు

పాసించుట సరికాదని తోచుచున్నది. ఏలనంటే పరిపూర్ణుఁడు అవాప్త సమస్తకాముడు నగు పరమాత్ముని వైకుంఠ కైలాసాదిస్థిత పరిచ్ఛిన్నరూపునిగా భావించుట తగదు దీనికి స్కాందశంకర సంహిత దక్షకాండ ౧౯ అధ్యాయములో బ్రహ్మవిష్ణ్వాదులకు ఆయుఃప్రమాణము చెప్పియున్నది మరియు నారాయణ శివాదులకు విష్ణుపురాణము బ్రహ్మాండ పురాణము మొదలయిన వాట్లలో నాయుః ప్రమాణము చెప్పియుండుటయే గాక, యజ్ఞాన దుఃఖాద్యనుభవమ్మును గలిగియున్నట్లు త్రిమూర్తులను దెలుపు శాస్త్రపురాణముల వలననే; తేటపడుచుండగా నయ్యవి కారణస్వరూపము లని యెట్లు చెప్పనగును. ఇందుకు గొంచెము వ్రాయు చున్నాను. బ్రహ్మ, కూతురిని మోహించి రమించె ననియు పార్వతి స్తనములు చూచి బ్రహ్మకు రేతస్ఖలన మైతే శివుడు బ్రహ్మయైదవ తల పగల గొట్టెననియు శివుడు, తన తల్లియైన యాదిశక్తిని రమించె ననియు, శివ విష్ణువులు భార్యలను పోగొట్టుకొని, దుఃఖితులై, యొకరు తపస్సు చేసి, యొకరు సముద్రము మథించి, నూతన భార్యలను సంపాదించి కొని రనియు చెప్పి యున్నది. మరియు శివుడు విష్ణువును మోహినీవేషము వేసుకొమ్మని చెప్పి ఆయన, వేషము వేసుకుంటే స్త్రీయను భ్రాంతితో తరిమి పట్టుకొని రమించితే విష్ణువు ఓర్వలేక శానాశ్రమ పడి నట్టున్ను ఆవల శాస్తయను కుమారుని కనుక్కొన్నట్టును యున్నది. ఇవి యెంత యజ్ఞానపు సంగతులో యోచించుడు. మరియు ఋషుల శాపము వల్ల శివుడికి లింగము ఊడిపడె ననియు ఆలింగము లోకములను దహించుచుంటే విష్ణువు యోనియై దగ్గిరకుబోగా ఆలింగము దానిలో బ్రవేశించె ననియు నీ రెంటిని మోయుటకై బ్రహ్మ పీఠముగా నేర్పడె ననియు మరియు విష్ణువు శంఖచూడుని భార్యను మోస

ముగా రమించి నందున ఆమె శాపము చేత పాషాణ రూపముగా సాలగ్రామమైనాడనియు ఋషులశాపముల చేత విష్ణువు అనేకావతారము లెత్తె ననియు నిట్టి యసహ్యాకరమయినవియు వ్రీడాకరమైనవియు జుగుప్సాకరమయినవియు, నగు నిట్టిమాటలు విప్రులు తమ యతిశయమును దెలుపుకొను కొరకు వేదశాస్త్రములలో వ్రాసిరియుండు వల్ల శివకేశవాదులు పరాధీనులు గాను, అజ్ఞాన దుఃఖాదులనుభవించు వారుగాను, యేర్పడుచున్నది గాన, నివి భగవద్రూపము లని యెట్లు చెప్పవచ్చును.

అయితే సర్వశక్తిగల భగవంతుడు స్వేచ్ఛగా నట్టి రూపముల ధరించియు నుండవచ్చును గాని భాగవతములో పురంజనోపాఖ్యానము వలె మన వేదశాస్త్రములలో, నుపాసనార్థముగ, జెప్పబడిన రూపములుగా దెలియుట వల్ల నిజములని నమ్మదగినట్టు తోచలేదు, ఒకడైనపరమాత్మకే కార్యభేదమువలన త్రిమూర్తులని యుపాసనార్థముగా రూపములు గల్పించి నట్టు లేర్పడు చున్నది యెట్లనగా, బ్రహ్మయనగా అందరికి గొప్పైనవాడు అనగాపరమాత్మేను జగత్తు సృజించు కార్యముల వలన రజోగుణవంతు డనియు, సృష్టికాధారముగ బ్రకటింప బడిన వేదములు, అర్థవచ్ఛబ్దరూపములని చెప్పుట వలన సరస్వతి భార్య యనియు, నాశబ్దములు వాగ్జన్యములు గనుక ముఖమందు సరస్వతి నుంచుకొన్నాడనియు, విష్ణువు అనగా సర్వవ్యాపకుడయినవాడు అనగా పరమాత్మేను జగత్తును బాలించు కార్యము వలన సత్వగుణవంతు డనియు బోషించుటకు సంపత్తుకావలసినది గాబట్టి భార్య లక్ష్మియనియు దయకు స్థానముహృదయము గనుక యాలక్ష్మిని హృదయమందుంచు కొన్నాడనియు, మహేశ్వరుడు అనగా, నీశ్వరులకు నీశ్వరుడు అనగా సర్వనియామకుడైన

పరమాత్మేను, జగత్తును సంహరించు కార్యమువలన దమోగుణవంతు డనియు నియమించుటకు శక్తిముఖ్యసాధనముకాబట్టి, శక్తిభార్యయని యు నట్టి శక్తి తనవలెనే సర్వవ్యాప్తముగా నుండవలసినది ఆవశ్యక ముగాబట్టి యాశక్తిని అర్థశరీరముగానుంచుకొన్నాడనియు నావేదశా స్త్రసిద్ధసంకేతములను గూఢాభిప్రాయముతో నాశాస్త్రములందు జె ప్పబడియున్నవి యిట్లనే అష్టదిక్పాలకుల సంగతియు శాస్త్రములలో జెప్పబడియున్నది అదియును సరికాదు, ఎట్లనగా భూమి యాత్మప్రద క్షిణముగా దిరుగుట బుద్ధిమంతులు కనిపెట్టియున్నారుగదా? అట్లుతి రుగు నప్పుడు పూర్వపశ్చిమ దిక్కుల నిర్ణయము ఏర్పడదు, ఇట్లుం డగా బూర్వ దిక్కునకు ఇంద్రు డధిపతి యనియు పశ్చిమ దిక్కు నకు వరుణు డధిపతి యనియు నెట్లు చెప్పనగును కాబట్టి యష్ట దిక్పాలకుల పేర్లు వాహనాయుధములు పరిభాషగానే చెప్పి యున్నారు ఇట్లు గూఢాభి ప్రాయముగా జెప్పుటకు ప్రమాణము ఏకాదశ స్కంధములో ॥ శ్లో ॥ పరోక్షవాదో వేదోయం బాలా నా మనుశాసనం। కర్మమోక్షాయ కర్మాణి విధత్తేహ్యా గదం యథా॥ అని యున్నది అనగా బాలురకు ప్రత్యక్షార్థమును మరు గు జేసి చెప్పునట్లు ఈవేదము ప్రత్యక్షార్థమును మరుగు జేసి పరో క్షార్థమును జెప్పుచున్నది ఇందుకు దృష్టాంతము తండ్రి బాలునికి ఔషధము ఇచ్చుట కొరకు నెట్లు గుడ లడ్డుకాదులలో పొదివి మరుగు పరచి యౌషధమును తినుపించు చున్నాడో అట్లు వేదము స్వర్గాది ఫలముల జూపుచు కర్మ మోక్షము కొరకు గర్మము ను విధించుచున్నది అని భావము మరియు నచ్చుటనే యుద్ధవునికి కృ ష్ణమూర్తిచేత ॥ శ్లో ॥ పరోక్షవాదా ఋషయః పరోక్షం మమచ ప్రియం। అని చెప్పబడి యున్నది అనగా ఋషులు మరుగుగా జెప్ప

చున్నారు ఆలాగు మరుగుగా జెప్పుటే నాకు నిష్టము అని భావము ఈ యభిప్రాయము వలననే వేదాంత దేశికులవారు చెప్పిన రహస్య త్రయసారములో తత్వ త్రయాధికారములో అరవము కడపటి పాటలో వాహనాయుధ భూషణాది లింగములు పరిభాషగా జెప్పియున్నారు. ఇందుకు కవికర్ణ రసాయన మందు॥ (ఉ) శ్రీదయితుండు దాల్చు మణి జీవుడు లక్ష్మి ప్రధాన మందుర్కౌ। మోదకి బుద్ధిశార్ఙ్గ ముసముజ్వల శంఖము లింద్రియాది భూ। తాదులు చక్రముల్లము శరాదిక వర్గము వైజయంతి సో। త్పాదక భూత పఙ్క్తి యసి వైకృతి విద్యయు నయ్యవిద్యయున్ ॥ అనియున్నది ఇదేరీతిగా కొంచెము ఇంచుమించుగా విష్ణుపురాణ భాగవతములలో నున్నది మరియు విష్ణుపురాణములో॥ శ్లో॥ సృష్టి స్థిత్యంత కరణాత్ బ్రహ్మా విష్ణు శివాత్మికాం। ససంజ్ఞాం యాతి భగవా నేకఏవ జనార్దనః ॥ జనార్దనుఁ డనగా సృష్టిస్థిత్యంతములను జేయుచున్న పరబ్రహ్మము. ఇతడే చతుర్ముఖబ్రహ్మ, విష్ణువు, శివుడు, ననుసంజ్ఞలను పొందుచున్నాడు అనగా భగవంతు డొక్కడే సృష్టికార్యము వలన బ్రహ్మయను పేరును రక్షణకార్యము వలన విష్ణువను పేరును సంహారకార్యము వలన శివుఁడను పేరునుం బొందు చున్నాడని తాత్పర్యము. ఇట్లుండుటవల్ల నాపరమాత్మ కే జగత్సృష్ట్యాదికార్యముల వల్ల గలిగిన నామము లని తెలుసుకొనవచ్చును ఇట్లు నామరూపాదులు కల్పించుట మందబుద్ధులకు భగవద్విషయక మయిన మతి గలిగి బాహ్య మానస పూజాధ్యానాదులకు ఆలంబన సౌకర్యార్థము. ఇందుకు, "ఉపాసకానాంకార్యార్థం బ్రహ్మణో రూప కల్పనా" అని, యుపనిషత్తులో నున్నది. అయితే, బ్రహ్మమునకు రూపములేకపోతే రూప నిమిత్తకములయిన స్త్రీలింగ పుంలింగములు లేవుగదా?

పుంలింగ రూపములయిన యీశ్వరాది నామము లెట్లు ప్రవర్తించు ననియంటే ఇవి సంస్కృత భాషా సంకేత సిద్ధములు. ఎట్లనగా దార శబ్దము భార్యా వాచక మయినను నిత్య పుంలింగముగా నుండలేదా తద్వత్తుగా నున్నది. ఈరహస్యమును తెలిసికొనజాలక యివి వాస్తవము లని బహుజనులు ఎంచి యున్నారు ఇంతేగాక త్రిమతస్థులు నమ్మిభాష్యములు చేయబడిన ప్రసిద్ధమయిన దశోపనిషత్తులలో ఆత్మ, బ్రహ్మము, సత్తు అనియున్నవే గాని చతుర్ముఖబ్రహ్మ విష్ణురుద్రాదుల స్వరూప ప్రస్తావమే లేదు మరికొన్ని చోట్ల నుండ లేదా యనియంటే.

—(*) వేదములలో నన్నిభాగములు ప్రమాణములు కావనుట. (*)—

వేదాదులందుండుభాగములన్నియు గ్రహింపగూడదు ఇందుకు శ్రీ భగవద్గీతలలో॥ శ్లో॥ యావానర్థ ఉదపానే సర్వత స్సంప్లుతోదకే। తావాన్సర్వేషు వేదేషు బ్రాహ్మణస్యవిజానతః॥ అనగా పూర్ణమైన తటాకములో దప్పి గలిగిన వానికి తనదప్పి తీర దగిన యుదకము మాత్రమే యెట్లు ప్రయోజనకారియై ఉపాదేయ మగుచున్నదో అట్లు అపారమై యనేకార్థములను బ్రతిపాదించు వేదములలో దెలివిగల బ్రాహ్మణునికి ఆవశ్యకమైనమాత్రమే యుపాదేయమని యున్నది ఇందుకు ఆవేదములలో ప్రత్యక్షమునకు విరోధముగా గొన్నిపుష్పితములుగా జెప్పియుండునవి కొద్దిగా వ్రాసెదను చంద్రసూర్యాదులు భూగోళము వంటివని నళికా యంత్రములచేత దెలియ వచ్చుచుండగా నవి వేదాదులలో దేవతలనియు భూచ్ఛాయవలనను జంద్రునికి, జంద్రచ్ఛాయవలనను సూర్యునికి,గలుగు చంద్ర సూర్య గ్రహణములు రాహువు గ్రసించుటచే గలుగుచున్నవనియు చెప్పేయాలాటి భాగము

లు వేదములలో నెట్లు నమ్మవచ్చును. ఎచ్చట ననగా ఋగ్వేదము నాలుగవ యష్టకము రెండవ యధ్యాయము పదవ వర్గమందున్నది మఱియు నక్షత్రాక్షేపులో! నళికాయంత్రము వలన సూర్యునికి చలనము లేక భూమి తిరుగుట వలన నుదయాస్తమయములు గలిగినట్లు తోచునపుడు సూర్యునికి నుదయ మధ్యాహ్న సాయాహ్న సమయముల యందు మందేహ రాక్షసు లడ్డపడితే బ్రాహ్మణులు చేయు నర్ఘ్యప్రదాన బ్రహ్మాస్త్రముచేత వారు చంపబడు చున్నారనియు యజుశ్శాఖ అరుణ పంచకములో, ౨ ప్రశ్న ౨ ఖండమునందు జెప్పబడి యున్నది, సూర్యునికి రథము గుఱ్ఱము సారథియు నున్నట్లు తైత్తిరీయమునందుచెప్పబడియున్నది కదలనివానికి నివియెట్లుసంభవించును- మరియు సూర్యునికంటె దిగువనున్న చంద్రుని నెగువ నున్నాడని ఛాందోగ్యము౪ ప్రపాఠకము ౧౫, ఖండములో అర్చిరాది మార్గముచెప్పినచోటచంద్రుడు సూర్యునికంటె నెగువనున్నట్లు చెప్పబడియున్నది ఇదేవిషయము ఛాందోగ్యము ౫, ప్రపాఠమునందు రెండుచోట్ల కనుపడుచున్నది ఇట్టివి యెట్లు నమ్మవచ్చును-

ఇవి నైమిశారణ్యము చలిదేశము <u>భంగు తాగక నిభాయించలేరు</u> అక్కడి ఋషులు భంగు తాగి యేదో అభిప్రాయములు తోచి చెప్పి యుండవచ్చును గాని దేవుడు, ఉండేదానిని అన్యథాగా చెప్పి మనలను మోసము జేయుటకు ఇట్లు జెప్పునా ఇతరమత వేదశాస్త్రములలో బరమాత్మకు రూపాదులున్నట్లు స్పష్టముగా జెప్పబడియుండలేదు ఆవేదములయందును గొన్నికొన్ని భాగములు ఇట్లుపిచ్చిపిచ్చిగానే యున్నవి మనవేదశాస్త్రములే ప్రమాణము లనుటయు సంస్కృతభాష నానార్థముల చేతను ధాత్వర్థములను బట్టియు నెట్లు కావలెనంటే అట్లు అర్థములు చేయవచ్చును గనుక ఆవచన

ములకు భావకల్పనలు చేయుచున్నామని ఘటమునకు బటమనియు బట్ట మునకు ఘటమనియు నర్థము చెప్పుట పక్షపాతముగా నున్నది.

—(*) { మనవేదములు దైవప్రోక్తములు గావుఋష్యాదులే చెప్పినవనుట } (*)—

ఇంతయేగాక, మనవేదములు ఋషులు చెప్పినట్లు ప్రశ్నోత్తరముల వలననే గాన వచ్చుటయే గాక శతపథ బ్రాహ్మణములో నగ్ని వాయువుసూర్యుడు నంగిరస్సు వీరివలన క్రమముగా నాలుగు వేదములు పుట్టినట్లు చెప్పబడి యున్నది మరియును నాయాఋషులపేళ్ళతోనే యాయా శాఖలు నుపనిషత్తులు మొదలయినవి వ్యవహరింప బడుచున్నవి.

అయితే ఆఋషుల హృదయములలో దేవుడు ప్రేరేపించి చెప్పించిన వగుటచేత వేదము దైవప్రణీతమని కొందరు చెప్పు చున్నారు అట్లయ్యెడు పక్షములో అందరివేదము లేమి అన్యగ్రంథము లేమి నాస్తికగ్రంథము లేమి దేవుడు ప్రేరేపించి చేయించేవిగానే యేర్పడును గనుక ఋషులే చెప్పినవి. ఋషులున్న వారి వారికి దోచినట్లు తత్వములను భిన్నభిన్నములుగా జెప్పియున్నారు. ఇందుకు శ్రీభాగవతమందు ద్వితీయస్కంధములో బ్రహ్మ, నారదునికి జెప్పినచోట ॥ శ్లో ॥ నాహం నయూయం యదృతాంగతిం విదుర్నవామదేవః కిముతాపరే సురాః । యన్మాయయా మోహితబుద్ధయ స్త్విదం వినిర్మితం స్వాత్మసమం విచక్ష్మహే ॥ బ్రహ్మదేవుడు నారదుని గురించి చెప్పేది యీశ్లోకము అనగా నేనుగాని మీరుగాని వామదేవుడు కాని వాస్తవమైన సంగతిని గుర్తెరుగము మనకందరికి దెలియని యంశములు కడమ దేవతలకు దెలియదనుట కైముతికన్యాయసిద్ధము. అయితే భగవంతుని మాయచేత మోహింప జేయబడిన

బుద్ధిగలవారమై వారివారిమనోనుగుణముగా నేపఱరచి చెప్పుచున్నా ము. అనియుండుటచే వారివారి బుద్ధికి గోచరించినట్టు నానావిధ ములుగా జెప్పియున్నందున నిన్నివాదములకు హేతు వగు చున్నది లేక దేవుని వల్లవిని తెలుసుకొని చెప్పిన వారైతే అన్నియు నేకరీతిగ నుండును అట్టులేవుగాన, దేవుని వలన వినబడునది శృతియని చెప్పట సరికాదు.

ఆమ్నాయమనగా పారంపర్యోప దేశముచేత బఠింప బడు చున్నదను అర్థము సరిగాదు. అనగా అనాదియనుట సరిగాదు. అట్లయితే దేవుని వంటి నిత్యముకావలసి వచ్చును. శబ్దము వకరి వలన జెప్పబడ దగినదేను.

—(*) వేదాదులందు బరస్పర విరోధములు. (*)—

విప్రులవలన నెరింగి వాట్లకు అర్థములు వ్రాయుచున్నాను. ఎందువల్ల నంటే వేదములు శూద్రు లుచ్చరింప గూడదని చెప్పెదరు. అందరికి తండ్రియగు దేవునిచే జెప్పబడినవైతే బిడ్డలమగు మనకంద రకు బాధ్యత యుండును ఇవి విప్రులు చెప్పినవి గాన ఆమాటకు ఒప్పుకొంటిని. వేదములలో నుండు పరస్పర విరోధములు కొంచె ముగ వ్రాసెదను, ఛాందోగ్యోపనిషత్తులో నీప్రపంచమునకు ముందు సత్తేయుండె ననియు, యజుర్వేదములో తైత్తిరీయ కోపనిషత్తులో నానందవల్లిలో ఈప్రపంచము పూర్వము అసత్తుగా నుండెను, ఆ యసత్తు వలన సత్తు పుట్టె ననియు నున్నది ఇదే ప్రకారము అనేక చోట్ల నున్నది. గాబట్టి, యాస్తిక నాస్తిక మతములకు నాధారం బు గలిగెను, ఇందువల్ల స్మృతికర్తలుగ నుండు, బృహస్పతి॥ శ్లో॥ అగ్నిహోత్రం త్రయోవేదా స్త్రన్యాసో భస్మ గుంఠనమ్ । బుద్ధిపౌ రుష హీనానాం జీవికేతి బృహస్పతిః ॥ అనిబృహస్పతిచార్వాకమత

మును, గౌతములు (ప్రబోధచంద్రోదయములోనిది)॥ శ్లో॥ తుల్య
త్వేవ వపుషాం ముఖాద్యవయవైః వర్ణక్రమః కీదృశః । స్త్రీచేయం
వసువా పరస్య యదముం భేదం నవిద్మోవయం"॥ హింసాయా మథ
వా యథేష్ట గమనే స్త్రీణాం పరస్వగ్రహే । కార్యాకార్య కథా
స్తథాపి యదమీ నిష్పౌరుషాః కుర్వతే ॥ అని యున్నది. అనగా
శరీరముల ముఖాద్యవయవములచే నందఱకును సమత్వము గలిగియుం
డగా, బ్రాహ్మణాది జాతిక్రమము ఎక్కడిది ఇది పరునిస్త్రీ, ఇది
పరునిధనము, అనుని భేదమును మేమెఱుంగము. అట్లయ్యును, ఈని
ష్పౌరుషులు, హింసయందును, స్త్రీలను యథేష్టముగ బొందుటయం
దును, నొరుల సొత్తుల బుచ్చుకొనుటయందును, ఇది కార్యము. ఇది
యకార్యము అను కథలను జేయుచున్నారు. అని, చైనాదేశములో
బౌద్ధ మతమును కల్పించిరి.

అయితే యీబృహస్పతి గౌతములు వేరేయని కొందరుచెప్పె
దరు. అది నమ్మతగినది కాదు ఎందువల్లనంటే, పాద్మోత్తరములో
బృహస్పతి చార్వాకమతమును జేసినాడని యున్నది. మఱియువఘార్
త్తుగా గర్మములవలన గొన్నిఫలములు గలుగుటను జూచి, కర్మమే
ఫలమిచ్చుచున్నదని తలచి జైమిని కర్మబ్రహ్మమతమును గల్పించెను.
ఇట్లనేకులు నాస్తికమతములను గల్పించిరి. అట్లు కర్మములే ఫలము
నిచ్చునెడల దాను జావకుండ నైశ్వర్యవంతుడుగా తగిన కర్మ
ములు చేసుకొని యెల్లప్పుడు బ్రతికియుండవచ్చును. మఱియును రా
జులు సేనల గూర్చుకొని యుద్ధములు చేయకనే యాభిచారిక కర్మ
ములు చేసిగాని మంత్రపూతములగు నారాయణ పాశుపత బ్రహ్మా
స్త్రాదుల బ్రయోగించిగాని, శత్రువుల జంపవచ్చును, గావున క
ర్మమే ఫల మిచ్చుట యబద్ధము. ఎట్లనగా బూర్వము భారతాది

యుద్ధములలో ననేకులు నేకకాలములో నొక్కనిమీద బాణములు ప్రయోగించితే, అన్నిటిని ఏకకాలములో గొట్టినాడని యున్నదే అది వల్లపదునా, లేక అంత మంత్రశక్తి గలిగి దివ్యాస్త్ర వేదులైతే మహారాజులే పోట్లాడ వచ్చునే? సేనలనేల చంపుకొనవలెను. సేనల చేత నేమహారాజేని చంపబడినట్లు వ్రాయబడి యున్నదా? కాబట్టి యేరాజు సేనల వలన నెవటిరాజు చచ్చునో యాసేన గల రాజే చంపెనని వ్రాసియుందురు. లేకుంటే సేనతో ప్రయోజనమేమి, రథములు నిమ్నోన్నతములు గాను పీనుగులు అడ్డము పడియుండుచోట్ల నెట్లు నడుచును, ఇందు వల్ల అంబారిలలో నెక్కి చూచుచు నున్నట్లు యెత్తుగా నుండు రథాలలో నెక్కి రాజులు యుద్ధము చూచుచు నుందురు.

ఇందువల్ల కర్మమంత్రాస్త్రాదుల వలన ప్రయోజనము లేనట్లు గనుపడు చున్నది. మరియును రుషులయొక్క మంత్రాది శక్తుల వలన గొందరు చెవులు మొదలగు నింద్రియ గోళముల వలన బుట్టిరనియు, గొందఱు రుషులు అప్సరసలను జూచిన మాత్రముచేతనే, వీర్యస్థలనమై శునక శుకాదులకు జనించి రనియు, గొందఱు కుంభస్తంభాదులలో బుట్టిరనియు గొప్పనదులు రుషుల కొమార్తెలనియు పర్వతాదులు శిష్యులనియు, మఱియు గాంధారి తన గర్భమును భిన్నము జేసుకొనగా, నాముద్దను, వ్యాసులు అనేక ఖండములుగా జేసి, వానిని అనేకులుగా బుట్టునటుల జేసె ననియు, జెప్పబడియున్నది.

ఇట్లెట్లు గలుగును, భ్రూణఖండము, ననేక ఖండములుగా జేసినను, ఆత్మను ఖండించి యనేకాత్మలుగా నెట్లుచేయనగును ॥ గీతలలో ॥ శ్లో ॥ నైనంఛిందంతి శస్త్రాణి అనియు, అచ్ఛేద్యము,

అదాహ్యము అనియు, జీవాత్మ స్వరూపము చెప్పబడి యున్నది. కాబట్టి ఆత్మను ఎట్లుఖండములుగా జేయనగును, ఇవి రుషులు తమ హెచ్చుకు జెప్పుకొన్న పిచ్చి ముచ్చటలు అని బుద్ధిమంతులు తలంచెదరు ఏలనంటే విజాతులయందు అచేతనములందు మనుష్యులుపుట్టుదురా?

—(*) {తత్త్వములు ఛందస్సులచేతను రుషులచేతను నానాప్రకారములుగ జెప్పబడియున్నవనుట.} (*)—

ఇందుకు భగవద్గీతలలో॥ శ్లో ॥ రుషిభిర్బహుధాగీతం ఛందోభి ర్వివిధైః పృథక్॥ అనియున్నది. అనగా బ్రహ్మస్వరూపము రుషులచేతను నానావిధములైన ఛందస్సులచేతనుబహుప్రకారములుగా చెప్పబడి యున్నది అని భావము. అయితే యిట్టి వేదశాస్త్రములలో నుండు వచనంబు లుదాహరణంబులుగా నేల వ్రాసితిరంటే॥శ్లో॥యుక్తియుక్తం వచో గ్రాహ్యం బాలాదపి శుకాదపి ॥ అనగా బాలుర మాటయినా చిలుక పలుకయినాయుక్తియుక్తమై యుంటే గ్రహించ దగినదని భావము అని యున్నందున ననేకమతశాస్త్రాదులలో నుండు న్యాయ్యమైన సంగతులను గ్రహించి యవి తెలుపుటకును వానిలో బరస్పర విరోధము లున్నవనుటకును దృష్టాంతములుగ వ్రాసితిని వేదములలో నుండు విరోధములు కొన్ని యెగువ వ్రాసియు నున్నాను ఇక క్రింద కొన్ని వ్రాయబోవుచు నున్నాను.

అయితే వేదాదులలో నుండు వచనంబులకు మీరు వ్రాసిన వాటికి అర్థము అలాగు కాదని చెప్పుదురు. ఈ వేదశాస్త్రాదులలో నుండు వచనంబులకే యాయా మతస్థులు అనేకార్థములను జెప్పి యుండు నపుడు నేను జెప్పు నర్థంబేల సరిగాక పోవును. పక్షపాతములేక చూడగా, నేను వ్రాయు నర్థమే సరి యైనదని తోచును,

ఋషులు కన్నులకు గనుపడు సప్తగ్రహములను అవి రాసులయందు దిరుగు వాట్లవాట్ల కాలభేదములను ఋజుగతి వక్రగతి స్తంభనముల నుగనిపెట్టి గణితములోకి దెచ్చుకొని గ్రంధములు వ్రాసిరి యిట్లు వ్రాయుటకు మనవలె గాకుండ బహుసంవత్సరములు బ్రతికియుండేడే వారుగా నుందురు దృశ్యములు గాని రాహు కేతువులను గ్రహముల లో జేర్చి యుండలేవా యని యంటే అవి గణితములో వచ్చేపాతలు అను సంజ్ఞలను రాహు కేతువులని చెప్పుతారనియు నవి గ్రహములు గావనియు జ్యోతిగణిత సిద్ధాంతములలోనే కొన్నింటిలో వ్రాసి యున్నారు యిందువల్లనే జాతకములను వ్రాయు రీతులు చెప్పియుం డే బృహజ్జాతకములో రాహు కేతువులకు ఫలములు వ్రాయవలసి నది పనిలేదని వ్రాసియున్నారు. ఈఫల శాస్త్రములలోను వేరువేరు విధములుగా ఫలములు వ్రాసియున్నారు. ఇతర ఖండములలో జాత కగ్రంధములలో ఫలములు వేఱువేఱుగా వ్రాసియున్నారు. గాన నీఫ లశాస్త్రము సరియైనది కాదని వేయి సంవత్సరములనాడు వ్రాసిన ఫార్సీగ్రంథమును, ఇంగ్లీషుగా తర్జుమా చేసిన, ఆల్ బరూని అను గ్రంథములో వ్రాయబడి యున్నది- ఫలములును అనుభవమునకు సరి గా రావడము లేదు-

ఇందువలన ఋషులు ప్రత్యక్షముగా గాని, యోగ జ్ఞానదృష్టు ల చేతగాని, తెలిసి చెప్పినవారుగారు, ఏలనంటే, ఉట్టికి యెక్కలేన మ్మ స్వర్గమునకు ఎగ్రెకుక నను లోకోక్తిప్రకారముగ, నొకమయి లుదూరమునకు లోపలనుండు మేఘములు వర్షించు సంగతి యెం దులోను స్పష్టముగా జెప్పియుండ లేదు. ఇక్కడికి గనుపడు నుత్తర ధ్రువుని వ్రాసిరి గాని దక్షిణధ్రువుని ప్రస్తాపము వ్రాయలేదు.

ఇంతే గాక, అప్పుడు నళికాయంత్రము లేనందున రాసు

అందు దిరుగుచు నుండేవి యిప్పటికి గనుపెట్టబడిన ౨౫ గ్రహములలో గన్నులకు గనుపడు ౭ గ్రహములు తప్ప తక్కిన గ్రహములనున్ను సూర్యునికి గల్గు శుక్రగ్రహణమునున్ను చంద్రుడు సూర్యునికి గ్రింద నుండుట చేత, సూర్యుని యొక్క దూరత్వ సమీపత్వముల వలన సూర్యకాంతి చంద్రుని యందు ప్రసరించి మనకు గాన వచ్చు వృద్ధిక్షయములను దశోపనిషత్తులలో జేరిన ఛాందోగ్యములో ౫ ప్రపాఠకములో చంద్రునికళలు కృష్ణపక్షములో దేవతలు క్రమముగా పానముచేసి తిరిగి శుక్లపక్షములో నిచ్చుచున్నారని వ్రాయబడి యున్నది. ఇదియేమి పిచ్చిమాట ఇవ్విధముగానే శుక్రుడును సూర్యునికి క్రిందనుండు గ్రహము గనుక దానికి సమీపత్వ దూరత్వములవలన గలుగు వృద్ధిక్షయములు నళికాయంత్రము చేత గానవచ్చునవి ఉత్త కన్నులకు గానరానందున, నవియును, శనిగ్రహము కన్నుగుడ్డు వలె నుండుటయు శని సంచారము వలన కొంచెము మహాపురాలు గలుగుటయు, బృహస్పతిలో పట్టెలుండుటయు సూర్యునిలో చుక్కలుగలిగి తిరిగి మాయుటయు, కన్నుల కగుపడు ౨ గ్రహములు. ౧ యూరానస్ ౨ నెఫ్ట్యూన్, ఇవి శనికంటే చాలా ఆలస్యముగా సంచరించుట చేత వీనిని గనిపెట్ట జాలక పోయిరి. యూరానస్ ౮౦ సంవత్సరములకు, నెఫ్ట్యూన్ ౧౬౦ సంవత్సరములకు నొక్కచుట్టు ౧౨ రాసుల యందు దిరుగునవి గాబట్టి యీగ్రహముల మందగతి గనిపెట్టజాలక యివిగ్రహము లని వ్రాయలేదు. మరియు చంద్రునిలోనుండు పర్వతాదులవలె గనుపడునవి తెలియక కళంకమనుటయు నిట్టివి కనుపెట్టలేదు మరియు నెంతదూరముగ జంద్రుడు క్రిందుగా నక్షత్రములు మీదుగా నుండుట దెలియక దినము నొక్క నక్షత్రమునకు జంద్రుడు చూపునకు సరిగావచ్చునట్లు తెలియుట వలన ౨౭ నక్షత్రములు చంద్రునికి

భార్యలని వ్రాసిరి. ఇదియజుశ్శాఖ రెండవ అష్టమము మూడవప్రశ్నము. ఐదవ అనువాకమున నున్నది. ఇందులోనే చంద్రుని కళంకము దక్షప్రజాపతి శాపనిమిత్త మని యున్నది. ఆనక్షత్రముల కన్నిగ్రహములు సరిగా వచ్చుచున్నవి గదా? యాగ్రహము లన్నియు చంద్రుని భార్యలను సంభోగించినట్లా? సూర్యునికి ఛాయయనగా నీడ, అది భార్యయనియు ఆమె సూర్యుని యుష్ణమును సహింప జాల నందున నామె తండ్రిసూర్యుని సానబట్టి కొంత యుష్ణమును తగ్గించినట్లునున్నది. రత్నమూసాన బట్టుటకు, దేహాని యెట్లు సానబట్ట వచ్చును? నీడయుష్ణమును సహించక పోవుటయెట్లు? సూర్యుడు కదలు వాడుగాను ఒకగుఱ్ఱము ఒకచక్రముగల రథముగలవాడుగాను, తైత్తిరీయోపనిషత్తులో జెప్ప బడియున్నది.

ఇంతేగాక, సూర్యునియొద్ద యాజ్ఞవల్క్యరుషి వేదము చదువగా రథవేగము చేత అపస్వరములుగా నేపడితే, అదియొక శాఖగానుండుగాక యని వరమిచ్చి నట్లులున్నది. అదే శుక్ల యజుశ్శాఖ, సూర్యుడు కదలనివాడును, అథవా కదిలెబో, భూమిమీద బోవు రథమునకు వలె ఆకాశగమన రథమునకు నిమ్నోన్నతముల వలన గలుగు అదరుట, యెట్లు సంభవించును, ఈవిరోధము చూడుడు.

యజుర్వేదము ౭ అష్టము ౪ ప్రశ్నము ౨౦ అనువాకములో సూర్యునికి అనూరుడు సారథియని యున్నది. సూర్యు డొకడుగానుండగా పన్నిద్దఱు సూర్యులని బృహదారణ్యము ౫ అధ్యాయము, బ్రాహ్మణములో నున్నది. మఱియునుగొప్పనక్షత్రములు రుషులని చెప్పుచున్నారు ఆరుషులు భూలోకమునకు వచ్చినట్లు వ్రాయబడి యున్నది గదా? అప్పుడు ఆచుక్కలుండవా అత్రికి బుట్టక మునుపు చంద్రుడు లేడు గదా? పాలసముద్రములో బుట్టిన చంద్రుడెవడు? అత్రికి

బుట్టిన వాడెవడు? విష్ణుమనస్సులో బుట్టినవాడెవడు ? శివుని తలమీద నుండువాడెవడు ? యోచించుడు. సూర్యచంద్రనక్షత్రములు భూగోళమువంటి పెద్దగోళములుగా నళికాయంత్రము వలన దెలియ వచ్చుచుండగా నవి దేవత లనివ్రాసిరి.

వారు ఇచ్చటనుండి యూహించి వ్రాసిన వారే యని బుద్ధిమంతులు తెలుసుకొన వచ్చును. మఱియు హృదయములో శ్వాస సంచి దాటి శ్వాసము ఎట్లు వెళ్లుటకును లేక యుండగా ఆశ్వాస మూలాధార చక్రము వఱకు పోవుచున్నదనియు, నిరోధింప బడిన యాశ్వాస దేహమందంతట వ్యాపించి అణిమాది సిద్ధులు గలిగించుననియు శాస్త్రములలో వ్రాసిరి. మరియు శ్వాస నాళములోనే అన్నాదులు పోవుచున్నవని తలచి వస్తి ధౌతి చేయుమని వ్రాసిరి. కొంత ప్రత్యక్ష సిద్ధములుగా నుండు నిట్టి విషయములలోనే యింత పొరపాటుగా వ్రాసినపుడు ప్రత్యక్షసిద్ధములు కానివియు నగమ్యములైనవియు నగు దేవతలు ౧౪,లోకములు స్వర్గ నరకములు క్షీరేక్షు దధి ఘృతాది సప్త సముద్రములు సప్తద్వీపములు మహామేరు పర్వతము మొదలయినవి యున్నట్టు లెట్లు కనిపెట్టి వేదశాస్త్రములందు వ్రాసిరో యోచించుడు. భూగోళపటములు యేర్పడిన వెనుక తెలియ వచ్చిన రిష్యా యేష్యాది ఖండములు నచ్చట గంగకంటె దూరము ప్రవహించు నదులు అగ్ని కలిగి కరిగి ప్రవహించు పర్వతములు మొదలైన సంగతులు వ్రాయలేదు అవి తెలిసి యుంటే అచ్చటి నదులు కూడా రుషుల కొమార్తెలని వ్రాసియుందురు.

అయితే యీ సముద్రము లవణముగా నుండుట చూచి విప్రులు క్షీరేక్షు దధి ఘృతాదుల రుచి తెలిసినవారు గనుక నాయా సముద్రములున్నట్లు ఆశచేత వ్రాసి యుందురు మరియు శ్రుతిస్మృతీతిహాస

పురాణములలో బరస్పర విరోధము లుండుటయే గాక యొక్కొక్క దానియందే పరస్పర విరోధములు గనుపడు చున్నవి యిందువలన మనము పుట్టక ముందు సంగతియు జచ్చిన వెనుక సంగతియు బరోక్షమందు జరుగుసంగతియు సృష్టిస్థితి ప్రళయంబుల క్రమంబును జీవులకు జన్మాంతర లోకాంతరములు గలవనుటయు స్వర్గ నరక బంధ మోక్షంబులును దత్వములస్వరూపంబును నెవ్వరికి తెలియదు. ఇందుకు ఋగ్వేదము ౮ వ యష్టకములో "నీసృష్టి యెక్కడ నుండి పుట్టినదో యెందుకయినదో దీనిని ఎవడు నిశ్చయముగా గుర్తెరుగును ఎవడు నిశ్చయముగ జెప్పును. దేవతలు సృష్టి కీవలి వారలు కాబట్టి వారికి దెలియ దని" యున్నది. యజుర్వేదము బ్రాహ్మణము ౨ వ అష్టము ౮ వ ప్రశ్నము కడపటి అనువాక మందునున్నది.

ఇందులోనే దేవునికి గూడ తెలియ దని యున్నది. దేవుడు ఆ వేదములను జెప్పి గాని చెప్పించి గాని యుంటే దానిలో యిట్లుండునా? యోచించుడు. గావున పెట్టిన వారికే నిక్షేపము తెలియు నన్నలోకోక్తి ప్రకారముగా సర్వ వ్యాపకుడు సర్వజ్ఞుడు సర్వశక్తి మంతుడునై జగత్సృష్టి జేయుచుండు భగవంతునికే దెలియుచున్నది గాని యితరులకు దెలియదు ఏఋషుల పేర్లతో జెప్పబడి యున్నవో యాఋషుల నాడును ఆవేద శాస్త్రములు వారిచే జెప్పబడినవి గానును దోచలేదు.

—(*)స్మృత్యాదులు ఈవలి వారలు చెప్పిన వనుట.(*)—

ఎట్లనగా మనుస్మృతిలో స్త్రీలకు నియోగము గూడదని చెప్పుచోట వేనుని రాజ్యములో నియోగము జరిగి పశుధర్మమని నిషేధించినారని భూతార్థముగా జెప్పియున్నది స్వాయంభువ కాలమునకు ఈవల ననేక రాజులు గతించిరి పిమ్మట వేనుడు ప్రభుత్వము

జేసెను ఈవల సంగతి భూతార్థముగా మనుస్మృతిలో నెట్లు చెప్పం బడెనో తెలుసుకొనుండు. మరియు మనుస్మృతి, అ ౧, శ్లో ౬౧ "స్వాయంభువస్యాస్య మనో షడ్వంశ్యా మనవో పరే। సృష్టవంతః ప్రజా స్స్వస్వాన్మహాత్మానో మహౌజసః" అని, యున్నది.

అనగా ఈస్వాయంభువ మనువంశస్థులును, మహాత్ములును, మహాతేజస్కులు నగు నితర మనువులార్వురు తమతమ ప్రజలను సృజించిరి. అనిభావము.

ఇందు వలన భృగువు చెప్పినట్టుగాను దోచదు. ఆగురు మనువులు సృష్టించి రని భూతార్థముగా నున్నది గనుక ఈవలి వారు చెప్పినట్టు బుద్ధిమంతు లూహింతురు. ఇదియునుంగాక వాల్మీకి క్రౌంచమిథునముం జూచి నప్పుడు॥ శ్లో ॥ మానిషాద ప్రతిష్ఠాంత్వ మగమ శ్శాశ్వతీ స్సమాః। యత్క్రౌంచ మిథునాదేక మవధీః కామ మోహితం॥ అను నీశ్లోకము అవశాత్తుగా ఛందోబద్ధముగా వచ్చెను ఈశ్లోకముశోకంబున నితని వాక్కున వచ్చినందున శ్లోకమని పేరు వచ్చిన దనియు నంతకు ముందు శ్లోకకవిత్వము లేదనియు రామాయణము ఆదికావ్యమనియు బ్రసిద్ధమై యుండగా నంతకుముందే శ్లోకరూప స్మృతులెట్లు గలిగెనో యోచింపుడు స్మృతి యనగా మన స్సులోదోచునది యని చెప్పుచున్నారు. ప్రశ్నప్రతివచనములు శ్లోకరూపముగా నెట్లుదోచును యోచించుడు.

—(*) వేదము లనాదులు కావనుట. (*)—

మరియును వేదము లనాది లని చెప్పుచున్నారు అట్లనాదు లయ్యెడి పక్షమున దేవుని వలన జెప్ప బడ నట్టును దేవునివలె నిత్యములునుం గావలసి వచ్చును, వాటికి లోబడి దేవుడు నడిపించుట వలన స్వతంత్రుడు గాకపోవును.

మఱియును వానిలో మనువేది చెప్పెనో యదిపథ్యమని యజు ర్వేదమునందు తైత్తిరీయారణ్యాకములోను సామవేదములో ఛాందో గ్య బ్రాహ్మణము నందును భూతార్థముగాఁ జెప్ప బడియున్నది గాబట్టి అవి స్వాయంభువ మనువునకు నీవలి యాధునికులు చెప్పి నట్లును అందులో గొన్నిభాగములు మతస్థులు ప్రక్షిప్తములుగా జేర్చి నట్లును జెప్పవచ్చును.

ఇట్లుండగా, ఆర్యమతస్థాపకులైన దయానంద సరస్వతి వేద ములలో మంత్రభాగవము దైవప్రోక్తమనియు, నదియే ప్రమాణమని యు వ్రాసినారు. మంత్రభాగము అనుష్ఠేయార్థ ప్రకాశకమేగాని తత్వప్రకాశకము గాదు. పైనవ్రాసిన హేతువుల చేత వేదమంతయు దైవప్రణీతము గాదని యేర్పడెను.

మఱియు, మంత్రభాగము, హింసారూపక యజ్ఞాదులను ముఖ్యముగా జెప్పునది. దేవునికి హింస, ప్రియమగునా ఆమంత్రము లకు గొందఱు హింసా వ్యతిరిక్తముగా నర్థము చెప్పుచున్నారు, అది వారిశిష్యులు వినవలసినదేను వారుచెప్పునదియే సరియైతే మంత్ర ములతో జేరిన యజ్ఞాదులు ఆర్యులైన ఋష్యాదులు ఏలచేయుదురు. మహాపండితు లయినవారు అప్పటినుంచి యిప్పటి వరకు యేలచేస్తూ వచ్చెదరు.

—(*) సంసృత భాషలో నుండు వేదములేమి ఇతర భాషలలోనుండు వేదములేమి దేవుడు చెప్పినవి గాని పంపినవి గాని కావనుట. (*)—

ఇదియునుం గాక మఱికొందరు వారివారి వేదములు దేవుడు చెప్పినవనియుఁ బంపినవనియు ఋషుల యందావేశించి చెప్పించె నని యు జెప్పుమాట యభిమాన పూర్వకముగా నున్నది దేవుడు చెప్పి

నది గాని పంపి నదిగాని సత్యమయ్యోనేని వానిలో బరస్పర విరో
ములుగాను జగత్సృష్ట్యాది హేతు తత్వములు ధర్మాధర్మము
మొదలయినవి భిన్నభిన్నవిధములుగాను నుండునా ఇందుకు సృష్టి
షయములో మనవేదములో తైత్తిరీయములో ఆత్మనుండి ఆకాశవ
గలిగె ననియు ఛాందోగ్యములో అగ్న్యాదిగాను, ఐతరేయముల
జలాదిగాను వేదముల యందు ఒకచోట పురుషాదిగాను, మరియొ
చోట హిరణ్యగర్భాదిగాను, సృష్టి యైనట్టువున్నదే యేదినిజము
ఇట్లే కడమ మతవేదములలోను సృష్టి వేరేవేరే విధములుగా జెప్ప
బడియున్నది, ధర్మాధర్మములు భిన్నభిన్నములుగా నుండేవి అం
దరికి తెలిసే యున్నది గదా ఇందు వల్ల మతపక్షపాతములు గల
పండితులు చెప్పినవేను.

ఖురానులో నుండు తప్పులు దయానంద సరస్వతీస్వామివారు
వ్రాసిన సత్యార్థ ప్రకాశికలోను బైబిల్లోనుండు తప్పులునేను రచిం
చిన హిందూమత విరోధ భంజనిలోను వివరింప బడి యున్నవి చూ
డుడు.

అయితే, మన వేదశాస్త్రములలో నుండు సమష్టిభావము అ
ద్వైతము. యెట్లనగా, ఈశ్వరుడు జగత్తుకు అభిన్న నిమిత్తోపాదా
న కారణ రీత్యా అద్వైతము.

—(*) { అందరి వేదాదులు దేవుడు చెప్పినవి గావనుటకు సూక్ష్మములుగా గను పెట్ట దగిన విరోధములు. } (*)—

సమస్త మయిన వారివారి వేదపురాణాదులలోని, రహస్య
మయిన విరోధములు కనుపరచుచున్నాను. దేవునిచే జెప్పం బడిన
వను వేదములలో దేవుని ప్రథమ పురుషముగా జెప్పటయు, పురా

ణాదులలో నన్యోన్యవక్తలు, ఫలానావారికి జెప్పిరని పురాణవక్తలను ప్రథమపురుషముగా నందులోనే చెప్పియుండుటచే నితరులు ఎవరో చెప్పినట్టు స్పష్టమగుచున్నది. ఇన్నిటికి నేకవాక్యతగాను లేనందున శబ్ద ప్రమాణ ములను తమతమ మతవేదాదు లట్లుండ నిండు.

ఇందువలన "శాస్త్రయోనిత్వాత్" అనుసూత్రము సరియై నది గాదు, అది సరియైతే నాస్తికుల శాస్త్రములు కూడా ప్రమాణములు కావలసివచ్చును. అట్లుకాక మనవేదశాస్త్రములే ప్రమాణ ములనియు, స్త్రీశూద్రాదులకు మోక్షము లేదనియు, ఆర్యావర్తమే పుణ్యభూమి యనియు, విప్రులు వ్రాసిన వేదశాస్త్రములలో నున్న యది, ఇవి అతి పక్షపాతముతో జెప్పు పిచ్చిమాటలుగా నున్నవి. ఇందుకు గీతలలో॥ శ్లో ॥ మాంహిపార్థ వ్యపాశ్రిత్య యేపిస్యుః పాపయోనయః । స్త్రియో వైశ్యా స్తథా శూద్రా స్తేపియాంతి పరాంగతిం ॥ అని యున్నది. అన్నగా, పాపజాతులయినను ఎవ్వరు నన్నాశ్రయించి యుందురో, అట్టిస్త్రీ, వైశ్య, శూద్రులును బరమ గతిని బొందుచున్నారు. అని సర్వజనులకు మోక్షముగలదనిభావము.

ఇట్లుండు నపుడు, స్త్రీశూద్రులును అన్య ఖండములలో నుండువారును దేవునికి బిడ్డలుగా నుండునపుడు వారలకు మోక్షము లేదని చెప్పు నదియు ఆర్యావర్తభూమి పుణ్యభూమి యని చెప్పు నదియు దేవునికి పక్షపాతమును గలుగజేయు నదిగా నున్నది. గాన దేవునిచేత జెప్పబడినవి గావు.

మఱియు శంకరాచార్యులవారు శారీరక మీమాంస భాష్య ములో ౧వ అధ్యాయములో మొదటి పాదములో ఆరంభణాధి కరణములో ౬వ అధికరణమందు వేదములు మిథ్య యని వ్రాసినారు.

—(*) మనస్సాక్షి గోచర సిద్ధాంతము. (*)—

జగ దనుమానాది ప్రమాణాదులచే గర్తయైన పరమాత్మ మనస్సాక్షికి గోచరించుచున్నాడు - నిత్యుడును - సర్వజ్ఞుడును - సర్వ శక్తిమంతుడును - సర్వవ్యాపియు- సర్వకారణ కారణస్వరూపుండును సర్వేశ్వరుండును గాకేని యాభగవంతుడు ప్రపంచమును నిర్మింప జాలడు ఏలనంటే సాధారణమైన యొక చిత్రకార్యమును జేయుటకై శిల్పికి జ్ఞానమును శక్తియును గావలసినది, ఆవశ్యక మైనట్లు- చేతనా చేతన మిశ్రితమై పరిమితి లేని యనిత్యమయిన యీచిత్రవిచిత్ర ప్రపంచమును - ఎల్లప్పుడు నిర్మించుచు నుండుటకు, నిత్యతయును నాలోచించుటకు సర్వజ్ఞతయును, నట్లుచేయుటకు నుపకరణ సామగ్రి లేకయే కలిగించుటకు సర్వశక్తి స్వరూపత్వమును, సర్వప్రాణులకు నదృష్టాను సార ఫలముల నిచ్చుచు, దత్తజ్జీవ కర్మములను సాక్షిగా నెరుంగుటకు, సర్వవ్యాపకతయును, బ్రహ్మావిష్ణు రుద్రాదు లుండిరేని, వారిని దదితర సమస్త చేతనాచేతన ములనున్ను, గలిగించుటకును, వాట్లవాట్లకు దగిన బలముల నిచ్చుటకును, సర్వకారణ కారణత్వమును సర్వమును దననిర్ణయ ప్రకారముగ జరిపించుటకు సర్వేశ్వరత్వము నివిమొదలయినవి గలవాడేకాడేని జగత్కర్త కాజాలడు.

అయితే, ప్రపంచమునకు ఈశ్వరు లనేకులు ఏలయుండ గూడదని తోచును. ఒకఖండమునకు నిద్దఱు రాజులుంటే యిద్దఱి తాత్పర్యభేదములచేత ననేకమార్పులు గలిగినట్లు ప్రపంచమునకు నూతన మార్పులు గలుగుటలేదుగాన నీశ్వరుడొక్కడే యని యెంచవలెను.

అయితే, దేవుడు సర్వజ్ఞుడను దానికి, జీవుడు స్వేచ్ఛతో జేయబోయెడు, నంశములు కూడా తెలిసి యుండువాడనికొందఱు అర్థము చెప్పుచున్నారు.

అట్లయ్యేనేని సమస్తజీవులకు ముందు జరగబోవు సంగతు లన్నియు నిర్ణీతములై యున్నయెడల జీవు డెంతమాత్రము స్వతం త్రుడు కానందున, వీనికి బుణ్యాపాపములు లేకపోవలసి వచ్చును. మరి యు విధిశాస్త్రములకు, బ్రయోజనమేమి, ఈయాజీవునికి,నీయాప్రకా రముగ భవిష్యత్తు జరుగ వలసినదనియెట్లు, యేర్పడెను, వీనికి బూ ర్వజన్మకర్మవశముగా, నేర్పడిన దని యంటే, పూర్వజన్మ కర్మ మందును జీవుడికి స్వతంత్రతలేదే?

అయితే వారిజన్మ పరంపరగా వచ్చుచున్నదనియంటే, అట్లయి నను ఆయా జీవునికి ఆదిసృష్టియందు, వీనికి నీచోచ్ఛజన్మములకు హే తువైన పూర్వకర్మ మెక్కడిది, దేవుడే నిర్ణయించెనంటే, దేవు నికి వైషమ్యాదులు వచ్చును, గావున నీశ్వరుడు జీవులకు, గొన్ని కొ న్ని కార్యము లందు స్వాతంత్ర్య మియ్యాగా నట్టి స్వాతంత్ర్యముచేత బుణ్యాపాప జనక కార్యములు చేయుట వలన నాజీవులకు, దేవుడు రక్షాశిక్షాదులు చేయుటకు నిమిత్తమగుచున్నది.

ఇందుకు, యాజ్ఞవల్క్య స్మృతి జీవోత్పత్తి ప్రకరణ మందు॥ శ్లో॥ నిస్సరంతియథాలోహ పిండాత్తప్తాత్స్ఫులింగకాః। సకాశా దాత్మనస్తద్వ దాత్మానః ప్రభవంతిహి। తత్రాత్మాహి స్వయంకించి త్కర్మకించిత్స్వభావతః। కరోతి కించి దభ్యాసా ద్ధర్మాధర్మో భయాత్మకం। నిమిత్తమక్షరః కర్తా బోద్ధాబ్రహ్మాగుణీవశీ। అజ శ్శరీరగ్రహణాత్ సజాత ఇతికీర్త్యతే॥ అనియున్నది - అట్లుజీవుని స్వాతంత్ర్యము మీద ముందు వాదు చేయబోవు, కార్యములందును, దత్ప్రయుక్త శిక్షారక్షణాదుల యందును భవితవ్య మీశ్వరునికి దెలి యుటకు, న్యాయములేదు, ఇట్లయితేనే యీశ్వరునికి నిష్పక్షపాత త్వమును జీవునికి స్వతంత్రత వలనం జేయు కార్యములకు ఫలభోక్తృ

తయును, విధిశాస్త్రములకుబ్రయోజనంబును, సిద్ధించును. మరియును నీశ్వరుడు తానుజేయు పనులు ముందుగ నెరింగియున్న యెడల నాప నులకు నొకక్లృప్త మేర్పడ వలసి వచ్చును, అక్లృప్తి అనుచట్టము మరియొకరు గాని లేక, తాను గాని చేయ వలసి యున్నది ఆప ద్ధమునకు గానరు జాలెలోబడి నడువ వలసి వచ్చును, దాని వలన నద్దేవునికి పరాధీనత గాని లేక, తనమాయాశక్తికి బరిమితి గాని యేర్పడును - ఇట్లయ్యె నేని దేవుడు ఎప్పుడు ఎట్టుచేయవలెనం టే - అట్లు చేయుటకు వలను లేక యుండును - దేవుని దయ కు అవకాశము లేక యుండును. దేవుని సర్వశక్తికి - పర్యాప్తి యున్ను గలుగును - దేవుని మాయాశక్తికి దుద లేదనియు దాని తుదను దేవుడెరుగడను నీశంకా పరిహారార్థమై భాగవతములో॥

శ్లో ॥ నతోస్మ్యహం తచ్చరణం సమీయుషాం భవచ్ఛిదం స్వస్త్య యనంసుమంగళం । యోహ్యాత్మ మాయా విభవం నపర్యగాః యథా నభస్వంత మథా పరేకుతః ॥ అని యున్నది అనగా నెవడైతే తన మాయాశక్తి పరిమితిని గుత్తెరుగడో - అట్టి భగవంతునికి - నమ స్కారము. అట్లైతే తన సర్వజ్ఞత్వమునకు లోపము రాదా యని యంటే - మాయాశక్తికి బరిమితియే లేనపుడు దాని తుద నెరుగ ననుటకు - న్యాయము లేదు - ఎట్లనగా దుదిలేని యాకాశము తన తుది నెరుగదను - లోపము దానికి గలదా అట్లు సర్వజ్ఞతకు లోపము లేదని చెప్పి యున్నది - దీనివలన జీవుని యదృష్టానుసారముగా వానికి జరుగబోవు ననిచ్ఛాదృష్ట విషయమందు మాత్రము భవితవ్యము భగవంతునికి - దెలిసి యుండునేగాని జీవుడు తనకు దేవుడిచ్చిన స్వాతంత్ర్యముతో జేయబోవు కార్యముల విషయము నందలి భవి తవ్యము దేవునికి ముందుగా దెలియ వలసిన న్యాయములేదు.

మరియును దేవుడు సర్వశక్తిగలవాడనుటకు, దానుజావవలె నంటే, దాను జచ్చునా అందు వలన సర్వశక్తత్వమునకు లోపము రాదా యని యిట్లును గొందరందురు. అది సరిగాదు, ఎట్లనగా ఆకాశమునకునాశము కలదా, అవ్విధముగానే నిత్యపదార్థ మెప్పటికి, నభావము కానేరదు. కాబట్టి యీయాక్షేపము సరిగాదు. దేవుడు సర్వవ్యాపకు డని చెప్పుతారే, కఠినమై యేమాత్రము అంతరవకాశము లేని వాట్లయందు లోపల నెట్లు వ్యాపించి యుంటాడని కొంద అందురు ఆకాశము సర్వత్ర వ్యాప్తముగా నుంటున్నదని, నైయాయిక సిద్ధాంతమ్ము, అట్లుండగా, కఠినమయిన వృక్షపాషాణాదుల యందు అంతటా వ్యాపించి వృద్ధి చేయుచు జైతన్య మెట్లున్నదో అదేరీతిగ బరమాత్మ కఠినమయిన వాట్లయందును వ్యాపించి యున్నాడు.

అయితే యిన్నిశక్తులుంటేనే గాని జగత్కర్త కాజాలడని చెప్పుచున్నారు గదా. ఇట్లు సర్వశక్తులు గలిగి పూర్ణుడుగా అవాప్త సమస్త కాముడుగా సత్య జ్ఞానానంద స్వరూపుడుగా నుండు దేవుడు జగత్సృష్టి జేయుటకు గారణ మేమందురు. ఇందుకు విష్ణు పురాణమందున్న యుత్తరము॥ శ్లో ॥ శక్తయ స్సర్వభావానా మచింత్య జ్ఞాన గోచరాః । యతోతో బ్రహ్మణ స్తాస్తు సర్గాద్యా భావ శక్తయః ॥ అనగా సర్వవస్తువులందు గల శక్తులెట్లు గలిగిన వని చింతించుటకు అశక్యములు.

అయితే ఆశక్తులు మాత్రము వాట్ల కార్యములవలన మనజ్ఞానమునకు గోచరములుగ నున్నవి ఇటులనే బ్రహ్మము ప్రపంచ మెందుకు జేసెనని చింతించుట కశక్యము.

అయితే సర్గాది కార్యముల వలన ఆయనశక్తులు జ్ఞాన

అదే చిత్తు అపర ప్రకృతి యనగా అపకృష్టమైన ప్రకృతి అదే య చిత్తు యీ చిదచిత్తులు దేవుని స్వభావమగుట వలననే ఆయనకు మఱి యొక కారణము ఉండవలసినట్టు లేపడదు ఇదిగాక ఈజీవుని స్వ రూపము మరి యేవిధముగా నుండినను వాడు తనకేది పరమమైన శ్రేయస్సో దానిని ఆసర్వేశ్వరుని దయవల్లనే పొందవలసి యు న్నది గావున. ఆయనయొక్క ఇతర సాధారణములు గాని జగన్నా థా ద్యసాధారణ నామములతో స్మరణ రూపకోపాసన జేయుట యే సరియగును.

అయితే మరికొందరు ౨౪ తత్త్వములలోనే దేహ స్వరూ ప నిరూపణమై కార్యకారణ కర్తృత్వాదులు ప్రకృతికార్యమనియు వీనితో సంబంధము మనః కార్యమనియు వీనికి విలక్షణుడైన వాడే ఆత్మయనియు దెలియుట యను తత్త్వజ్ఞానము వలననే ఆత్మకు బు ణ్యాపాప సంబంధములు తొలగి మోక్షము గలుగు చున్నదని చెప్పు చున్నారు. జాగ్రత్స్వప్న సుషుప్తులను బట్టిచూడగా నది సరియైన దేను ఎట్లనగా ఆత్మతో సంబంధించిన మనస్సు బహిర్ముఖమైతే జాగ్రత్తయును అంతర్ముఖముగా నుంటే స్వప్నంబును గల్గుచున్నది సుషుప్తియందు ఆత్మకు మనస్సంబంధము లేనందున నేవృత్తులు గలు గవుగదా అందువల్ల సర్వమునకు మనస్సేకారణము ఇందుకు విష్ణు పురాణములో॥ శ్లో ॥ తస్మాద్దుఃఖాత్మకం నాస్తి నచ కించి త్సుఖా త్మకం । మనసః పరిణామోయం సుఖదుఃఖాది లక్షణః ॥ అనియు న్నది.అనగా,దుఃఖరూపమైన వస్తువు కొంచెమును లేదు. సుఖరూప మైనది కొంచెమునులేదు కావున నిది, సుఖదుఃఖాదిలక్షణమైన మనః పరిణామము. అని భావము.

ఐతే ఆత్మకు దనవిగాని ధర్మములను దన వని తలచుట

మెవని మాయవల్ల గలుగు చున్నదో ఆయన దయరానిదే ఆమాయ నతిక్రమించుటకు సాధ్యముకాదు ఇందుకు గీతలలో॥ శ్లో ॥ దైవీహ్యేషా గుణమయీ మమమాయా దురత్యయా। మామేవయే ప్రపద్యంతే మాయా మేతాం తరంతితే ॥ అనగా సత్వ రజ స్తమాత్మక గుణమయ మయిన నామాయ తప్పించుకొన తగినది కాదు నన్నే ప్రపత్తి చేయువారు ఈమాయను దాటుచున్నారు అని యున్నదిఇందువల్లనే ఆత్మవాదుల మత ప్రవర్తకులైన శంకరాచార్యులవారును ॥ శ్లో ॥ భజగోవిందం భజగోవిందం భజగోవిందం మూఢ మతే। సంప్రాప్తే సన్నిహితే కాలే నహి నహి రక్షతి డుకృఞ్ కరణే ॥ అని చెప్పి యున్నారు అనగా దేహాపాయ కాలము సంభవించి నపుడు డుకృఞ్ కరణే అనునది నిన్ను రక్షింప జాలదు గనుక యీ మూఢ బుద్ధిని మాని గోవింద భజన సేయుమనియు ॥ శ్లో ॥ నామస్మరణా దన్యోపాయం నహి పశ్యామో భవతరణే, అనగా భవార్ణవము దాటుటకు నామస్మరణ కంటె వేరు ఉపాయమును గుతెఱుగమనియు జెప్పియున్నారు యజుర్వేదము ౩౪ వ అధ్యాయమందు "భగవంతునికి రూపములేదు ఆయనకునామము మాత్రము ఉన్నది అందు వలన నామస్మరణ. చేయుట ముఖ్యము" అనియున్నది ఋగ్వేదములో ౧ వ అష్టకములో "మోక్షమును జెందినవారిలో నెన్నవ వాడ నగుదునో మనోజ్ఞమైన దేవుని నామమును మననము జేయు చున్నానని యు"జెప్పబడి యున్నది గీతలలో॥ శ్లో॥ సంతతం కీర్తయంతో మాం యతంతశ్చ దృఢవ్రతాః । నమస్యంతశ్చమాంభక్త్యా నిత్యయుక్తా ఉపాసతే॥ అనియున్నది. అనగా, భక్తులగు వారలు నన్నెల్లప్పుడును కీర్తించుచు విడువక యత్నించుచు, దృఢవ్రతులై భక్తితో నన్ను నమస్కరించుచు, నెప్పుడును చలనములేని వారలై

గోచరము లగుచున్నవి కాబట్టిసృష్ట్యాదులు బ్రహ్మము యొక్క స్వభావ మనియే చెప్పవలసి యున్నది ఇట్లయితే స్వభావమే కారణ మని చెప్పునాత్మవాదుల సిద్ధాంతమే కాలేదా యని శంకింతురు అట్లు కాజాలదు ఏలనంటే జగదుత్పత్త్యాదులకు హేతువు జడవస్తువుయొక్క స్వభావమని వారు చెప్పెదరు అట్లయితే చేతనాచేతన మిశ్రితమయిన యీచిత్ర విచిత్ర ప్రపంచము జ్ఞానేచ్ఛా క్రియాశక్తులుగల దేవుడు చేయనిదే తనంతట కలుగ జాలదు గనుక యెగువ వ్రాసిన సర్వజ్ఞత్వాదులు గల బ్రహ్మము నంగీకరింపక విధిలేదు యీ విషయము అనాత్మ మత ఖండనము నందు జూడుడు.

—(*) మతస్థులు చెప్పే ప్రపంచ సృష్టి భేదములు. (*)—

మరియు ననేక మతస్థులు బ్రహ్మమే చిదచిద్రూపముగా బరిణమించె ననియు గొందరు చిదచిత్తులు వేరువేరుగా నుండి వానిని బ్రపంచముగా జేసె ననియు గొందరు భగవంతుని కంటె నన్యపదార్థము లేనందునను దాను నిర్వికారు డైనందునను నైంద్రజాలికుని వలె ప్రపంచమును గల్పించెననియు నింక ననేకవిధములుగాను జెప్పుచున్నారు ఇందెయ్యది యథార్థ మయినను గాకున్నను భగవంతుడు పైజెప్పబడ్డ సర్వజ్ఞత్వాదులు గలవాడని మాత్రము అంగీకరింపక విధిలేదు.

అయితే కొందరు రూపము గలిగి పరిచ్ఛిన్నుడు గాను గృహభార్యాదులు గలవాడు గాను నుండి యాయాపనులు నౌకర్లయిన దేవతలచే జేయించు చున్నాడని యొకమహారాజ దృష్టాంతమును బట్టి చెప్పుదురు అది సరికాదు పరిచ్ఛిన్ననికి జ్ఞానశక్తు లపరిచ్ఛిన్నములుగా నుండ జాలవు అట్లు పరిచ్ఛిన్నులుగా నుండి పనులు చేయించు చక్రవర్తుల రాజ్యమందు నవుకర్ల పౌరబాట్లు ప్రభువులు

తెలుసుకొనని కారణంబున నక్రమములు జరుగుచున్నవి గదా కా
బట్టి భగవంతుని బరిచ్ఛిన్నుడు గాని వాడనియే చెప్పవలయును.

—(*) అనుమాన ప్రమాణ సిద్ధ కారణ స్వరూపము. (*)—

అయితే అట్టివానిని మనము తెలియు రీతి యెట్లనగా బ్రత్య
క్ష గోచరమయిన యీజగత్తును జూచి యిందుకు గర్తయైన స
ర్వకారణ కారణ స్వరూపు డున్నాడనియు మరియును సమస్తకార
ణ సామగ్రియుండియు బురుషుని యిష్టప్రకారముగ స్వల్పకార్యమైన
నొకప్పుడు సిద్ధింపక పోవుటయు నొకప్పుడు యత్నములేకనే గొప్ప
కార్యములు సిద్ధించుటయు బ్రత్యక్ష సిద్ధముగా నున్నది ఇందువల్ల
అదృష్టాను సారముగా సిద్ధ్యసిద్ధిరూప ఫలముల నిచ్చుట కట్టికర్త
యైన నాథుడొకడు సర్వత్రయున్నాడనియు స్పష్టముగా మనస్సా
క్షికి దెలియ వచ్చుచుండగా బరిచ్ఛిన్నుడుగ దేవుడు ప్రత్యక్షము గా
వలెనని మూఢులు తపస్సు చేయుచున్నారు. ఇందుకు బబిస్తానే మ
జాహెబు అనుగ్రంథమునందు బయత్, "మాన ఆనెఖుదేం ఆనితో
యేం, బేనిషానీతోమా, నిషానీతోయేం" అనియున్నదిఅనగామేముమా
సొత్తులముగామునీసొత్తులము నీవుగుణుతులేనివాడవు మేమునీగుఱ్తులము
అనగానీవుసమస్తమునకుకర్తవుసర్వశక్తులుగలపూర్ణుడవురూపము
లేనివాడవు నీకార్యమైన ప్రపంచంబును, జీవాదృష్టానుసారముగానీచేత
జరిపింప బడుకార్యంబును నీవున్నావనుటకు గుఱ్తులు అనిభావము.

—(*) సర్వకారణ కారణస్వరూపోపాసన. (*)—

అట్టినాథునితో జీవుడు అభిన్నుడే గాని విశేషణమే గాని భిన్ను
డేగాని యాదేవుని యొక్క పరాపర ప్రకృతులలో బరప్రకృతియే
గాని ప్రకృతియనగా దేవుని స్వభావము అందువలననే స్వభావము
నకు బ్రకృతియనిపేరు పరప్రకృతి యనగా నుత్కృష్టమయిన ప్రకృతి

నన్నుపాసింతురు. అనిభావము.

మఱియు ఋగ్వేదము ౨ అష్టకము ౨ అధ్యాయము ౨౫ పనసలోనున్న ౪ అధ్యాయం ౧౬ పనసలోనున్న ౫ అష్టకం ౬ అధ్యాయము ౨౬ పనసలోనున్న యజుర్వేదం ౨ అష్టం ౩ ప్రశ్నం ౬౮ పనసలోనున్న పరాయితం ౨ అష్టం ౪ ప్రశ్నం ౨౫ పనసలోనున్న, భగవన్నామ మహిమ చెప్పబడి యున్నదని భగవన్నామామృత సుధోదయ మను గ్రంథములో వ్రాసి యున్నది.

ఇందువల్ల దేవుని దయరానిదే ఆయన మాయ నతిక్రమించుటకు సాధ్యము కాదు కాబట్టి అనన్య గతికముగా దృఢవిశ్వాసముతో సర్వదా భగవంతుని స్మరణ రూపకోపాసన జేయవలయును ఇందుకు జపమాలాధారణము ముఖ్యము ఈయభ్యాస దార్ఢ్యము వలన మనస్సులో నామస్మరణ గల్గుటకును మనస్సు కార్యాంతరాసక్తమైన ను తిరుగా జ్ఞాపకము జేయుటకును ముఖ్యమైనది ఇందువల్ల జపమాలికకు స్మరణియనిపేరు, నామస్మరణ విషయములో క్రీస్తులు అనవరతము దేవుడి నామము కీర్తించితే ప్రయోజనము లేదని చెప్పుతారు, వారి బైబిల్ గ్రంథములోను, యోహాను ౧౪ పర్వం ౧౩ - ౧౪ వచనములలో, క్రీస్తు తననామ కీర్తనము సేయుమని చెప్పియున్నాడు, ఈవిషయము నేను జెప్పిన హిందూమత విరోధ భంజని యను గ్రంథములో విపులముగా వ్రాసి యున్నాను, దానిలో చూడుడు.

—(*) విషయాదు లనుభవించుచునే భగవంతు నుపాసింప వచ్చు ననుట. (*)—

సరే ఐతే యీషణ త్రయాదులను వదలి యుపాసించ వలె నని కొందరు చెప్పుచున్నారు అది సరికాదు, ఏలననగా, ధర్మార్థ

ర్థ కామ మోక్ష చతుర్విధ పురుషార్థములు మనుజులకు ముఖ్యము లైనవని బహుజనులు ఒప్పుకొని యున్నారు, అందులో కామ మోక్షములు ఐహికాముష్మికము లందు క్రమముగా సాక్షాత్తు సుఖ రూపముగా ననుభవమునకు వచ్చునవి, కడమ రెండు పురుషార్థ ములు, అర్థము కామమునకు, ధర్మము మోక్షమునకు సాధన ము లైనవి కాబట్టి సుఖరూపక కామ మోక్షములే, సాక్షాత్పురు షార్థములు, ఇవి మనుజులకు ఆవశ్యకమై సాక్షాత్తుగా సాధింప దగినవి.

మఱియును విషయములను జీవుల యుపయోగము కొరకే దేవుడు సృజించి నందున వాటిని బరిత్యజించుట యసాధ్యము. ఇం దుకు భగవద్గీతలలో ॥ శ్లో ॥ యతతోహ్యాపి కౌంతేయ పురుషస్య విపశ్చితః । ఇంద్రియాణి ప్రమాథీని హరంతి ప్రసభంమనః ॥ అనగా నింద్రియ జయమునకు యత్నించు చున్న మహాత్ముల మనస్సును గూడా అతని స్వాధీనము కాకుండా చేసి ఇంద్రియములు విషయాసక్తములు గా జేయు చున్నవని భావము ॥ మనుః ॥ శ్లో ॥ మాత్రా స్వస్రా దుహిత్రావా నైకత్ర సహాసం వసేత్ । బలవా నింద్రియగ్రామో వి ద్వాంస మపికర్షతి ॥ అని యున్నది. అనగా తల్లితోడగాని తోబు ట్టువుతోడగాని,కొమార్తెతోడగాని, ఏకశయ్యాయందుబనుండరాదు. ఏలనంటే! ఇంద్రియ సమూహము, బలిష్ఠము, పండితుని గూఢ నాక ర్షించును. అనిభావము. గాన సద్విషయంబు లైన యీషణ త్రయ మునువర్జించుట సాధ్యము కాదు.

మఱియు నట్లు పరిత్యజించుట దేవుడు సృజించిన ప్రపంచ మును క్షీణింప జేసి నట్లగును, గావున దేవుని కప్రీతియు గలుగును. ఇందుకు భగవద్గీతలలో ॥ శ్లో ॥ ధర్మావిరుద్ధో భూతేషు కామో

స్మి భరతర్షభ, అనగా భూతముల యందు ధర్మమునకు విరోధ ముకాని కామమునేను అనియున్నది గావున గృహస్థాశ్రమ మందుండి పుత్రాది వృద్ధిచేయుచు న్యాయముగా ధనార్జనము చేయుచు, అతిథుల కన్నాదులిచ్చుచు నన్యాయ్యములై ఇతరులకు దుఃఖ జనకము లైన దుర్విషయము లందు బ్రవేశింపక మితముగా విషయాదు లనుభవించ వచ్చును. ఇందు వలననే నీతిశాస్త్రములలో మితియను నీతికి మించిన నీతి లేదని చెప్పబడియున్నది.

అయితే మునులు అరణ్యాదులలో నుండి మౌనమునువహించి తపస్సు ఏలచేయుదు రనియందురు. ఇందుకు ॥ శ్లో ॥ మౌనాన్నముని ర్భవతి నారణ్యే వసనాన్మునిః । సల్లక్షణంతు యోవేత్తా సమునిశ్రేష్ఠ ఉచ్యతే ॥ అనియున్నది, అనగా మౌనధారణముచేత మునికాడు. అరణ్యములో వసించుట వలన మునికాడు. ఇకనేమంటే ? సత్, అనగా, బ్రహ్మము అట్టి బ్రహ్మమును లక్షణ యుక్తముగా నెవడు తెలుసు కొంటున్నాడో ఆముని శ్రేష్ఠమైన వాడని చెప్పబడుచున్నాడు. అనియున్నది ఇంతేగాక, కామిగాక మోక్ష గామిగాడు, అని లోకోక్తి, ఇందుకు పద్యము॥ (గీ) ఇహము విడువ మేలు నింపుగాగల దని । మహిని బలుకు వారి మతము కల్ల । ఇహములోన బరము నెరుగుట గానరో । విశ్వదాభిరామ వినుర వేమ ॥ అనియున్నది గాన యీషణత్రయాదులను వర్జించ నక్కరలేదు, అట్లు విడుచుట వలన మోక్షము గలుగు నెడల మరణమొందెడు బాలోన్మత్తాదులకును, వృక్షపాషాణాదులకును, నీషణత్రయాదులు లేవుగనుక మోక్షము గలుగవలసి వచ్చును. జ్ఞానము వలన మోక్షము గలుగవలె నంటే, అనిషిద్ధమైన యీషణత్రయములు వర్జించుట మేల గావున సద్విషయాదుల ననుభవించుచు భగవ దసాధారణనామస్మరణ రూపకోపాసన

చేయుటమే సరియగును. ఇందువలననే గీతలలో ॥ శ్లో ॥ యజ్ఞా నాం జపయజ్ఞోస్మి, అనగా యజ్ఞములలో నేను జపయజ్ఞమని భగవద్వాక్యము, జపయజ్ఞము, అగ్నిష్టోమాదుల వలెనే హింసతో జేరినది గాదు. ఇందుకు భాగవతములో౩స్కంధములో దేవహూతి కపిలుని స్తుతించు చోట॥ శ్లో॥ అహోబత శ్వపచోతో గరీయాన్, యజ్జిహ్వాగ్రే వర్తతేనామతుభ్యం। తేపుస్తపస్తే జుహువు స్సస్నురా ర్యా । బ్రహ్మానూచుర్నామగృణంతి యేతే॥ అనియున్నది. అనగా, నత్యాశ్చర్యము. ఏమనగా, ఎవని జిహ్వాగ్రమందు నీనామముకీర్తింపబడుచున్నదోవాడుకుక్కనుదిను, చండాలుడైనను, వాడే గొప్పవాడు, వాడే తపస్సుచేసినవాడు, వాడే యజ్ఞము చేసినవాడు వాడే సర్వతీర్థములలో స్నానముచేసిన వాడు, వాడే సదాచారసంపన్నుడైన యార్యుడు వాడే వేదాధ్యయనము చేసిన వాడు అని చెప్పబడియున్నది. కడమ యజ్ఞముల కంటె నామజపయజ్ఞము, శ్రేష్ఠమని భావము॥

—(*) సర్వకాల సర్వదేశములయందును భగవంతుని గీర్తింపవచ్చుననుట. (*)—

ఈయుపాసన కాచారాదులు పనిలేదు, యేలనంటే నీచోచ్చ సర్వవస్తు రూపక ప్రపంచమందును, సర్వదేశ సర్వకాలముల యందును, బరిపూర్ణుడై వ్యాపించి యుండు వాడు గనుక నట్టి యాయనను, స్మరించుటకు నాచారాదులు పనిలేదు ॥ ఇందుకు ॥ శ్లో॥ రత్యంతరే మూత్ర పురీషయోర్వా చండాలవేశ్మ న్యథవా శ్మశానే । కృతప్రయత్నో హ్యకృత ప్రయత్నః స్సదాస్మరేత్కేశవ నామధేయం ॥ అనగా, రతిమధ్య కాలమందు గాని, మూత్రపురీషోత్సర్గకాలములయందు గాని చండాల గృహమందు గాని శ్మశా

మందుగాని యత్నపూర్వకముగా గాని అయత్నపూర్వకముగా గాని భగవన్నామము స్మరింప వలయును. అనగా బుద్ధి పూర్వకముగా భగవన్నామ స్మరణ చేయుటకు కూడా దేశకాలాది పారిశుద్ధ్యము లనావశ్యకము లని భావము. ఇట్లు స్మృతిలో నున్నది.

మరియు వైశ్వానర స్మృతిలో॥ శ్లో ॥ నో దేశకాల నియమ శ్శౌచాశౌచ వినిర్ణయః । పరం సంకీర్తనా దేవ రామరామేతి ముచ్యతే॥ అనియున్నది. అనగా, దేశకాల నియమములేదు. శౌచాశౌచ నియమంబునులేదు. రామరామయని కీర్తించుట మాత్రముచేతనే ముక్తుడగుచున్నాడు. అనిభావము.

ఇందుకు ద్రౌపది రజస్వలగా నుండి స్మరించగా ఫలముపుట్టుటయే నిదర్శనము అట్టి యసాధారణ నామఘటిత సర్వేశ్వరస్తోత్రమును జగన్నాథస్తోత్రమును ఉపోద్ఘాతస్తోత్రపూర్వకముగా నాయభిప్రాయాను సారముగా మా వేంకటగిరి సంస్థానాస్థాన పండితులచే చెప్పించినారము. ఈస్తోత్రరూపక శ్లోకములను పఠించుటకు ఆచార నియమాదులు కోరనేని, సాధనాంతరాపేక్ష గలవాడగును.

మరియు పతితపావనుని కీర్తించుటకు శుచిత్వమును గోరుట వలన అశుచిగా కీర్తించితే కలుగు లోపమును బోగొట్టు నట్టి శక్తి యాయనకు లేనట్లగును, గావున నేనియమాదులు పనిలేదు.

అయితే, శాస్త్రోక్త నియమాచారాదులు కూడా పనిలేదా యనియంటే పనిలేదని గీతలలో ॥ వృష్ణీనాం వాసుదేవోస్మి॥ అని యుండే భగవద్విభూతి స్వరూపుడై జగదాచార్యులైన కృష్ణులు తన యందు విభూతిత్వేన ఉండు పరమాత్మతను బట్టి భాగవతములో॥ శ్లో ॥ తస్మాత్త్వముద్ధవో త్సృజ్య చోదనాం ప్రతిచోదనాం । ప్రవృత్తించ నివృత్తించ శ్రోతవ్యం శ్రుతమేవచ ॥ మామేక మేవ శరణ

మాత్మానం సర్వదేహినాం। యాహిసర్వాత్మ భావేన మయాస్యాహ్య కుతోభయం ॥ అనగా, నాభజన ప్రభావము పైవివరింప బడిన ప్రకారముగ సర్వోత్కృష్టమైనది గనుక ఓయుద్ధవా నీవు శ్రుతులను న్ను స్మృతులనున్ను ప్రవృత్తి నివృత్తులనున్ను ఇదివరలో వినబడిన వాట్లనున్ను ఇకను వినదగిన వాట్లనున్ను విడచి దేహావంతుల కందరికి ఆత్మయగు నన్ను నొక్కడినె సర్వజగదాత్మ భూతుడను భావముతో శరణు పొందుము నేను ఉండగా నీకు భయమెక్కడిది అనగా నేను రక్షించుచున్నాను అని భావము. అనియును గీతలలో ॥ శ్లో ॥ సర్వధర్మాన్ పరిత్యజ్య మామేకం శరణం వ్రజ । అహంత్వా సర్వపాపేభ్యో మోక్షయిష్యామి మాశుచః ॥ అనగా సర్వధర్మములను విడిచి నన్నొక్కడినే శరణు పొందుము నేను నిన్ను సర్వపాపముల నుండి విడిపించుచున్నాను అనగా సమస్త బంధముల నుండి తరింప జేయుచున్నాను అనిభావము. అని యుపదేశించిరి గావున శాస్త్రోక్తాచారాదులు కోరినను శరణాగతికి విరోధమున్ను అందు వలన గలుగు భగవదప్రీతి నిమిత్తముగా ప్రత్యవాయమును గలుగును.

మరియును దేహములో మలమూత్రాదు లుండగా బాహ్యస్నానాదులచేత బవిత్రతయెట్లు గలుగును. ఇందువలన శౌచాచార వ్రతాదులు బాహ్యమలశుద్ధికి ఆరోగ్యాదులకు అసహ్యానివృత్తికి జెప్ప బడిన వని బుద్ధిమంతులు కనిపెట్టియు నున్నారు. అట్లు కానిచో చండాలాది కృత గుడ లవణాదుల కెట్లు దోషములేదు. భోజనాది సమయములలో పరస్పరోచ్ఛిష్టముల యందు వ్రేలు మక్షికముల వలనను, ఆజ్యతక్రాది ధారా సంసర్గము వలనను గలుగు నుచ్ఛిష్ట దోషము లేల లేకపోవును. అశక్యము లైన వానికి దోషము లేదని

చెప్పుచున్నారు. ఇందుకు॥ గీ॥ కడుపులోని రోతకడు నోటఁ గ్రొంగిలి। కడుగవశమె బ్రహ్మకొదుకుకైన । సత్యమున్న గొంత జగతిపై సిద్ధించు । విశ్వదాభిరామ వినురవేమ ॥ అనియున్నది.

మరియును, శుక్లశోణితములకు గలిగిన దేహమే యపరిశుద్ధమైనది గావున శౌచాచారాదులచే బారిశుద్ధ్యమెట్లు గలుగును, కాబట్టి జగన్నాథుని స్తుతించుట గాని జపించుట గాని ముఖ్యము, శౌచాచారాదులు పనిలేదు.

మరియును, నామస్మరణ చేయుట యందు హేజగన్నాథయని కీర్తింపవలె నని శాస్త్రములలో వ్రాసినారు, వైకుంఠ కైలాసాదులలో నెక్కడనో భగవంతు డున్నాడని యోచించుకొని దూరస్థునిం బిలిచినట్లు, కీర్తింప వలెనను నభిప్రాయముతో చెప్పినారు. అట్లయ్యెనేని భగవంతునికి బరిపూర్ణత లేనట్లు లేపడును గాబట్టి నామమాత్ర ముచ్చరింపవలయును. నామోచ్చారణ యెందుకు భగవంతుని మనసా స్మరించితే చాలునే యని యందురు. భగవంతునికి బరిచ్ఛిన్నత గాని రూపము గాని లేని హేతువుచే గుణక్రియా ప్రతిపాదక నామ కీర్తన చేతనే స్మర్తవ్యుడు గాని ఇతర విధముగా నుపాసింప దగినవాడు గాడు.

మరియును భగవత్విషయక మంత్రములలో మొదట ప్రణవమును జెప్పి చతుర్థ్యంతముగా ఓం నమో నారాయణాయ యని చెప్ప వలయు నని చెప్పబడి యున్నది ప్రణవమునకు అర్థ మేమని యంటే భగవంతు డని చెప్పు చున్నారు. ప్రణవము భగవద్వాచిమైతే నారాయణ నామముతో బ్రయోజన మేమి ఇంతేగాక ఇతర దేవతా మంత్రముల యొక్కయాది యందు బ్రణవము చెప్పబడి యున్నది గావున ఆప్రణవము యోచింపగా మంత్రము మొదల

ప్రణవ ముండుట వలన నాయా దేవతా పునశ్చరణకు బలము నిచ్చు బీజాక్షరముగా నుండునట్టు లేర్పడుచున్నది. భగవంతునిగీర్తించు వానికి భగవద్విషయక దృఢవిశ్వాసమే సిద్ధి గలిగించు నదిగా నుండగా ప్రణవము వలన నేమి యగును గాబట్టి ప్రణవముతో ప్రయోజనము లేదు. దృఢ విశ్వాసముతో జేరిన ప్రపత్తి విషయమై కవికర్ణ రసాయనములో పద్యము ॥ క ॥ ఒకడు భగవంతు డెట్లుగ । సకలేష్ట విధాయి యట్లు చర్చింపగదా । నొకటె యగు దత్ప్రపత్తియు । సకలార్థి సమీహితార్థ సాధన మనఘా ॥అని, చెప్పబడియున్నది, యిది సరియైనది.

మఱియును, చతుర్థ్యంతముగా జెప్పుట జగత్తునకు కారణములైన యనేక దేవత లున్నట్లును వారియొక్క వ్యావృత్తిని జెప్పునదిగా నున్నది. ఎట్లనగా నారాయణుని కొఱకు నమస్కారమని చెప్పుటలో శివుని కొఱకు గాదని యర్థమగు చున్నది. ఈలాగే శైవులము వైష్ణవులము అని చెప్పుకొనుట వలన యిట్లనే అర్థమయి కారణాంతరము లున్నట్లు తామే యొప్పుకొన్నట్లు లగు చున్నది. ఆపక్షమందనేకు లీశ్వరు లున్నట్లు లేర్పడి జగత్కారణ మొక్కడే యనుటకు భంగము గలుగును గావున చతుర్థ్యంతముగా నుచ్చరించుట సరిగాదు. అంగన్యాస కరన్యాసాదులు ఛాందసములు అనగా పిచ్చిసంగతులు.

మఱియు, నామమునకు మొదల శ్రీకారమును జేర్చితే సంపత్ప్రద మని చెప్పుచున్నారు ఆపక్షములో సర్వశక్తి గల భగవంతుడు సంపద నివ్వ లేనట్టగును. అప్పటికి శ్రీయను నక్షరమా యిప్పించుచున్నది ఇక నేమనగా నితర సాధారణములు గాని భగవన్నామములు మాత్రము కీర్తించుట ఆయన యందు మతి గలుగుటకు

ముఖ్యము. భగవన్నామ జపమును గురించి మహాభారత మందు ॥ శ్లో॥జపస్తు సర్వధర్మేభ్యః పరమో ధర్మ ఉచ్యతే। అహింసయాచ భూతానాం జపయజ్ఞః ప్రవర్తతే॥అనియున్నది.అనగా,జపముసర్వ ధర్మముల కంటె నుత్కృష్ట ధర్మమని చెప్ప బడుచున్నది, భూత హింస లేకనే యీజపమనే యజ్ఞము జరిపింప బడుచున్నది అని భావము.

మనుస్మృతి రెండవ అధ్యాయములో॥ శ్లో ॥ విధియజ్ఞా జ్జప యజ్ఞో విశిష్టో దశభి గుణైః । ఉపాంశు స్స్యాచ్ఛతగుణ స్సాహస్రో మానస స్మృతః ॥ యేపాకయజ్ఞా శ్చత్వారో విధియజ్ఞ సమన్వితాః । సర్వేతే జపయజ్ఞస్య కలాం నార్హంతి షోడశీం ॥ జప్యేనైవతు సంసిధ్యే ద్బ్రాహ్మణో నాత్ర సంశయః । కుర్యాదన్యం నవా కుర్యాత్ మైత్రో బ్రాహ్మణఉచ్యతే॥ అనియున్నది. అనగా శ్రుతివిహితంబులగు అగ్నిష్టోమాదియజ్ఞములకంటెజపమనెడుయజ్ఞము పదింతలు హెచ్చయినది. యీజపమే ఉపాంశు వనగా నితరులకు వినబడకుండ నుచ్చారణతో జేయబడెనేని నూరింతలు హెచ్చైనది. ఉచ్చారణ లేక మానసముగా జేయబడెనేని వేయింతలు హెచ్చైనది. అగ్నిష్టోమాది యజ్ఞములున్నూ నాలుగైన పాక యజ్ఞములున్ను ఇవిన్నూవత్తుచేరినను జపయజ్ఞము యొక్క పదియారవ పాలికి సరిపోల్చ బడదు బ్రాహ్మణుడు జపమువల్లనే సిద్ధిపొందు ననుట సందేహములేదు, జపముకంటె వేరే చేసినా చేయకపోయినా యీజపము సేయు బ్రాహ్మణుడు భగవంతునితో మిత్రతను బొందినవాడని చెప్ప బడుచున్నాడు. ఎట్లనగా హింసాకరములగుయజ్ఞాదులనుమానినందున సమస్తభూతములకు మిత్రుడుగా నుండుట వలన భగవంతుడు వానిని మిత్రుడుగా జేసుకొను చున్నాడని భావము.

బ్రాహ్మణత్వ నిరూపణ విషయము వజ్రసూచ్యుపనిషత్తులో బ్రహ్మజ్ఞానము గలవాడే బ్రాహ్మణు డని వివరముగానున్నది యిందుకు మరియొక ॥ శ్లో ॥ జన్మనా జాయతే శూద్రః కర్మణా జాయతే ద్విజః । వేదపాఠాత్తు విప్రస్స్యాత్ బ్రహ్మజ్ఞానాత్తు బ్రాహ్మణః॥ అని యున్నది.

అనగా, జన్మముచేత శూద్రుడగును, ఉపనయన కర్మము చేత ద్విజుడగును, వేదాధ్యయనముచేత విప్రుడగును, బ్రహ్మజ్ఞానము వలన బ్రాహ్మణు డగును అని భావము.

శ్రీకృష్ణపరమ గురుభ్యోనమః.

మ న స్సా క్ష్య ము.

—(*) ఉపోద్ఘాతస్తోత్రశ్లోకములు. (*)—

—(*) మంగళశ్లోకము. (*)—

వృష్టింయో వితర త్యశేష తనుభృ త్సంజీవనీం యోవ్యధాత్
రక్షాంమేవసతశ్చ పాతు రుదరే యోమేపుత్రైవోదయాత్ । ఆహా
రాయ నిధాయ మాతృ కుచయో దుఃగ్ధం తతోజీ జనత్ । భుక్త్వా
స్వాంశ విభాజకాయ జగతః కర్త్రేఽస్తు తస్మైనమః॥ ౧॥

—(*) క్షమాపణ (*)—

పితాసి లోకస్య చరా చరస్య త్వమస్య పూజ్యశ్చ గురుర్గ
రీయాన్ । నత్వత్స మోస్త్య భ్యధికః కుతోన్యో లోకత్రయే ప్యప్ర
తిమ ప్రభావ॥ ౨॥

తస్మాత్ప్రణమ్య ప్రణిధాయ కాయం ప్రసాదయేత్వా మహ
మీశమీడ్యం। పితేవ పుత్రస్య సఖేవ సఖ్యుః ప్రియః ప్రియాయార్హసి
దేవసోఢుం॥ ౩॥

ఇంద్రియార్థ ప్రవృత్తానా మస్మాకం జగదీశ్వర । అపరాధ
క్షమాయాస్మాం క్షమస్వత్వ మహైతుకీం॥ ౪॥

—(*) తత్వప్రశ్న రూపక ప్రార్థన. (*)—

హేవిశ్వేశ్వర కిం సదైవ సగుణ స్సర్వత్ర కిం నిర్గుణ స్త్వం
కిం నాథ కదాచి దేవను గుణైః కింవా క్వచిద్వ్యజ్యసే । కింవాత్వత్పరి

నామ ఏష చిదచిన్మిశ్రః ప్రపంచో భవాన్ । కింవై తస్య నిమిత్త
మాత్ర మథవా స్యాదింద్ర జాలక్రమీ॥ ౫॥

కింసత్యం జగదీశ్వ రైతదథవా మిథ్యా భవేతాం నుకిం । జ
న్మాంతా వథవా నకిం చిదచితోః కింవా తయోస్త్వాపరం । స్యాతా
మేకతరస్య తహిన్ను చితఃకింవేతరస్యేతివా । ప్రాజ్ఞా అప్యుదయద్వి
కల్పచపలా మూకత్వమ న్తేయయుః॥ ౬॥

సాలోక్యాది రభేద ఏవకిముతేమోక్షస్స్వనాశోథవా । జీవ
స్యాథచతస్యసాధనమపిస్యాత్కింతవోపాసనం । తత్త్వజ్ఞానమథాస్య
కోనునియతః కతాన్ప్రమాగోచరో । దేహ ప్రాణ విలక్షణ స్స్వభవతో
భిన్నో భవానేవవా॥ ౭॥

జీవాఖ్యస్య భవేన్నుతస్య నియతం కర్తృత్వ మస్త్యేవచేత్ ।
కింస్వేచ్ఛాను గమేవవాస్య భవదీ యేచ్ఛాను సార్యేవవా । స్వాతం
త్ర్యింయదికార్య భేదనియతం కస్మిన్ భవేత్తస్యతత్ । కస్మిన్ తే
తదనాదితాపిచ కథం భూతాభవేత్కర్మణః॥ ౮॥

తత్కార్యేషుచ కోను పుణ్య ఫలకో ధర్మ స్తథైవాపరః। కో
వాస్వర్గనిరయాఖ్య యోశ్చ ఫలయోః కీదృక్స్వరూపం భవేత్ । కింజ
న్మాంతర మస్తితస్య కిమునే త్యేవం మహాంతో భృశం । తర్కా
ణాం ప్రతిరోధనా ద్బహుధా తరా న్నోనిర్ణయం లేభిరే॥ ౯॥

—(*) మనస్సాక్షిగోచరము. (*)—

తస్మాన్న తత్త్వం భవతోవ గంతుం సమర్థ భావోస్తి మహా
ఖిలేశ । తథా ప్యయం మానస సాక్షిణోభా త్యర్థోను మానా
దుప లభ్యమానః॥ ౧౦

కార్యత్వత శ్చిదచిదాత్మక విశ్వమేతత్ కర్త్రాన్ వినా నహి

భవే త్పురుష ప్రయత్నాత్ । భిన్నంచ కార్యమిహ దృష్టమతో భ్యు
పేయోదాతా ఫలస్య భువిత త్త దదృష్టయోగాత్॥ ౧౧॥

ఏవం విశ్వస్య కర్తారం దాతారంచ ఫలస్యచ । త్వాంప్ర
మాణేన విజ్ఞాయ సర్వథా శరణంగతః॥ ౧౨॥

—(*) ఉపాసనక్రమము. (*)—

చిజ్జడ విలక్షణ స్త్వం సర్వవ్యాపీ సమ స్త శ క్తిమయః। యాథా
తథ్యేనత్వాం జ్ఞాత్వోపాసితు మిహా స్తి కశ్శ క్తః॥ ౧౩॥

చిత్తైకతా నత్వ భవామనస్క సుఖం యదాత్మాను భవం
వదంతి । తన్మోహ్నభవా న్నాపిచ నాద బిందు కళాది లక్ష్యాణి తనా
స్థితాని॥ ౧౪॥

విష్ణుశివా ద్యాకృతయః ప్రకృతివికారా స్తథా పరిచ్ఛిన్నాః।
అప్రాకృతస్తు పూర్ణ స్త్వం తాఇతి కోను మన్యతే ధీరః॥ ౧౫॥

ప్రపంచ లింగాను మితోహి సమ్య గుపాసితస్స్యాః పరికీర్త్య
మానః । అనన్య సాధారణ నామధేయై స్సర్వేశ్వరాద్యైరితి నిశ్చ
యోమే॥ ౧౬॥

—(*)అనిశ్చితజీవస్వరూపము.(*)—

నోజానే కిము తత్వ మధ్యగమనః ప్రాణాత్మకోవా భవేత్।
కిన్వంతః కరణాత్మకః కిము భవే త్తత్రైను బింబాత్మకః। కింబ్రహ్మై
వ భవే దథాత్ర తదవ చ్ఛిన్న స్తదంత గ్గతః । యత్కించిత్సము
దాయఏవ కిమహం శబ్దాభిధేయః ప్రభో॥ ౧౭॥

—(*) పరిపూర్ణమనోనిశ్చయము. (*)—

స్యాద్వాదేవ యథాకథం దృఢధియా కర్తార మజ్ఞాసిషం।

త్వామత్ర త్యసుఖాయవా యదిపరం సౌఖ్యం తదర్థాయవా। కార్యం బుద్ధిమతాం త్వదీయభజనం నైవాస్త్యుపా యాంతరం। తస్మాత్త్వాం ప్రభజామి సత్తమ జగన్నాథాదిమస్తోత్రతః॥ ౧౮॥

—(❀) { భగవద్గుణ క్రియా ప్రతిపాదక సర్వే శ్వరాది నామ స్తోత్ర శ్లోకములు. } (❀)—

సర్వేశ్వర స్సర్వసాక్షీ సర్వజ్ఞ స్సర్వతోముఖః । సర్వాంతర స్సర్వజయీ సర్వాధారశ్చ సర్వదృక్॥ ౧॥

సర్వశక్తి స్వరూపశ్చ సర్వానంద స్వరూపకః । సర్వేంద్రియ ప్రేరకశ్చ సర్వయోగ వినిశ్చితః॥ ౨॥

సర్వేంద్రియగుణాభాస స్సర్వేంద్రియ వివర్జితః। సర్వాసు నిలయ స్సర్వ భర్తా సర్వాఘ నాశనః ॥ ౩॥

సర్వవ్యాపీ సర్వదీన శరణ్య స్సర్వసమ్మతః । సర్వభోక్తా సర్వసమ స్సర్వకర్మఫలప్రదః ॥ ౪॥

సర్వయజ్ఞాధిప శ్చైవ సర్వకారణ కారణం । సర్వదేవాధిప స్సర్వ ప్రేరక స్సర్వకార్య కృత్ ॥ ౫॥

సర్వభూతాధి వాసశ్చ సర్వలక్షణలక్షితః । సర్వతీర్థాత్మక స్సర్వ కామద స్సర్వపాలకః ॥ ౬॥

సర్వాభిసంధిఫలద స్సర్వరోగభిషగ్వరః। సర్వ తేజ స్స్వరూపశ్చ సర్వలీలా వినోదకృత్ ॥ ౭॥

సర్వకాల స్వరూపశ్చ సర్వభూతి స్వరూపకః । సర్వస్వభావ రూపశ్చ సర్వధర్మ స్వరూపకః ॥ ౮॥

సర్వజీవాంతరాత్మాచ సర్వోపద్రవ నాశనః । సర్వాది స్సర్వ విత్ సర్వ దర్శీ సర్వసహోపిచ ॥ ౯॥

సర్వాత్మా సర్వతశ్చక్షు స్సర్వ ప్రహరణాయుధః । సర్వభూ
తాత్మ భూతాత్మా సర్వవాగీశ్వరేశ్వరః॥ ౧౦॥

సర్వవేదస్తుత స్సర్వ స్సర్వశస్త్ర భృతాం వరః । సర్వదేవమ
యు స్సర్వ గ్రహరూపశ్చ శాశ్వతః॥ ౧౧॥

ఏవం లక్షణ సంయుక్తో భగవాన్ భక్తవత్సలః। వాసుదేవో
జగన్నాథః పాతుసర్వత్ర సర్వదా॥ ౧౨॥

సర్వేశ్వర స్తోత్రము.

సంపూర్ణము.

శ్రీ కృష్ణ.

—(*) జగన్నాథస్తోత్రము. (*)—

౧, జగన్నాథో జగత్కర్తా జగద్రూపో జగద్గురుః।
భూతకృద్భూత భృద్విష్ణు ర్భూతభవ్య భవత్ప్రభుః॥

౨, నిరాకారో నిర్వికారో నియంతాచ నిరాలయః।
అక్షర శ్శిక్షక స్సాక్షీ ప్రధాన పురుషేశ్వరః॥

౩, శంభు స్స్వయంభూః పూతాత్మా భూతాది శ్శుచిరీశ్వరః।
అగ్రాహ్య శ్శాశ్వతో భర్తా నిత్యః పరమ మంగళం॥

౪, ప్రాణద శ్చాప్రమేయశ్చ పవిత్ర శ్శరణం కవిః।
కృతజ్ఞోఽ నాదినిధన స్సమాత్మాఽజః ప్రజాభవః॥

౫, విశ్వయోని రమేయాత్మా లోకాధ్యక్ష స్సమోఽచ్యుతః।
ఊర్జితోఽతీంద్రియశ్శాస్తా ధర్మాధ్యక్షో జనార్దనః॥

౬, అమోఘ శ్చామృతో నేతా మహాత్మాసౌహా మహాబలః।
మహాబుద్ధి ర్మహావీర్యో మహాశక్తి ర్మహాద్యుతిః॥

౭, అనిర్దేశ్య వపుర్ధ్యేయో మహామాయ స్సతాంగతిః।
సుప్రసాదః ప్రసన్నాత్మా గురురావర్తనో విభుః॥

౮, ప్రజాపతి రసంఖ్యేయో దమనో విశ్వకృద్ధ్రువః।
సిద్ధార్థ స్సిద్ధ సంకల్ప స్సిద్ధిదో వర్ధనోఽర్చితః॥

౯, వివిక్తో జగత స్సేతు స్సత్యధర్మ పరాక్రమః।
ఇష్టోఽ ప్రమత్తో వరదః ప్రఖ్యాతః పావనోఽతులః॥

౧౦, అశోక స్తారణ స్తుష్టః కరణం కారణం సుహృత్।
మహా విభూతి ర్విశ్వేశ స్సుఖదో హేతురున్నతః॥

౧౧, హరిరవ్యయు బీజంచ ధమోఽవ్యాప్తః పురాతనః।
ఆదిదేవో మహాదేవో దేవేశః పరమేశ్వరః॥

౧౨, దేవోఽనుకూలః ప్రచ్ఛన్నో విముక్తాత్మా కృతాంతకృత్।
ఆనందీ పరమశ్శాంత స్స్వవశో భగవానభూః॥

౧౩, అవిజ్ఞాతో జ్ఞానగమ్యో నిర్వాణంచ పరాయణం।
స్వాభావ్య స్సత్య సంకల్పో జితక్రోధ స్థిరో హరః॥

౧౪, గుహ్యో గభీరో గహన శ్శ్రీకర శ్శాంతి దాయకః।
అనంతాత్మా విశుద్ధాత్మా క్షేమ కృచ్ఛిన్న సంశయః॥

౧౫, లోకత్రయా శ్రయః పూర్ణ స్సత్తా స్తవ్య స్తవప్రియః।
సర్వవ్యాపీ త్రిలోకేశో విశ్వమూర్తి రమూర్తిమాన్॥

౧౬, భూతావాసో దృఢోఽనంతో దుర్లభో భక్తవత్సలః।
లోకనాథో లోకబంధు రవ్యక్త శ్శోకనాశనః॥

౧౭, అదృశ్యః పావనోఽచింత్య శ్శ్రితవ్యో భయనాశనః।
లోకస్వామీ దమయితా మాన్యఊర్జిత శాసనః॥

౧౮, ఉత్తారణోఽనాదిరేకో లోకాధిష్ఠాన మవ్యయః।
అంతర్యామీ స్వస్తిదశ్చ సచ్చిదానంద విగ్రహః॥

౧౯, అసహాయో దుష్కృతిహా పుణ్య శ్రవణ కీర్తనః।
పరాత్పరం పరంబ్రహ్మ రక్షణః కరుణానిధిః॥

౨౦, భవరోగ భిషక్పాప నాశనః ప్రాణ జీవనః।
శరణ్య త్రాణ నిరత స్స్మృతసర్వాఘ నాశనః॥

౨౧, అజిత స్తత్త్వవిద్భర్గో భీమో విశ్వంభరో మృడః।
ఈశో ధాతా సత్యసంధః పురుషోత్తమ ఆత్మభూః॥

౨౨, మృత్యుంజయో విరాడుగ్రో మంతవ్యో నిస్సమాధికః।
మహేశ్వరో మహాకర్మా మహనీయో మహాయశాః॥

౨౩, భూతాత్మా పరమాత్మాచ ముక్తానాం పరమాగతిః।
వంద్యో భక్త ప్రియోదీన శరణ్య శ్శంకర శ్శివః॥
౨౪, ఏవంవిధ స్సర్వ జగన్నాథో మే పరమాగతిః।
సర్వాన్ దోషాన్ సముత్సార్య సదాసర్వత్ర పాతుమాం॥

—॥ చరమశ్లోకము. ॥—

జగన్నాథ హృషీకేశ సర్వకారణ కారణ । శ్రీకృష్ణాయ నమస్తుభ్యం భుక్తిముక్తిప్రదాయినే॥

—॥ ఉపోద్ఘాతస్తోత్ర శ్లోకములకు భావము. ॥—

శ్లో ॥ వృష్టిం అను మంగళశ్లోకమునకు భావము.

చరాచర భూతములయొక్క సమస్త శరీరములకు సాక్షాత్తుగాను పరంపరగాను పోషణకరమయిన వర్షమును నాయా దేశములలో తదనుకూల కాలములలో నెంతెంత మాత్రము ఎవడుకురిపించుచున్నాడో ఆకురిపించుటలో జీవులకు శ్రమ కలుగకుండా బిందువులుగా గురిపించు చున్నాడో నేను మాతృగర్భములో నుండునవుడు ఎవడు రక్షించినాడో జన్మించక ముందే యాహారార్థముగా నా తల్లికుచములందు పాలు ఉంచి యనంతరము నన్నెవడు పుట్టించినాడో భోజనము చేసిన పదార్థములను జీర్ణింపజేసి రసమును ఇంద్రియత్వఙ్మాంసాస్థి నఖ దంత కేశశ్మశ్రువులు మొదలయిన వానికి నెవడు అన్యోన్యవిధ రసముల బంచిపెట్టుచున్నాడో జగత్తుకు నెవడు కర్తగానున్నాడో అనగా సమస్త ప్రపంచ పదార్థములను జేయుడము వాట్లకు దత్తత్స్వభావములను గలుగజేయుడము.

ఇందుకు వివరము, సూర్యచంద్ర భూగ్రహాది నక్షత్రములు క్రింద మీద నేసంబంధము లేక నిరాధారముగా నిల్చి తమతమ నియత గతులు తప్పకుండా సంచరించుటయును సముద్రము నిర్హేతుకము

గా బోకెక్కుటయును మేరమీరక యుండుటయును వాయువు వీచడము ఋతుధర్మములు జరగడము వానియందు ఓషధులు పుష్పించి ఫలించడము క్షామ డామరములు కలుగడము ఈలాటి యచింత్యకార్యములు గల ప్రపంచమున కెవడు కర్తగాను, నియామకుడుగాను, నున్నాడో వానికి నమస్కారము.

ఇందుకు, విష్ణుపురాణములో, ౧ అం ౧౯ అ ౭౯ శ్లో॥ నమస్తస్మై నమస్తస్మై నమస్తస్మై మహాత్మనే। నామరూపం నయస్యాస్తి యోస్తిత్వే నోప లభ్యతే ॥ అనియున్నది. అనగా, ఎవనికి నామరూపములు లేవో, ఎవడు ఉన్నాడని మాత్రము తెలియబడునో అట్టి మహాత్మునికి ముమ్మారు నమస్కారము. అనిభావము.

ఏలననగా, భగవంతునికి గుర్తుకొరకు పేరుపెట్టుటకు తలిదండ్రులు లేరు గనుక నున్ను పరిపూర్ణుడు అనిదేశ్యుడు నగుటచేతనున్ను ఆయనచేయు జగత్కార్యలింగాను మానముల చేతనే, ఆయనను నిర్ణయించు కొనవలసినది. ఇట్లని బ్రహ్మసూత్రములలో గూడా మొదటి సూత్రము, "అథాతోబ్రహ్మజిజ్ఞాసా" అని యారంభించి రెండవ సూత్రములో, "జన్మాద్యస్యయతః" అని బ్రహ్మమును నిర్దేశించి నాడు అందుకు భాష్యాదులలో, "జగజ్జన్మాదికారణత్వాత్" అని వ్రాసియున్నాడు. ఈవ్యాసులవారే విష్ణుసహస్రనామ ప్రారంభములో ॥ శ్లో ॥ యత స్సర్వాణి భూతాని భవంత్యాదియుగాగమే। యస్మింశ్చ ప్రళయం యాంతి పునరేవ యుగక్షయే॥ తస్యలోక ప్రధానస్య జగన్నాథస్య భూపతే। విష్ణోర్నామ సహస్రంమే శృణుపాప భయాపహం. అనియును జెప్పియున్నాడు.

అనగా, ధర్మరాజా సృష్టికాలమందు ఎవని వలన సమస్త

భూతంబులును బుట్టుచున్నవో, ప్రళయకాలంబున నెవని యందు. లయించు చున్నవో, అట్టిలోక ప్రధానుండును జగన్నాథుండును నగు విష్ణుని నామసహస్రంబు పాపంబులం బోగొట్టునది. దానిం జెప్పెద వినుము. అనిభావము.

గీతలలో విభూతి విస్తర యోగాధ్యాయమునందు, ఈ శ్లో॥ అహం సర్వస్య ప్రభవో మత్తస్సర్వం ప్రవర్తతే। ఇతిమత్వాభజంతే మాం బుధాభావ సమన్వితాః ॥ అనియున్నది అనగా నేను సమస్తము నకును ఉత్పత్తికారణమయిన వాడను నావలన సమస్తము ప్రవర్తించు చున్నది. అని పండితులు తలచి భజించు చున్నారని యున్నది కాబట్టి పురుషప్రయత్న సాపేక్షములు గానివియు దేవుడు సాక్షాత్తుగాగాని లేక యాయావస్తువులను వానియందు దత్తత్స్వభావములను గలుగ జేసి వానిని నియమించి చేయించు కార్యములుగా గాని యందు యీపంచానుమానములు మొదలయిన వాట్లచేత జగన్నాథుడైన వానిని నిశ్చయించి వానికి నమస్కారము చేయుచున్నా నని భావము.

—(*) క్షమాపణ. (*)—

—* ఈ, శ్లో॥ పితాసి యను దానికి భావము. *—

ఇది, భగవద్గీతల లోనిది పైశ్లోకములో చెప్పిన ప్రసిద్ధములైన పంచానుమానముల చేత జగత్తుకు కర్తయగుట వలన చరాచర లోకమునకు దండ్రివైతివి అందరికంటె గొప్పవాడ వగుట చేత నీవే పూజనీయుడవు నీకుసమానుడే లేనప్పుడు నీకంటెనధికుడైన దేవుడును లేడు సమస్త లోకములలో నప్రతిహతమైన ప్రభావము గల వాడని భావము.

౩, శ్లో॥ తస్మాత్ ప్రణమ్య అనుదానికి.

ఇది, గీతలలోనిది అందువల్ల నాశరీరమును సాష్టాంగముగా వేసి నమస్కరించి నియామకుడవైనట్టియు స్తోత్రార్హుడ వైనట్టియు నిన్ను ప్రసన్నునిగా జేసికొను చున్నాను, ఓస్వామీ కుమారుని యపరాధములను దండ్రివలెనున్ను జెలికాని యపరాధములను స్నేహితుని వలెనున్ను ప్రియురాలి యపరాధములను ప్రియుని వలె నున్ను సహింప దగుదువు అనిభావము.

అయితే దేహము బడవేసి నమస్కరించుట వలన దిఙ్నిర్ణయము గలిగి దేవునికి బరిచ్ఛిన్నత గలుగ లేదా యని యందురు; మహమ్మదీయానుల వలె పశ్చిమ దిక్కును నిర్ణయింప లేదు గనుక పరిపూర్ణుడైన వానికి నేదిక్కున నయినా తన విధేయతను దెలుపుటకు దండము పెట్టుట. ఇందువల్ల దేవునికి పరిచ్ఛిన్నత యేర్పడదు.

౪, శ్లో॥ ఇంద్రియార్థ ప్రవృత్తానా మనుదానికి.

మేము ఇంద్రియార్థములందే ప్రవర్తించుచు నపరాధక్షమాపణోపాయములు చేయకనే యపరాధములను క్షమింపుమని కోరుట యను మాతప్పు మన్నించ వలయును అనిభావము.

తత్వప్రశ్నరూపకప్రార్థన.

౫, శ్లో॥ హేవిశ్వేశ్వరయనుదానికి.

సమస్త ప్రపంచమునకు ప్రభువైనవాడా నీవెప్పుడును గుణములతో గూడుకొని యుండువాడవా లేక యేగుణములు లేనివాడవా లేక కాలవిశేషము నందు గుణములతో గూడుకొను చున్నావా లేక విభువైన నీస్వరూపమందు కొంత ప్రదేశమందు గుణయుక్తుడ వవుదువా యీచిదచిత్ప్రపంచము నీపరిణామమా లేక ఈప్రపంచమునకు

నీవు నిమిత్త కారణమా అనగా చిదచిత్తులు వేరువేరుగా నుండి వానిని ప్రపంచాకృతిగా జేయువాడవా యనుట. లేక నైంద్రజాలికుని వలెనే యీప్రపంచమును భ్రమముగా గల్పించు వాడవా యని భావము.

౬, శ్లో॥ కిం సత్యం అనుదానికి.

ఓ యీశ్వరుడా యీజగత్తు సత్యమా లేక మిథ్యయా చిదచిత్తులకు జన్మనాశములు కలవా లేవా లేక చిదచిత్తులలో నొకదానికి మాత్రమే జన్మనాశములు కలుగునా అట్లైన యెడల నాజన్మనాశములు చిత్తుకు గలుగునా యచిత్తుకు గలుగునా యని యీప్రకారము పండితు లయినను మనస్సున బుట్టెడు వికల్పముల చేతను జంచలులై కడపట మూగతనమును జెందిరి గదా యనగా నేమియును జెప్ప జాలరైరనుట.

౭, శ్లో॥ సాలోక్యాది యనుదానికి.

మోక్ష మను నది నీయొక్క సాలోక్య సామీప్య సారూప్యములా లేక నీలోగలిసిపోవుటా లేక తనజీవ స్వరూపమును నాశముచేసుకొనుటా మోక్షసాధనోపాయము దహర విద్యాద్యుపాసనలా లేక తత్వజ్ఞానమా లేక బ్రహ్మాద్వితీయ జ్ఞానమా మోక్ష సాధనమునకు బ్రయత్నించు జీవుడను వాడెవడు వానికి నుత్పత్తి నాశములు కలవా లేవా లేవని శాస్త్రములలో జెప్పుటయేగాని శిశువుమృతిబొందితే ఔర్ధ్వదైహిక క్రియలు పనిలేదని అందులోనే చెప్పి యుండుట వలన జీవుడు అప్పుడే పుట్టి అప్పుడే నశించుట వలన పుణ్యపాపహేతుక కర్మములు వాడు చేయనందున లోకాంతరము జన్మాంతరము వానికి లేదని యీక్రియలు చేయ బనిలేదని చెప్పినట్లు భావమగుచున్నది. అట్లు లేకజీవుడు ఉత్పత్తినాశములులేనివాడయ్యేనేని అనాది

కృత కర్మదోషములు పోయి ఊర్ధ్వలోకము కలుగుటకు శిశువు మృతి బొందితేనే యూర్ధ్వ దైహిక క్రియలు ఏల చేయగూడదు.

మరియును, యాజ్ఞవల్క్యస్మృతిలో ప్రాయశ్చిత్తకాండము లో జీవోత్పత్తి ప్రకరణములో జీవులకు నుత్పత్తి గలదని వ్రాసియు న్నారు. బృహదారణ్యకము చతుర్థాధ్యాయములో నీప్రకారము జీవోత్పత్తి చెప్పబడియున్నది. మరికొందఱు జీవులకు నుత్పత్తి గాని మోక్షానంతర మందు తిరుగా జన్మముగాని జీవులకు గలుగ వలసి యున్నది. అట్లు లేనియెడల కాలమున కంతము లేనందున కల్పము నకు జీవుడొకడు ముక్తుడైనా జీవులందఱు ముక్తులై సర్వముక్తి ప్రసంగము వచ్చును ఆపక్షములో ప్రపంచమే లేకపోవలసివచ్చును. అప్పుడు బ్రహ్మమునకు కార్యము లేకపోవును. అనిచెప్పెదరు ఈలాటి భాగములు మనస్సాక్షికి రాజాలవు.

మరియు, జీవుడను వాడు దేహమా ప్రాణమా అంతఃకర ణమా అంతఃకరణ ప్రతిబింబమా లేక అంతః కరణావచ్ఛిన్న చైత న్యమా లేక వీనిలోజేరిన కొన్ని సమష్టియా లేక వీనికంటె విలక్ష ణుడా వాడు నీకంటె భిన్నుడా నీవేనా లేక నీయంశమా యని భావము.

౮, శ్లో ॥ జీవాఖ్యస్యయనుద్దానికి.

జీవుడను వానికి గర్తృత్వము గలదా లేదా కలిగియున్న ప క్షమందు జీవుని స్వేచ్ఛాధీనమా లేక నీప్రేరణ వల్ల జేయుచున్నా డా కొన్నికార్యము అట్లును గొన్ని యిట్లును జేయుచున్నాడను నెడల నేయే కార్యములు చేయుటకు స్వాతంత్ర్యము ఏయే కార్యములు చేయుటకు పారతంత్ర్యము పరతంత్రుడుగా జేయు కార్యములు అనాది కర్మవశముగా నంతర్యామియైన నీప్రేరణవల్లగదా చేయు చున్నాడు.

—(*) కర్మము యొక్క యనాదిత్వ మెట్టిది. (*)—

కర్మముయొక్క యనాదిత్వ మెట్టిది యనగాబూర్వ పూర్వ జన్మకృత కర్మానుసారముగా నుత్తరోత్తర జన్మంబుల యందుఫలములను దేవుడైన నీవుయిచ్చు చున్నాడవనియు నిందు వలన నీకు వైషమ్యాదులు లేవని సాధించుటకు గదా జన్మాంతరము నంగీకరించు చున్నారు. ఆదిసృష్టియందు జీవులకు బూర్వ జన్మార్జిత కర్మనులేనందున నరమృగ పక్షివృక్షపాషాణాది నీచోచ్చ జన్మములకు అనురూప్యమైున కర్మమెక్కడిది. ప్రపంచసృష్టికి ఆదిలేదు. ప్రవాహతో నిత్యత్వము. అని చెప్పితే అదయుక్తి లేని మాటగా నున్నది.

మఱియు, దేవుడు సృజించి నట్లు కాకపోవలసివచ్చును. ఆయాభూతముల సృష్టికి ముందు వెనుక నుండు కాలములను బట్టి ఆద్యంతములు ఏర్పడవలసే యున్నది కాబట్టి ఆయాజీవుని యాది సృష్టికి పూర్వకర్మ మెక్కడిది.

మరియు బూర్వజన్మకర్మస్మృతి లేని వానికి నిప్పుడు ఫలము నిచ్చుట, కర్తయొక్కడును ఫలభోక్త మరియొక్కడునుగా నేర్పడును గనుక న్యాయ విరోధమగును గాబట్టి కర్మము యొక్క యనాదిత్వ మెట్టిది యని భావము.

౭, శ్లో॥ తత్కార్యేషుచ అనుదానికి.

—(*) ధర్మాధర్మస్వరూపమెట్టిది. (*)—

కర్మము వల్ల గలుగు పుణ్య పాపముల నిచ్చు ధర్మాధర్మస్వరూప కర్మము లెట్టివి. అనగా గొన్ని దేశములలోమాతులకన్యను వివాహమాడుచున్నారు కొన్నిమతముల వారు పినతల్లి పినతండ్రి కొమార్తెలను వివాహము చేసి కొనుచున్నారు బ్రాహ్మణులు పూర్వము మాంసాదులు దినుచుండిరి. "సత్యాన్నాస్తిపరోధర్మః" అని

చెప్పుచున్నారు. వృత్తి ప్రాణనాశాదులందు అనృతమాడుట కొన్ని సమయములలో ధర్మ మనుచున్నారు. "అహింసాపరమోధర్మః" అనిచెప్పుచున్నారు యజ్ఞాదులందు పశుహింస చేయవచ్చునని చెప్పు చున్నారు. ఇట్లు దేశభేదముల చేతను కాలభేదముల చేతను మతభేద ములచేతను ధర్మాధర్మములు శౌచ రూపాచారములు వ్రతాదులు ఈమొదలయినవి యనేకములు వారువారునూ అవే సద్ధర్మము లని భిన్నభిన్నములుగా జేయుట వల్ల నివి పుణ్య జనక కర్మము లనియు నివి పాప జనక కర్మము లనియు నేర్పడలేదు వీనికి ఫలములు స్వ ర్గ నరకములను లోకములున్న వనియు నక్కడ ననుభవించుచున్నా రనియు జన్మాంతరముల లోనే సుఖదుఃఖాది రూపముగా ననుభవిం చు చున్నారనియు గొందరీ జన్మములోనే యనుభవించుచున్నారనియు నానావిధములుగ నాయా మతస్థులు చెప్పుచున్నారు. అవి యెట్లని జీవునికి జన్మాంతరము కలదా లేదా? కొందరు లేదను చున్నారు. యీలాగున వేదశాస్త్రములలో నానావిధములుగా జెప్పబడి యుం డుటచేత నీప్రకారము సంశయములు గలిగి వాదమునందు బరస్పర- తర్క ప్రతిరోధము వల్ల పండితులుగూడా తత్వములు ఏకరీతిగ నిర్ణ యింప జాలక యున్నారనిభావము.

ఇందువల్లనే తమకుతమకు దోచినట్లు భావకల్పనలు చేసి యనేక మతములు గల్పించి యున్నారు. ఇందుకు॥ (గీ) మర్మమెరుగ లేక మతములు గల్పించి । యుర్విదుఃఖు లగుదు రొకరి కొకరు। గా జుయింటకుక్క కళవళ పడురీతి । విశ్వదాభి రామ వినుర వేమ ॥
శైవ వైష్ణవాది సకల మతంబుల । దేవు డొక్కడనుచు దెలియలేరు। తమకు భేదమైతె తత్వంబు భేదమా । విశ్వదాభిరామ వినుర వేమ॥
అని చెప్పబడియున్నది యిందువల్ల అందొక్కటియు గొన్ని కొన్ని

భాగముల యందు యాక్తికముగా నుండ లేదు. అట్టియుక్తికి రాని సంగతులను మనకు దెలియనివియును సంకేత సిద్ధములయిన పంచీకరణాది తత్వాంశములున్నూ మనస్సాక్షికి రానందున ప్రయోజనము లేదని వ్రాయలేదు ఏట్లనగా నైయాయికులు వైశేషికులు ప్రపంచ సృష్టికి ఆకాశభూతము గాకనాలుగే తత్వములని చెప్పియున్నారు. మరియు ఛాందోగ్యోపనిషత్తులో పృథివ్యప్తేజస్సులను నిమ్మూడింటికే త్రివృత్కరణము చెప్పబడియున్నది. ఇందువల్ల నొక నిర్ణయముగా లేదు గనుక వ్రాయలేదు.

౧౦, శ్లో॥ తస్మాన్న అనుదానికి.

—(*) మనస్సాక్షి గోచరము. (*)—

ముందు జెప్పిన ప్రకార మెవ్వరికిని నిర్ణయింప నలవి కాకుండుట వలన నేను మాత్రము నీతత్వమును నెరుంగ నెట్లు సమర్థుండనగుదును అయినను అనుమాన ప్రమాణముల చేత నామనస్సాక్షికి ముందు జెప్పంబడు నీయర్థము స్ఫురించు చున్న దని భావము. మెద్దియనగా.

౧౧, శ్లో॥ కార్యత్వతః అనుదానికి.

లోకమునందుఘటాది కార్యములుకులాలాది కర్త్రపేక్షముగానే గలుగుచున్నది గావునకార్యభూతమైన యీచేతనా చేతనాత్మకప్రపంచము పరమ కర్త లేక గలుగ జాలదు మరియును నేఫలము నుద్దేశించి పురుషుడు ప్రయత్నించు చున్నాడో దానికంటె భిన్నముగానున్నా కార్యము గలుగుట చూచుచున్నాము గావున నమ్యోపాప్రాణుల యదృష్టానుసారముగా ఫలముల నిచ్చువాడొక డుండవలయునని యంగీకరింప వలసి యున్నదని భావము.

అదృష్ట మనగా ప్రాణి, దేవుని వలన పొందే శుభాశుభ ఫలములకు హేతువు కనుపడనిది.

౧౩, శ్లో॥ ఏవం అనుదానికి.

—(✽) శరణాగతి. (✽)—

ఈప్రకారముగా ననుమాన ప్రమాణముల చేత ప్రపంచమునకు గర్తవును ఫలదాతవు నైన నీవాక డున్నాడవని తెలిసికొని సర్వప్రకారములచే నిన్ను శరణు పొందితి. శరణాగతి అనగా నీవు గలుగజేసిన లౌకిక దృష్టహేతుక ఫలములయందు మాత్రము ఇతర ప్రయత్నములు చేయుదును గాని యదృష్టహేతుక ఫలములయందు సర్వఫలప్రదాత నీవే గనుక సర్వవిషయముల సిద్ధికి నీవే గతియనినమ్మి నిన్నే ప్రార్థించెదను నమ్మడము ఎట్లనగా శునకము స్వామిని అనుసరించి నట్లును స్తనంధయుడైన శిశువు తల్లిని విడువ నట్లును ఎంత శ్రమపరచినా పతివ్రత భర్తను విడనాడనట్లును నిన్నేనమ్మితి ననుట యిట్లని భావము, నిన్నేయనుటకు గీతలలో ॥ శ్లో ॥ అనన్యాశ్చింతయంతో మాం యేజనాః పర్యుపాసతే । తేషాం నిత్యాభియుక్తానాం యోగక్షేమం వహామ్యహం ॥ అన్యచింత లేక నన్ను జింతించువాని యోగక్షేమమును నేను వహించు చున్నానని దేవునిచేఁ జెప్పంబడియున్నది. యోగమనగా నికి శుభములను గూర్చుట క్షేమమనగా నిదివరకు గలుగ జేసిన శుభములను రక్షించుట ఇందు వల్ల ననన్యగతికముగా నిన్నేనమ్మితి ననుట. ఇందుకు ప్రాచీన ॥ శ్లో ॥ అరిర్మిత్రం విషం పథ్యం అధర్మో ధర్మతాం వ్రజేత్ । అనుకూలే జగన్నాథే విపరీతే విపర్యయః ॥ అనియున్నది. అనగా, జగన్నాథు డనుకూలుడైనయెడల, శత్రువు మిత్రుండగును, విషంబును పథ్యంబగును, అధర్మము ధర్మంబగును, అతడు విపరీతుడైనచో, నివి యన్నియు

విపరీతము లగును, అనిభావము. కాబట్టి సర్వమునకు జగన్నాథుడైన నీవేగతియనుట.

౧౩, శ్లో॥ చిజ్జడ యను దానికి.

—(*) ఉపాసన క్రమము. (*)—

అనుభూత విషయములైన చేతనాచేతనములకంటె నీవు విలక్షణుడవై అంతట వ్యాపించి సర్వ శక్తి స్వరూపుడవై యున్నావు ఇట్టి నీస్వరూపమును యథార్థముగా దెలిసికొని యుపాసించుటకు నెవడు శక్తుడు అని భావము.

౧౪, శ్లో॥ చిత్తైకతానత్వ యనుదానికి.

—(*) బ్రహ్మేతరానుభూత విషయోపాసనలు.(*)—

లోకమునకొందరు చిత్తైకాగ్ర్యము వల్ల గలుగు నమనస్కసుఖము బ్రహ్మ సాక్షాత్కారమని చెప్పుచున్నారు మనస్సుయొక్క ఏకాగ్రత వలన బుట్టినది గావున నాసుఖము నీవు కాజాలవు శ్వాస నిరోధాది హఠయోగ లయయోగ మంత్రయోగ లంబికాయోగాదులు చిత్త శుద్ధ్యాది పూర్వకముగా మనస్సుకు ఏకాగ్రత్వ జన్య సుఖ సంపాదకములు గాన నవి నీవుకావు మరి కొందరు ముద్రాకరణాదుల వలన కనుపించెడు నాదబిందు కళలు మొదలగు లక్ష్యములు నీవని చెప్పెదరు ఎట్లనగా ॥ శ్లో ॥ వేద శాస్త్ర పురాణాని సామాన్యగణికా ఇవ । ఏకైవ శాంభవీముద్రాగుప్తా కుల వధూరివ॥ అని చెప్పు చున్నారు॥ అనగా, వేద శాస్త్ర పురాణములు వేశ్యల వంటివి శాంభవీముద్ర యొక్కటి మాత్రము జాగ్రత్తతో రక్షింపబడిన కులస్త్రీ వంటిది. అనిభావము ఇవి ఇంద్రియ సన్నికర్షముల వలన శరీరమునందు బుట్టిన యానాదాది లక్ష్యములు నీవని యెట్లు జెప్ప వచ్చును ఇందుకు తత్వసింధువులో పద్యం ॥ (చ) అమరిన

యేకతత్వమని యజ్ఞులకు న్వాలయించి దేహము । ధ్యేయమునను సాక్షా లక్ష్యము పదంపడి చూపుదు రేమెరుంగకీ । క్రమమున మూర్ఖులై పిదప ఖండవివేకులు గాన వారినే । మములు గ్రహింపగా దగదు మాన్యవివేకులకుఁ గుణోత్తమా ॥ అని యున్నది మరియును. విష్ణు పురాణములో ॥ శ్లో ॥ సర్వే బ్రహ్మ వదిష్యంతి సంప్రాప్తేతు కలౌ యుగే । నానుతిష్ఠంతి మైత్రేయ శిశ్నోదర పరాయణాః ॥ అని యున్నది అనగా కలియుగము రాగానే యందరును బ్రహ్మవాదము సేయుదురు. అయితే వారందఱును శిశ్నోదర పరాయణులై దాని ననుష్ఠింపరు అనిభావము గనుక యేదో వకవిధముగా నందరు బ్రహ్మ స్వరూపమును జెప్పుచున్నారు వాటిని నమ్మగూడదు.

మరియును అక్షి పురుషవిద్య మధువిద్య వైశ్వానరవిద్య శాండిల్యవిద్య ఉపకోసలవిద్య అంతరాదిత్య విద్య దహరవిద్య యీమొదలయినవి నీకార్య కోటిలో జేరిన వాని విషయములు గాన నాయుపాస్యములు నీవెట్లగుదువు.

అయితే ఇట్టి వివిధోపాసనలున్నా నీయందు గల విశ్వాస సూచకము లయిన యాలంబనము లగుట వలన గొంతవట్టుకు వారల యందు నీదయ గలుగ వచ్చును అమనస్కానంద విషయమై శుక్ల యజస్సు వాజసనేయ బ్రాహ్మణములో ఆనందమే మనస్సని చెప్పబడి పిమ్మట మనస్సే బ్రహ్మమని చెప్పబడి యున్నది మనస్సు బ్రహ్మమెట్లగును మాండూక్యోపనిషత్తుకు గౌడ పాదాచార్యులవారు చేసిన కారికలలో చిత్తైకాగ్ర్య జన్యానందము బ్రహ్మము కాదనియు జ్ఞానముచేతనే బ్రహ్మము ననుసరించ వలయు ననియు జెప్పబడి యున్నది ఇందుకు ప్రాచీనపద్యము॥ (ఉ) కొందరు మంత్ర తత్పరులు కొందరు ధ్యానమున న్విమోహితుల్ । కొందఱిలఁ హఠాభ్యసన గోష్ఠిగృశిం

తుహ తకఁణా కకఁణాశ్శుల్ । కొందరు వేద పాఠకులు కొందరు చిక్క్రుదు రాగమంబులకఁ ।గొందరు తారకంబు మదిగూర్చుచునుందురు భ్రాంతు లందరుకఁ ॥ ఇందువలన నాద బిందుకళలు అక్షి పురుషాది విద్యలు బ్రహ్మమని యాలంబనసౌకర్యార్థఁణముగా గల్పించినట్లు షడ్విధ సమాధులవలన గలిగే చిత్తైకాగ్ర్య జన్య నిర్వికల్పానందము బ్రహ్మమని యుపాసనార్థఁణముగ జెప్పబడినట్టుతోచుచున్నది చిత్తైకాగ్రత్వము వలన గలుగు నానందము బ్రహ్మమైనట్లైతే సుషుప్తి ప్రారంభానందమున్నూ స్ఖలనానందమున్నూ మాదక వస్తు సేవానందమున్నూ బ్రహ్మము కావలసి వచ్చును.

అయితే అమనస్కానందము నిర్విషయానందము అని చెప్పుచున్నారు. మాదక వస్తు సేవానందము సుషుప్తి ప్రారంభానందము విషయమును నిమిత్తీకరించి యింద్రియ ద్వారా మనస్సుకు ఆనందము గలుగ జేయునది కాదు సాక్షాత్తుగా మనస్సుకు ఆనందము గలిగేదేను ఇదేరీతిగ చిత్తైకాగ్రత సమాధి వలన మనస్సుకు సాక్షాత్తుగా ఆనందము గలిగే దేను కొందరు ఈలాటి భ్రాంతి చేతమాదక వస్తువులను వాటి సేవనము వలన గలిగే ఆనందమును బట్టి యుదాసీమతస్థులు మొదలయిన యద్వైత మతస్థ బయిరాగులు బంగి ఆకు కల్లిని జ్ఞాన పత్రి యనియు నిమ్మాకఁణ, రామానందీ, హాతీరాంజీ హాకాడా, మొదలయిన సంప్రదాయస్థులగు ద్వైతమతస్థ బయిరాగులు బంగిఆకు నూరిన రసమును రామ రసమనియు కొందరు వైష్ణవ శాక్త భైరవ క్షపణక కాపాలిక కాలాముఖాది మతస్థులు మద్యమును సమస్తము పావనము చేయు తీర్థఁణ మనియు ఈలాగున అతిగౌరవముగా జెప్పుచున్నారు. పైన వ్రాసిన హేతువులను బట్టి యేదియున్ను బ్రహ్మము కాదు.

అయితే అమనస్కసమాధి యందు మనోలయము గలిగి బ్రహ్మానందమే శేషించి యుంటున్నదని చెప్పుచున్నారు. అదిఅబద్ధము. ఇందుకు సీతారామాంజనేయములో అమనస్కసమాధివిషయములో ఆకాలమందు ఏవృత్తులు లేక మనస్సునిశ్చలముగా నైన నుంటున్న దని చెప్పబడియున్నది.

మరియును అమనస్క సమాధిస్థునికి ఆసమయములో వాడికి తెలియకుండా ముక్కు వద్ద క్లోరోఫారము ముంచితే మనోలయమయి క్రిందపడుతాడు. అప్పుడు ఆ యానందముండదు గాన నదిమానసికానందమే గాని యమనస్కానంద మనగూడదు.

౧౫, శ్లో॥ విష్ణుశివాద్యాకృతయః అనుదానికి.

మరియు కొందరు విష్ణుశివాది రూపములు నీవనియుపాసించెదరు. ఆరూపములన్నియు శుద్ధసత్వమయము లనిచెప్పినను ఆశుద్ధసత్వమున్ను ప్రకృతి గుణమే గనుక అవియును ప్రకృతివికారములును బరిచ్ఛిన్నములున్నై యున్నవి ప్రకృతికంటె విలక్షణుడవై సర్వత్రపరిపూర్ణుడవై యున్నవిన్ని దో॥ల చెప్పిన విష్ణ్వాది రూపములు గల వానిగా బుద్ధిమంతుడగు వాడెవడు తలచు నని భావము.

౧౬, శ్లో॥ ప్రపంచ లింగయనుదానికి.

గాపున దో॥ల చెప్పినట్లు ప్రపంచలింగానుమానములచేత దెలియబడు నిన్ను అనన్య సాధారణములైన సర్వేశ్వరాది నామముల చేతకీర్తించుటయె చక్కగా నుపాసించినట్లగునని నానిశ్చయముఏల నంటే జగన్నాథ సర్వేశ్వరాది నామములకు అర్థము భగవంతుడే గాబట్టి సాక్షాత్తుగ మతి భగవంతునే చెందుచున్నది. ఇందుకు భాగవతము నందు॥ శ్లో॥ సర్వేషా మప్యఘవతా మిదమేవ సునిష్కృతం । నామవ్యాహరణం విష్ణో ర్యత స్తద్విషయామతిః॥ విష్ణువు

అనగా సర్వవ్యాపకుడయిన భగవంతుడు తన్నామకీర్తనముఆయన యందు మతిగలిగించుచున్నది కాబట్టి భగవన్నామకీర్తనమే పాపముచేసిన వారందరికి మంచిప్రాయశ్చిత్త మనియున్నది. సేశ్వరమతస్థులందరు గజేంద్రస్తోత్రము వలె భగవంతుని నసాధారణ నామములచేతనున్ను ఆయన చేయు కార్యముల బట్టియు దయాది గుణముల బట్టియు స్తుతించు చున్నారు. కాబట్టి యిది యద్వారముగా భగవంతుని జెందు నుపాసన యయ్యెను.* ఇందువల్ల నిది ముఖ్యమైనది. తక్కిన యుపాసనలు సద్వారముగా భగవంతుని జెందునవి గనుకనవి యముఖ్యము లయినవి.

—(*) అద్వార సద్వారోపాసనల వివరము. (*)—

అద్వార సద్వారము లనగా మొదటిది జగన్నాథాద్యసాధారణ నామములతో జేయునది ఎట్లనగా, మనకు, ఆయననామరూపములను దెలియని రిష్యాదేశపు రాజును రిష్యాచక్రవర్తియనుట తోడనే సాక్షాత్తుగా నెట్లు ఆచక్రవర్తియందే యామాటయొక్క అర్థము నిల్చునో అట్లు భగవంతుని స్వరూప మెట్టిదైనను ఈనామముల కర్థము. ఆయనే యగుచున్నాడు. సద్వార మనగా దేహ స్వభావము లయిన చిత్తైకాగ్రతాది జన్యానందము బిందు నాద కళాది లక్ష్యములు అక్షి పురుషాది విద్యలు యివి మొదలైనవియు శివ విష్ణ్వాదులును వారి యర్చాదులును పైన చెప్పిన హేతువుల వల్ల సాక్షాత్తుగ బ్రహ్మము కాజాలవు.

అయితే మందాధి కారులకు అవ్యక్తుడైన భగవంతుని విషయమైన మతినిల్చుట అసాధ్యము ఇందుకు ॥ గీతలలో ॥ శ్లో ॥ అవ్యక్తాహి గతిర్దుఃఖం దేహవద్భి రవాప్యతే అనియున్నది గాన నిందుకు మందాధికారులకు మతినిల్చుటకునివి సాలంబనోపాయములు గానయ్యె

నెట్లనగా ధ్వన్యాత్మక వర్ణములకు. అకారాది క్షకారాంత లిపులు గురుతులైనట్లు సాలంబనోపాయములు. ఇవే సద్వారకములైన యుపాసనలు ఇందుకు అశ్వమేధపర్వములో నుత్తరగీతలయందు॥ శ్లో॥ అగ్నిర్దేవోద్విజాతీనాం మునీనాం హృదిదైవతం । ప్రతిమా స్వల్పబుద్ధీనాం సర్వత్ర సమదర్శినాం ॥ అనగా ద్విజాతులు అగ్నిని దేవతగా దలచి హోమాదులు చేయుచున్నారు.

మననశీలు రయిన మునులు తమహృదయమునందు దేవతయున్నట్లు నిశ్చయించి ధ్యానించుచున్నారు. మందబుద్ధులగువారు ప్రతిమల యందు మాత్రమే దేవతలున్నట్టుగాఁ దలఁచి పూజచేయుచున్నారు. సర్వమునందు నుండునట్టుగా తెలియువారు భగవంతుడు సర్వత్ర పరిపూర్ణుడైయున్నట్టు లుపాసించుచున్నారు. అనిభావము.

అవ్యక్తుడై సర్వత్ర పరిపూర్ణుడైన బ్రహ్మము అసాధారణ నామములచేత నుపాసనీయుడే కాని ఇతర విధములుగా నుపాసనీయుడు కాడు.

అయితే జగత్సృష్ట్యాదులకు ఆయన వల్లనే క్రింది యధికారులు. బ్రహ్మవిష్ణురుద్రేంద్రాదు లుండిరేని వారి నుల్లంఘించుటచే వారికాగ్రహము రాదాయని యంటే ఆదేవతలున్నయెడల వారికాగ్రహము గలుగదు. ఏలనంటే లోకములో రాజుక్రింది యధికారుల వంటి స్వతంత్రులుగా ఆదేవతలుండ జాలరు. పరిచ్ఛిన్న రాజుల వలెనే దేవునికి అజ్ఞానములేదు. సర్వాంతర్యామియు సర్వఫలప్రదాతయు భగవంతుడే గనుక నున్ను ఆ దేవతలయందు భగవద్విభూతులే యుండును గనుక నున్ను వానికిని ప్రేరకుడు భగవంతుడు కాబట్టి వృక్షము మొదల నుదక ముంచినను శాఖాపత్ర పుష్పఫలములకు తృప్తి గలిగినట్టు సర్వేశ్వరు నుపాసించుటచే వారికన్ని సంతోషమే గలుగును

అట్లులేక చెట్టు మొదల నుదకము వేయకనే పత్రపుష్పాదుల మీదనుద కము ఉంచితే పుష్పఫలాదులు తృప్తిపొంది వృద్ధికి రానట్టుక్రింది దేవ తల నారాధించితే ప్రయోజన ముండదు.

అయితే దేవతల నారాధించితే ఇష్టఫలములు గలుగలేదా యని యంటే జీవాదృష్ట కాలము వచ్చిన యెడల నా దేవతా రూప ముగా నాదేవుడే యాయా ఫలముల నిచ్చుచున్నాడు ఇందుకు గీతలలో ॥ యోయో యాంయాంతనుం భక్తశ్శ్రద్ధయార్చితుమి చ్ఛతి । తస్యతస్యాచలాం శ్రద్ధాం తామేవ విదధామ్యహం। సత యాశ్రద్ధయా యుక్త స్తస్యా రాధన మీహతే । లభతేచ తతః కామాన్ మయైవ విహితాన్ హితాన్ ॥ అనగా దేవతా బుద్ధితో నింద్రాదుల యేరూపములను ఎవరెవరు శ్రద్ధతో పూజించనిచ్ఛయిం చు చున్నారో వారలకు ఆశ్రద్ధనే నేనుమెండుగా స్థిరపరచుచున్నాను. ఆశ్రద్ధతో వారు తమతమ యుద్దేశ ప్రకారముగా తత్తద్దేవతారూప శరీరములను పూజించుచున్నారు. ఆపూజకులకు నేనే తత్తద్దేవతా రూపముగా ఫలములను ఇచ్చుచున్నాను అనియున్నది అట్లులేక ఇం ద్రాదులకే యట్టిశక్తియుంటే ఇంద్రుడు చేతికి అధిదేవత ఆయెనే, గావున నతడే రాక్షసులను నిద్రలో వానివాని చేతితోనే గొంతు కోయవచ్చును.

మరియును అహల్య చేతిలోనే యుండెనే కోడి కూతకూసి భర్తను ఏలవంచించవలెను గనుక నట్టిశక్తి దేవతల కున్నట్లు జెప్ప గూడదు.

ఐతే మనుష్యుని నైనా మహిమవంతుని జేయవలెనని దేవునికి దోచితే వాని శాపానుగ్రహవాక్కులను గాని వానిమంత్రము లను గాని తంత్రములను గాని వాని జ్యోశ్యము మొదలైన వానిని గాని

కొంతమట్టుకు సార్థకములుగా జేయుచున్నాడు. అట్లుగాక శాస్త్ర మంత్రతంత్ర స్వప్నసాముద్రిక శకున జ్యోతిషాదుల వల్లనే యాయా ఫలములుగలుగునట్టు లైతే కొన్నికొన్ని చోట్లనాయాఫలము లేల గలుగవు ఇందుకు కాండవవనరామ పట్టాభిషేకములకు బృహస్పతి వసిష్ఠులేర్పఱచిన లగ్నములు వ్యర్థములగుటయె దృష్టాంతము.

మరియు భారత భాగవత రామాయణాదులలో మహారాజులు యుద్ధములు చేసినప్పుడు ఆయారాజుల జాతకరీత్యామారక దశ వచ్చినదని చెప్పెడు జ్యోతిష్కులు లేకపోయిరా ? మఱియు నపుడు చచ్చిన సేనకు వారివారి జన్మలగ్నములు లగ్నాంశములు వేఱువేఱుగా నుండునే అందఱికి నేకకాలములో మారకము లెట్లు సంభవించును కాబట్టి సర్వమునకు కారణమై సర్వవ్యాపకుడై సర్వశక్తిగల భగవంతుడు దత్తజీవాదృష్టానుసారముగా గల్గజేయు ఫలములే గాని ఇతరులకు దెలియుటకు సాధ్యము లైనవి గావు ఇందు వల్ల నథర్వశిఖోపనిషత్తులో, "కారణంతుధ్యేయః" అనిచెప్పబడియున్నది అనగా కారణమైన జగన్నాథుడే ధ్యానముచేయదగినవాడు అనియున్నది అనగా ఇతరులు గా రనుట.మహమ్మదీయక్ ఖురానులో దేవునికి దప్ప నితరులకు దండము బెట్టగూడదని చెప్పబడియున్నది.

ఐతే యెక్కడెక్కడ భగవద్విభూతి యున్నదో ఆవిభూతికివందనము చేయవచ్చును. ఇందుకు. గీతలలో విభూతివిస్తరయోగాధ్యాయమున ॥ శ్లో ॥ యద్యద్విభూతిమ త్సత్వం శ్రీమదూర్జితమేవహి । తత్తదేవావ గచ్ఛత్వం మమ తేజోంశ సంభవం ॥ అనగా నేయేభూతములు శక్తిమంతములుగా నున్నవో కాంతిమంతములుగానున్నవో మంచిని గలుగ జేయుచున్నవో అవి యావత్తు నాయొక్క తేజోంశము వలన గలిగిన విభూతులని తెలిసి కొనుము. అనియున్నది

తేజోంశము లనగా భగవచ్ఛక్తియొక్క యంశములు వాట్లకు వంద
నములు చేయ వచ్చును. ఇంతేగాక మర్యాదార్థము పరస్పరము
చేయబడు వందనాద్యులు. గూడా అంతర్యామికే చేయవలెను గాని
మనుష్యుని నుద్దేశించి చేయ గూడదు ఇందుకు శ్రీభాగవతము నందు
సాంబశివులవారు దాక్షాయణికి జెప్పు చోట ॥ ప్రత్యుద్గమ ప్రశ్రయ
ణాభి వాదనం విధీయతేసాధు మిథ స్సుమధ్యమే । ప్రాజ్ఞైః పరస్మై
పురుషాయ చేతసా గుహాశయా యైవ నదేహ మానినే ॥ అనగా
వందనాదిక్రియలు గుహాశయుడైన పరమాత్మకే చేయవలసినదిగాని
దేహమానియైన జీవునికి గాదు అనిచెప్పియుండుట వలన నంతర్యా
మికే వందనాదులు చేయవలసినది.

అయితే దైవాదృష్టమును దెలిసి కొన జాలక కాకతాళీయ
న్యాయముగా వెంబడే జరుగు ఫలములు ఒకకార్యము చేసితే వెం
బడేగల్గు ఫలముల బట్టి ఇవి అచ్చివచ్చిన దనియు అచ్చిరాలేదనియు
నివి నవగ్రహముల వలన, నివిస్వప్నముల వలన, నివి లగ్నముల వలన,
నివి శకునముల వలన, నివి గాలముల వలన, నివితోడుబోతువలన, నిట్టి
వానివలన నాయాకార్యములు జరిగినవని చెప్పుచున్నారు.

బుద్ధిమంతులు వారలవారల యదృష్టానుసారముగ దేవుడు జ
రిపించుచున్నాడని చెప్పుచున్నారు.

అయితే వీడి యదృష్టానుసారముగ జరిపించ బోవు వాట్లకు
కొన్నింటికి ముందుగ దేవుడు వీట్లవల్లసూచింపజేయు గుఱ్ఱులుగాను
నుండవచ్చును.

౧౭, శ్లో॥ నోజానే యనుదానికి.

(*) అనిశ్చిత జీవస్వరూపము. (*)

నేనను సుఖదుఃఖములు ఇటి ప్రశ్నములలో నంతర్గతమైన మనస్సా ప్రాణమా అంతఃకరణమా అంతఃకరణమందలి ప్రతిబింబమా లేక అంతఃకరణావచ్ఛిన్న బ్రహ్మమా యిందులో నొక్కటి చేరిన సమష్టియా, యీసంగతి నేనెరుగను అనిభావము.

ఇది, శ్లో॥ స్యాద్వా దేవ యనుదానికి.

(*) పరిపూర్ణ మనోనిశ్చయము. (*)

నాస్వరూపము ఎట్టిదైన గాని నిన్ను దృఢమైన ప్రమాణ బుద్ధి చేత సత్యమైన నిన్ను తెలుసుకొంటిని ఐహిక సుఖము కొరకుగాని యాముష్మిక సుఖము శాస్త్రములలో నున్నదని చెప్పెదాని కొరకు గాని బుద్ధిమంతులైనవారు నిన్నే భజింప వలసినది కావున భక్తిపరుడనై నిన్ను శ్రేష్ఠమైన జగన్నాథాది నామస్తోత్రము చేత భజింపు చున్నాను.

శ్రీః

సర్వేశ్వర స్తోత్రమునకు అర్థము.

౧, సర్వేశ్వరః — సర్వమును నియమించు వాడు.

౨, సర్వసాక్షీ — సర్వమును ప్రత్యక్షముగా జూచువాడు.

౩, సర్వజ్ఞః — సర్వము నెరింగెడివాడు.

౪, సర్వతోముఖః — అంతట ముఖములు గలవాడు అనగా సర్వదర్శన సమర్థుడనుట.

౫, సర్వాంతరః — సర్వభూతములలో నుండువాడు అనగా కఠినమైనశిలాదులలోపలను వాట్లచైతన్యమువలెనే యుండు వాడనుట.

౬, సర్వజయీ — సర్వమును జయించువాడు అనగా నన్నిటిని మీరిన వాడనుట.

౭, సర్వాధారః — అన్నిటికి ఆధార భూతుడు.

౮, సర్వదృక్. — సర్వమునకు దృక్కు — ఈదృక్ శబ్దమునకుదృగ్దృశ్యవివేకములోని యథార్థము చూచువాడు.

౯, సర్వశక్తిస్వరూపః — సర్వశక్తులు స్వరూపముగా గలవాడు.

౧౦, సర్వానంద స్వరూపకః — సర్వానందములు స్వరూపముగా గలవాడు.

౧౧, సర్వేంద్రియ ప్రేరకః — సర్వేంద్రియములకు బహిఃప్రవృత్తి ద్వారముగ ప్రేరకుడు.

౧౨, సర్వయోగ వినిశ్చితః — కర్మభక్తిజ్ఞాన యోగాదులచే నిశ్చయింపబడిన వాడు.

౧౩, సర్వేంద్రియ గుణాభాసః — సర్వేంద్రియ గుణములచే ప్రకాశించు వాడు.

౧౪, సర్వేంద్రియ వివర్జితః — శ్రోత్రాదీంద్రియ గోళములు లేని వాడు.

౧౫, సర్వాసునిలయః. అన్ని ప్రాణములు స్థానముగా గలవాడు అనగా ప్రాణుల నధిష్ఠించి ప్రాణుల జేష్టింపజేయు వాడు.

౧౬, సర్వభర్తా. సమస్తమును భరించు వాడు.

౧౭, సర్వాఘనాశనః పాపములన్నిటిని బోగొట్టువాడు

౧౮, సర్వవ్యాపీ. సర్వమును వ్యాపించిన వాడు.

౧౯, సర్వదీనశరణ్యః. సర్వవిధ దీనుల రక్షించు వాడు.

౨౦, సర్వసమ్మతః. ఆస్తికులైన సర్వ మతస్థులచే నొప్పబడిన వాడు.

౨౧, సర్వభోక్తా. సర్వ విషయముల ననుభవించువాడు అనగా సర్వమును జూచి సంతోషించు వాడనుట.

౨౨, సర్వసమః. సర్వత్ర సమానుడై యుండు వాడు అనగా వైషమ్యాదులు లేనివాడు.

౨౩, సర్వకర్మ ఫలప్రదః. సమస్త కర్మముల యొక్క ఫలముల నిచ్చు వాడు.

౨౪, సర్వయజ్ఞాధిపః. సర్వయజ్ఞములకు నధిపతి యనగా నన్నియజ్ఞములచేత నుపాసింపదగిన దైవమనుట యజ ధాతువునకు దేవపూజాది సర్వ యజ్ఞములని యర్థము.

౨౫, సర్వకారణ కారణం. జగదుత్పత్తి స్థిత్యాదులకు నేవేవి కారణము లని తెలియ వచ్చునో వాని నిర్మించు పరమ కారణ మనుట. ఇందుకు విష్ణుపురాణము ౧ అం। ౯ అ। ౪౯ శ్లో॥ కారణం కారణ స్యాపి తస్య కారణ కారణం । తత్కార ణానాం హేతుం తం ప్రణతోస్మి మహే శ్వరం ॥ అని యున్నది.

౨౬, సర్వదేవాధిపః. సమస్తదేవతలకు నధిపతి.

౨౭, సర్వప్రేరకః. సమస్త జీవులను దత్త దదృష్టాను సారముగా వారల స్వేచ్ఛా నిచ్ఛా పూర్వకముగా సదస త్కార్యములయందు బ్రేరేపించువాఁడు.

౨౮, సర్వకార్యకృత్. అన్ని కార్యములను జేయు వాఁడు అనగా ప్రపంచ రూప సర్వ కార్యములను ఉపకర ణా పేక్ష లేకుండా తన మాయాశక్తిచేతనే చేయువాఁడనుట.

౨౯, సర్వభూతాధివాసః సర్వభూతములకాశ్రయుఁడు.

౩౦, సర్వలక్షణలక్షితః ఈశ్వరత్వయోగ్యములైన సర్వజ్ఞత్వాది లక్ష ణములతో గూడుకొన్నవాఁడు.

౩౧, సర్వతీర్థాత్మకః పావనములైన సమస్త తీర్థములకు ఆత్మ భూతుఁడు అనగా గంగాది తీర్థములకు ఆ త్మయై పావనము జేయుచున్నాఁడనుట.

౩౨, సర్వకామదః భక్తులుకోరినకోర్కెలనన్నిటినొసంగువాఁడు

౩౩, సర్వపాలకః సమస్త ప్రపంచమునురక్షించువాఁడు.

౩౪, సర్వాభిసంధిఫలదః — వారివారి అభిసంధి ననుసరించి సేవకులకు ఫలము నొసంగువాడు.

౩౫, సర్వరోగభిష గ్వరః — రోగముల కన్నిటికిని పెద్దవైద్యుడు అనగా స్మరణ మాత్రముచే భక్తుల కాయిక మానసిక రోగములను బోగొట్టువాడు.

౩౬, సర్వతేజస్స్వ రూపః — సూర్యుడు మొదలగు తేజస్సులన్నియు దానైనవాడు. అనగా వాట్లను ప్రకాశింప జేయు వాడనుట.

౩౭, సర్వలీలావినోద కృత్ — సమస్తమైన లీలలను వినోదముగా జేయువాడు.

౩౮, సర్వకాలస్వ రూపః — భూత భవిష్య ద్వర్తమాన కాలములు రూపముగా గలవాడు.

౩౯, సర్వభూతిస్వ రూపకః — సర్వ విభూతులును స్వరూపముగా గలవాడు అనగా సర్వవిభూతులు తనశక్తులనుట.

౪౦, సర్వస్వభావ రూపశ్చ — సమస్తవస్తువులయందును నియతముగా నుండు స్వభావము దనరూపముగా గలవాడు.

౪౧, సర్వధర్మస్వ రూపకః — సమస్త దాన తపస్సత్యాది ధర్మములు దనరూపముగా గలవాడు.

౪౨, సర్వజీవాంత రాత్మాచ — సుఖ దుఃఖభోక్తలగు జీవులలోనుండు నంతరాత్మ.

౪౩, సర్వోపద్రవ నాశనః — ఉపద్రవముల నన్నిటిని బోగొట్టువాడు.

౪౪, సర్వాదిః	సర్వముల యుత్పత్తికంటె పూర్వమునయున్న వాడు.
౪౫, సర్వవిత్	సర్వవిషయముల నెఱింగినవాడు.
౪౬, సర్వదర్శీ	సర్వము నేక కాలమందు జూచువాడు.
౪౭, సర్వసహః	సర్వమును సహించువాడు అనగాదత్కాల ముందే ఫలము నివ్వడనిగాని భక్తులదోషము ల సహించువాడని·గాని యర్థము.
౪౮, సర్వాత్మా	సర్వమునకునాత్మ.
౪౯, సర్వతశ్చక్షుః	అంతట దృష్టి గలవాడు.
౫౦, సర్వప్రహరణాయుధః	ఇతరాయుధముల నన్నిటిని ప్రహరించు నాయుధములు గలవాడు అనగావాట్లకు ప్రతిక్రియ చేయువాడనుట.
౫౧, సర్వభూతాత్మభూతాత్మా	సర్వభూతములకు నాత్మయైన స్వరూపము గలవాడు.
౫౨, సర్వవాగీశ్వరేశ్వరః	సర్వవిద్వాంసులకును ఈశ్వరుడు అనగా సమస్తశాస్త్రరహస్యములం దెలిసినవాడనుట
౫౩, సర్వవేదస్తుతః	సమస్త మతస్థుల వేదములచేత బొగడబడు వాడు.
౫౪, సర్వః	సర్వము దానైనవాడు అనగా సర్వము దన పరాపర ప్రకృతి స్వరూపమనుట.
౫౫, సర్వశస్త్రభృతాం వరః	శస్త్రములనుధరించువారిలో శ్రేష్ఠుడు. అనగా ఆయుధాదులు లేకనే సర్వమును సాధించు వాడనుట.

౫౬, సర్వదేవమయః — ఎవరెవరు దమ తమ మతానుసారముగా నేయేవిధమైన దేవతలను అత్యుత్కృష్టముగా నుపాసించు చున్నారో వారివారికి ఆయా దేవతా రూపముగా ఫలముల నిచ్చువాడ నుట.

౫౭, సర్వగ్రహ రూపః — సూర్యాదిగ్రహ స్వరూపుడైనవాడు అనగా చంద్ర సూర్యాదులవల్ల గలిగినట్లుతలచబడే ఫలములను గలుగజేయు వాడనుట.

౫౮, శాశ్వతః. — నాశములేనివాడు.

శ్లో॥ ఏవంలక్షణసంయుక్తః-అనుదానికి.

పైని వివరింప బడిన లక్షణములతో గూడుకొన్న వాడై సమస్త ఐశ్వర్యాదులను భక్తులయందు దయయును గలవాడై జగత్తుకు ఆధార భూతుడై జగత్తుయందు అంతర్యామిగా వసించు వాడై జగత్తుకు నాథుడునై యుండువాడు సర్వ దేశ సర్వ కాలముల యందు రక్షించుగాక యని భావము.

శ్రీకృష్ణస్సహాయోస్తు.

—(*) జగన్నాథ నామ స్తోత్రమున కర్థము (*)—

- ౧, జగన్నాథః — జగత్తులకు నాథుడైనవాడు అనగా నాథృనాథృయాచ్ఞోపతా పైశ్వర్యాశీష్షు అని ధాత్వర్థము గలదు గావున జగత్తులచేత యాచింపబడు వాడును జగత్తులను గురించి పశ్చాత్తాప పడు వాడును జగత్తులకు నియామకుడైన వాడును జగత్తులను దీవించువాడునని యర్థము.
- ౨, జగత్కర్తా — జగత్తులకుఁ గర్తయైనవాడు.
- ౩, జగద్రూపః — జగత్తులే రూపముగాగలవాడు అనగా దేహికి దేహము గుణులైనట్లు జగత్తులు ఆయనకు గుణులగుట.
- ౪, జగద్గురుః — తనవిభూతి స్వరూపులైన వారి ద్వారముగా జగత్తులకు హితోపదేశకుడైన వాడు.
- ౫, భూతకృత్ — పృథివ్యాది భూతములను సృజించు వాడు.
- ౬, భూతభృత్ — భూతములను భరించువాడు.
- ౭, విష్ణుః — అంతటనున్ను వ్యాపించువాడు.
- ౮, భూతభవ్యభవత్ప్రభుః — పుట్టిన వానికిని పుట్టగలవానికిని పుట్టుచున్నవానికిని ప్రభువైనవాడు.
- ౯, నిరాకారః — ఆకారములేనివాడు.
- ౧౦, నిర్వికారః — జరామరణాది వికారములు లేనివాడు.

౧౧, నియంతాచ	నియామకుడైనవాడు.
౧౨, నిరాలయః	నివాసస్థానము లేనివాడు అనగా పరిచ్ఛిన్నుడు గాడనుట.
౧౩, అక్షరః	క్షరము లేనివాఁడు అనగా నశింపని వాడనుట.
౧౪, శిక్షకః	కర్మానుగుణముగా శిక్షించువాఁడు.
౧౫, సాక్షీ	జీవకృత పుణ్యాపుణ్య కర్మములను లెస్సగాఁ జూచువాడు.
౧౬, ప్రధానపురుషేశ్వరః	ప్రకృతి జీవులకధిపతియైనవాడు.
౧౭, శంభుః	శుభజనకుడైనవాడు.
౧౮, స్వయంభూః	తనంతనే ప్రకాశించువాడు అనగా తనకుమఱియొక కారణము లేదనుట.
౧౯, పూతాత్మా	పవిత్రమైన యాత్మ గలవాడు అనగా జన్మ కర్మదోషాద్యసంస్పృష్టుడనుట.
౨౦, భూతాదిః	భూతముల కాదియైనవాడు అనగా మూలకారణమనుట.
౨౧, శుచిః	పరిశుద్ధుడైనవాడు అనగా అన్నిటియందు వ్యాపించి యుండియును వాట్ల గంధాది సంబంధము లేనివాడనుట.
౨౨, ఈశ్వరః	నిరుపాధి కైశ్వర్యము గలవాడు.
౨౩, అగ్రాహ్యః	ఇంద్రియములచే గ్రహింపబడనివాడు అనగా నగోచరుండనుట.

౨౪, శాశ్వతః సర్వకాలములయందుండువాడు.

౨౫, భర్తా భరించువాడు అనగా అధిష్ఠానమై జగత్తులను ధరించువాడనుట.

౨౬, నిత్యః. ఎల్ల ప్పుడు గలవాడు అనగాద్రికాలాబాధ్యుం డనుట.

౨౭, పరమమంగళం నిరతిశయ కళ్యాణమయుండైన వాడనియైనను. శ్లో॥ అశుభాని నిరాచష్టేతనోతి శుభసంతతిం స్మృతిమాత్రేణ యత్పుంసాం బ్రహ్మ తన్మంగళంవిదుః. అనగా ఏబ్రహ్మము తన్ను స్మరించిన మాత్రముచేత జనుల యశుభములను పోగొట్టి వారలకు శుభముల నిచ్చుచున్నదో ఆబ్రహ్మమే మంగళమని పెద్దలు తెలుసుకొని యున్నారు. అనిభావము. అనివిష్ణుపురాణములో నున్నట్లు స్మరణమాత్రమునకే ప్రసన్నుడై భక్తుల యశుభంబులం బాపి శుభపరంపర నొసంగు నట్టి మంగళశబ్దవాచ్యుండైన బ్రహ్మంబై నవాడని యైన నర్థము.

౨౮, ప్రాణదః (చ) ప్రాణముల నిచ్చువాడనియొండె ప్రాణములను నడుపు వాడనియొండె ప్రాణములను ఖండించు వాడనియొండె నర్థము అనగాభూతములస్రుష్టిస్థితి లయకర్తయనుట.

౨౯, అప్రమేయః (చ) ప్రమేయము గానివాడు.

౩౦, పవిత్రః తాను బవిత్రమై యితర మును బవిత్రమును జేయువాడు.

౩౧, శరణం — ప్రణతార్తిహరుడైనవాడు.

౩౨, కవిః — క్రాంత దర్శియైన వాడు. అనగా అతీతానాగత సూక్ష్మార్థదర్శియనుట.

౩౩, కృతజ్ఞః — జీవకృత శుభాశుభ కర్మములనెఱింగినవాడు.

౩౪, అనాదినిధనః — ఆద్యంతములులేనివాడు.

౩౫, సమాత్మా. — సర్వ భూతముల యందు దుల్యమైన యాత్మ గలవాడు అనగా బక్షపాతము లేనివాడనుట.

౩౬, అజః. — పుట్టని వాడు.

౩౭, ప్రజాభవః. — సర్వ ప్రజలు దనవలన బుట్టుట గలవాడు.

౩౮, విశ్వయోనిః. — జగత్కారణ మైన వాడు.

౩౯, అమేయాత్మా. — ఇది యింతదని చెప్పదరము గాని వాడు.

౪౦, లోకాధ్యక్షః. — సర్వలోకములకు ప్రధానోపద్రష్ట యైనవాడు.

౪౧, సమః. — వైషమ్యము లేనివాడు.

౪౨, అచ్యుతః. — చ్యుతి లేనివాడు.

౪౩, ఊర్జితః — ప్రకృష్ట బలశాలి యైనవాడు.

౪౪, అతీంద్రియః — చక్షు రాదీంద్రియ గోచరుండు గానివాడు.

౪౫, శాస్తా — శాసించు వాడు.

౪౬, ధర్మాధ్యక్షః — ధర్మాధికారియైన వాడు, అనగా ధర్మాధర్మముల కనురూప ఫలముల నిచ్చువాఁడనుట.

౪౭, జనార్దనః — దుష్టజనులను బీడించు వాఁడనిగాని శిష్టజనులచేతఁ జతుర్విధపురుషార్థములను యాచింపఁ బడువాఁడని గాని యర్థము.

-౪౮, అమోఘః (చ) నిష్ఫలప్రయత్నము లేనివాడు నిజాశ్రితజనవాంఛితములు మోఘములుగాకుండ ఫలింపజేయువాడని యైనను జెప్పవచ్చును.

౪౯, అమృతః మరణములేనివాడు శాశ్వతుండనుట.

౫౦, నేతా నియామకుడైనవాడు.

౫౧, మహోత్సాహః జగదుత్పత్తిస్థితి రూపమైన మహోద్యోగముగలవాడు.

౫౨, మహాబలః బలవంతుల కన్నను బలవంతుడైనవాడు.

౫౩, మహాబుద్ధిః బుద్ధిమంతుల కన్నను బుద్ధిమంతుడైనవాడు.

౫౪, మహావీర్యః గొప్పపరాక్రమము గలవాడు.

౫౫, మహాశక్తిః మహాసామర్థ్యము గలవాడు.

౫౬, మహాద్యుతిః స్వయంప్రకాశస్వరూపుడు గావుననే తేజస్సుల కన్నిటికిని తేజస్సును గలుగజేయువాడు.

౫౭, అనిర్దేశ్యవపుః అది యిది యని నిర్దేశింప శక్యము గాని స్వరూపము గలవాడు.

౫౮, న్యాయః ప్రమాణానుగ్రాహకముఖ్యతర్కస్వరూపుడైనవాడు

౫౯, మహామాయః మాయికులకైనను మాయగలుగజేయువాడు.

౬౦, సతాంగతిః సత్పురుషులకు బురుషార్థప్రాప్తిహేతువైనవాడు.

౬౧, సుప్రసాదః మంచి యనుగ్రహము గలవాడు.

౬౨. ప్రసన్నాత్మా కారుణ్యస్వరూపుడైనవాడు.

౬౩, గురుః — గొప్పవాడు.

౬౪, ఆవర్తనః — ప్రపంచ చక్రమును త్రిప్పువాడు.

౬౫, విభుః — సర్వమూర్త ద్రవ్యసంయోగియైనవాడు.

౬౬, ప్రజాపతిః — ప్రజల కధిపతియైనవాడు అనగా సర్వేశ్వరుండనుట.

౬౭, అసంఖ్యేయః — లెక్కలేని గుణములు గలవాడు.

౬౮, దమనః — స్వస్వాధికార ప్రమత్తులైన జనులను దమించువాడు అనగా శిక్షించువాడనుట.

౬౯, విశ్వకృత్ — ప్రపంచమును జేయువాడు.

౭౦, ధ్రువః — నిలుకడ గలవాడు.

౭౧, సిద్ధార్థః — సిద్ధించిన యర్థములుగలవాడు అనగా నవాప్తసమస్త కాముడనుట.

౭౨, సిద్ధసంకల్పః — సంకల్ప సిద్ధుడు.

౭౩, సిద్ధిదః — కర్మ ఫలముల నొసంగు వాడు.

౭౪, వర్ధనః — వృద్ధి పొందించువాడు.

౭౫, అర్చితః — భక్తులచే నారాధింప బడినవాడు.

౭౬, వివిక్తః — జగత్తులకన్న వేరై యుండువాడు.

౭౭, జగతస్సేతుః — జగత్తునకు మేరైనవాడు.

౭౮, సత్యధర్మ పరాక్రమః — అవితథములైన ధర్మ జ్ఞానాది గుణములును విక్రమంబును గలవాడు.

౭౯, ఇష్టః — అందరికిని ప్రియుండైన వాడు.

౮౦, అప్రమత్తః — సృష్ట్యాది కార్యములయందు ప్రమాదము లేనివాడు అనగానన్నిటను బొరపాటు లేనివాడనుట.

౮౧, వరదః	భక్తులకు గోరిన వరముల నిచ్చువాడు.
౮౨, ప్రఖ్యాతః	జగత్కార్యము వలన బ్రసిద్ధుడైనవాడు.
౮౩, పావనః	స్మరణ మాత్రముననే పతితుల నైనను బావనులుగా జేయు వాడు.
౮౪, అతులః	అన్నిటను సాటిలేనివాడు-
౮౫, అశోకః	శోకాది షడూర్మి వర్జితుండైన వాడు
౮౬, తారణః	మాయను దరింపజేయువాడు-
౮౭, తుష్టః	నిత్య సంతుష్టుడైన వాడు-
౮౮, కరణం	జగదుత్పత్తి విషయమైముఖ్యసాధనమైనవాడు
౮౯, కారణం	జగత్తుకు హేతువైనవాడు-
౯౦, సుహృత్	మిత్రుడైన వాడు అనగా బ్రత్యుపకార నిరపేక్షముగా నుపకరించు వాడనుట
౯౧, మహావిభూతిః	సమస్త విభూతులకు గారణమైన విభూతిగలవాడు.
౯౨, విశ్వేశః	జగదీశ్వరుడైనవాడు
౯౩, సుఖదః	భక్తులకు సౌఖ్యమును గలుగజేయువాడు.
౯౪, హేతుః	ప్రపంచములకు గారణమైనవాడు.
౯౫, ఉన్నతః	సర్వోత్కృష్టుడైనవాడు.
౯౬, హరిః	భక్తులయొక్క పాపములనుహరించువాడు.
౯౭, అవ్యయబీజం(చ)	చెడనివిత్తు.
౯౮, ధర్మః	ధర్మస్వరూపుడు.
౯౯, వ్యాప్తః	కారణంబగుటవలన గార్యములయందు వ్యాపించి యున్నవాడు.

౧౦౦, పురాతనః — కాలపరిచ్ఛిన్నుడుగాక చిరకాలము నుండియు న్నవాడు.

౧౦౧, ఆదిదేవః — మొట్టమొదటిదేవుడు.

౧౦౨, మహాదేవః — గొప్పదైవము.

౧౦౩, దేవేశః — దేవతలకెల్లనధిపతియైనవాడు-

౧౦౪, పరమేశ్వరః — ఉత్కృష్టైశ్వర్యముగలవాడు

౧౦౫, దేవః — సృష్ట్యాదికార్యములచే క్రీడించువాడు దేవాదు ల నతిశయించువాడును సర్వభూతములయం దువ్యవహరించువాడును తనంతనేప్రకాశించు వాడును స్తావకులచే స్తుతింపఁబడువాడును భ క్తులచే గోరబడువాడును అంతటను వ్యాపిం చి యున్నవాడు నని చెప్పవచ్చును.

౧౦౬, అనుకూలః — తాను పరమాత్మగావున సర్వజీవులకు ప్రియ మైనవాడు.

౧౦౭, ప్రచ్ఛన్నః — గూఢముగా నున్నవాడు - అనగా నవాఙ్మనస గోచరుం డనుట-

౧౦౮, విముక్తాత్మా — స్వభావముల చేత బంధరహితు డైనవాడు

౧౦౯, కృతాంతకృత్ — కృతాంతమనగా మృత్యువు దాని నికృంతన ముసేయువాడు

౧౧౦, ఆనందీ — ఆనందముగలవాడు

౧౧౧, పరమః — తనకన్న నుత్కృష్టమైనవస్తువులేనివాడు

౧౧౨, శాంతః — ఓర్పుగలవాడు-

౧౧౩, స్వవశః — పరాధీనుడుగానివాడు స్వీయులైన భక్తులకు వశమైన వాడని యైనను జెప్పవచ్చును

౧౧౪, భగవాన్ — ఐశ్వర్యాదిషడ్గుణ సంపత్తిగలవాడు। అనగా ॥ శ్లో॥ ఐశ్వర్యస్యసమగ్రస్య వీర్యస్యయశస శ్శ్రియః। జ్ఞానవైరాగ్యయోశ్చైవ షణ్ణాం భగ ఇతీరితః ॥ అనిచెప్పబడియున్నది-

౧౧౫, అభూః — జన్మములేనివాడు

౧౧౬, అవిజ్ఞాతః — ప్రత్యక్షముగా దెలియ బడనివాడు-

౧౧౭, జ్ఞానగమ్యః — జ్ఞానముచే బొంద దగినవాడు

౧౧౮, నిర్వాణం(డు) — సర్వదుఃఖోపశమనలక్షణపరమానందరూపము గలవాడు

౧౧౯, పరాయణం — పునరావృత్తిశంకారహితముగ భక్తులకుబ్రాప్యమయినవాడు

౧౨౦, స్వాభావ్యః — జగత్సృష్టికర్తృత్వాదులు స్వభావముగా గలవాడు.

౧౨౧, సత్యసంకల్పః — అమోఘసంకల్పముగలవాడు.

౧౨౨, జితక్రోధః — కోపములేనివాడు అనగా నిర్నిమిత్తక కోపములేనివాడు

౧౨౩, స్థిరః — స్థైర్యముగలవాడు.

౧౨౪, హరః — సంహారకర్తయైనవాడు.

౧౨౫, గుహ్యః — గోప్యమయినవాడు.

౧౨౭, గహనః	పరిమితితెలియశక్యముగాని సామర్థ్యక్రియలు గలవాడు.

౧౨౮, శ్రీకరః	సంపదనిచ్చువాడు

౧౨౯, శాంతిదాయకః శాంతినిచ్చువాడు.

౧౩౦, అనంతాత్మా	నిరవధికస్వభావముగలవాడు.

౧౩౧, విశుద్ధాత్మా	నిష్కళంకస్వరూపముగలవాడు.

౧౩౨, క్షేమకృత్	శ్రేయోదాయకుండైనవాడు.

౧౩౩, ఛిన్నసంశయః	హస్తామలకప్రాయముగా సర్వమును బ్రత్యక్షముగా నెఱింగినవాడు గావుననెందును సందియములేనివాడు.

౧౩౪, లోకత్రయాశ్రయః	ముల్లోకముల కాధారమయినవాడు.

౧౩౫, పూర్ణః	అవాప్తసమస్తకాముడు ఎల్లెడల నిండియున్నవాడనియైనను జెప్పవచ్చును.

౧౩౬, సత్తా	సకలవస్తుగతసత్తాస్వరూపుడైనవాడు

౧౩౭, స్తవ్యః	స్తుతియోగ్యుడయినవాడు.

౧౩౮, స్తవప్రియః	గుణసంకీర్తనప్రీతిగలవాడు.

౧౩౯, స్రష్టా	సృష్టికర్తయైనవాడు.

౧౪౦, వ్యాపీ	తిలలయందు తైలంబువలె జగత్తులయందు వ్యాపించియున్నవాడు.

౧౪౧, త్రిలోకేశః	ఊర్ధ్వాధోమధ్యలోకములకధిపతియైనవాడు

౧౪౨, విశ్వమూర్తిః	ప్రపంచస్వరూపుడయినవాడు చేతనాచేతన

ములకు ఆత్మస్వరూపుడు అనగా పరమాత్మ యనుట.

౧౪౩, అమూర్తిమాన్ — కర్మనిబంధనమ యినమూర్తి లేనివాడు.

౧౪౪, భూతావాసః — పృథివ్యాది భూతముల కాశ్రయమయినవాడు.

౧౪౫, దృఢః — స్వరూపసామర్థ్యాదుల వలన ప్రచ్యుతి లేని స్వభావము గలవాడు.

౧౪౬, అనంతః — అంతములేనివాడు.

౧౪౭, దుర్లభః — భక్తులుకానివారికి లభింపశక్యముగానివాడు

౧౪౮, భక్తవత్సలః — భక్తులయందు వాత్సల్యముకలవాడు

౧౪౯, లోకనాథః — జగదీశ్వరుడయినవాడు.

౧౫౦, లోకబంధుః — లోకములకుజుట్టమయినవాడుఅనగాహితము నరించువాడు.

౧౫౧, అవ్యక్తః — ఇతడిట్టిచందమువాడని తోచబడనివాడు.

౧౫౨, శోకనాశనః — నమ్మినవారిశోకములను నశింపజేయువాడు.

౧౫౩, అదృశ్యః — కనుపడుచున్న ప్రపంచమునందు నిండియుండియును గనుపడనివాడు.

౧౫౪, పావనః — పతితభక్తపావనుడు.

౧౫౫, అచింత్యః — జగద్విలక్షణుడు గావున జింతింపశక్యము గానివాడు.

౧౫౬, శ్రోతవ్యః — గుణములచేత వినదగినవాడు.

౧౫౭, భయనాశనః — ఆశ్రయించినవానిభీతిని బోగొట్టువాడు.

౧౫౮, లోకస్వామీ — లోకములను బాలించువాడు

౧౫౯, దమయితా — పాపాత్ములనుదండించువాడు.

౧౬౦, మాన్యః — గౌరవింపదగినవాడు.

౧౬౧, ఊర్జితశాసనః — ప్రబలమయినయాజ్ఞగలవాడు.

౧౬౨, ఉత్తారణః — తరింపజేయువాడు.

౧౬౩, అనాదిః — ఆదిలేనివాడు.

౧౬౪, ఏకః — నిత్యముగా దనకన్న రెండవవస్తువులేనివాడు.

౧౬౫, లోకాధిష్ఠానం — నిరాధారుం డయ్యు లోకముల కాధారమైన వాడు.

౧౬౬, అవ్యయః — నాశములేనివాడు.

౧౬౭, అంతర్యామీ — ఇంద్రియారాఢైనమనస్సును వాసనాను గుణముగా బ్రవర్తింపజేయువాడు.

౧౬౮, స్వస్తిదః(చ) — భక్తులకు శుభములనిచ్చువాడు.

౧౬౯, సచ్చిదానందవిగ్రహః — సత్యజ్ఞానానందస్వరూపుడయినవాడు.

౧౭౦, అసహాయః — సృష్ట్యాది మహాకార్యముల యందైనను సహాయాంతరములేనివాడు.

౧౭౧, దుష్కృతిహా — పాపములనుబోగొట్టువాడు.

౧౭౨, పుణ్యశ్రవణకీర్తనః — తనగుణములను వినువారికిని గీర్తించు వారికిని బుణ్యము గలిగించువాడు.

౧౭౩, పరాత్పరః — సర్వోత్కృష్టుడు.

౧౭౪, పరంబ్రహ్మ — పరబ్రహ్మమయినవాడు

౧౭౫, రక్షణః — రక్షించువాడు.

౧౭౬, కరుణానిధిః — దయానిధి,

౧౭౭, భవరోగ భిషక్ — జన్మమనెడు రోగమునకు వైద్యుడు.

౧౭౮, పాపనాశనః — తన్నేయాశ్రయించి కొలుచు వారి యొక్క సకలపాపములనునశింపజేయువాడు.

౧౭౯, ప్రాణజీవనః — ప్రాణములకు జీవిక యైనవాడు.

౧౮౦, శరణ్యత్రాణ నిరతః — శరణుపొందిన వారలను రక్షించుటయందా సక్తి గలవాడు.

౧౮౧, స్మృతసర్వాఘ నాశనః — స్మరణమాత్రముతోనే సకలకలుషముల నశింపజేయువాడు.

౧౮౨, అజితః — జయింపబడనివాడు.

౧౮౩, తత్వవిత్ — యథార్థ వేత్త.

౧౮౪, భర్గః — తనప్రకాశముచేత జ్యోతిర్మయమైన వాట్లను బ్రకాశింప జేయువాడు సర్వమును భర్జించు వాడని యైనను జెప్పవచ్చును.

౧౮౫, భీమః — పాపాత్ములకు భయంకరుడైన వాడు.

౧౮౬, విశ్వంభరః — ప్రపంచము భరించువాడు.

౧౮౭, మృడః — పుణ్యాత్ములను సుఖింప జేయువాడు.

౧౮౮, ఈశః — పరమైశ్వర్యము గలవాడు.

౧౮౯, ధాతా — సంకల్పించిన పనులన్నిటినియథార్థముగా జేయువాడు

౧౯౦, సత్యసంధః అబాధిత ప్రతిజ్ఞా మర్యాదలు గలవాడు.

౧౯౧, పురుషోత్తమః క్షరాక్షరాతీతుడు.

౧౯౨, ఆత్మభూః ఆత్మశబ్ద వాచ్యములైన జీవ స్వభావాదులకు నునికి పట్టయినవాడు

౧౯౩, మృత్యుంజయః సర్వమును జయించు మృత్యువునైనను జయించువాడు.

౧౯౪, విరాట్ ప్రపంచ రూప విరాట్పురుష స్వరూపుడైన వాడు.

౧౯౫, ఉగ్రః వాయు సూర్య చంద్రాగ్ని మృత్యువులకు భయంకరమైనవాడు|అనగా వారితనికి భయపడి స్వకార్యముల యందు యథార్హముగా ప్రవర్తింతురు గనుక నుగ్రశబ్దవాచ్యుండయ్యె ననుట.

౧౯౬, మంతవ్యః జగత్కారణము గావున మననముచేయ దగినవాడు

౧౯౭, నిస్సమాధికః తనతో సమానులును దనకన్న నధికులును లేనివాడు

౧౯౮, మహేశ్వరః ఈశ్వరులకు నీశ్వరుడైనవాడు.

౧౯౯, మహాకర్మా అనితర సాధ్యమైనజగత్సర్గాది రూపమహాకర్మము గలవాడు

౨౦౦, మహనీయః కొనియాడ దగినవాడు.

౨౦౧, మహాయశాః గొప్ప కీర్తిగలవాడు.

౨౦౨, భూతాత్మా   భూతములకుఆత్మయైనవాఁడు-

౨౦౩, పరమాత్మా(చ) ఉత్కృష్ట మైన యాత్మ గలవాఁడు అనగా ఆత్మలకు ఆత్మ యైనవాఁడు

౨౦౪, ముక్తానాంప రమాగతిః.   ముక్తులకు గతియయినవాఁడు ప్రాప్యుఁడనుట-

౨౦౫, వంద్యః   వందనీయుఁడు

౨౦౬, భక్తప్రియః   భక్తులకు ప్రియమయినవాఁడు భక్తుల యందు ప్రేమగలవాఁడును.

౨౦౭, దీనశరణ్యః   గతిలేని వారికి గతియైనవాఁడు.

౨౦౮, శంకరః   చతుర్విధపురుషార్థములవలనిసుఖమును గలుగఁజేయువాఁడు.

౨౦౯, శివః.   మంగళస్వరూపుఁడైనవాఁడును మంగళప్రదుఁడైనవాఁడును.

౨౪, శ్లో॥ ఏవం విధ స్సర్వ జగన్నాథః అనుదానికి.

నాకు బరమగతియైన ఇట్టి సర్వజగన్నాథుడు సర్వదోషములను బోఁగొట్టి సర్వదేశ సర్వకాలములయందునన్నురక్షించుగాకయని భావము.

—(శ్రీ) { జగన్నాథాద్యసాధారణనామములు శ్రీభగవద్గీతాది గ్రంథములనుండి గ్రహింపబడినవనుట. } (శ్రీ)—

ఈనామము లన్నియు శ్రీభగవద్గీతలు విష్ణుసహస్రనామములు శివసహస్రనామములు కృష్ణాష్టోత్తరశతము, రామాష్టోత్తరశతము శివాష్టోత్తరశతము, మహాభారతము, భాగవతము, విష్ణుపురాణము, బ్రహ్మవైవర్తపురాణము, ఇవి మొదలగు వానిలో జననమరణములు

గల యవతారములనున్ను బరిచ్ఛిన్నరూపములనున్ను దేవునికి నితరము లాధారములుగా నున్న జెప్పనవియ్యు నివి మొదలగు నితర సాధారణనామముల ద్రోసివేసి దేవుని నిత్యత్వ సర్వశక్తత్వ సర్వవ్యాపకత్వ సర్వకారణత్వ సర్వనియామక త్వాద్యసాధారణ ధర్మములం దెలుపునట్టి కొన్నికొన్ని నామములు ఎత్తి శ్లోకరూపముగా జెప్పింప బడినవి ఈనామములలో కదాచిత్తుగా ఈమనస్వాతస్త్యసిద్ధాంతమునకు గించిద్విరోధముగా నుండిన నుండవచ్చును.

—(*) నారాయణనామముహిరణ్యగర్భవాచకమనుట. (*)—

అయితే వైష్ణవులు ఈవల పుట్టిన వ్యాకరణ సంకేతము చేత నితరదేవతాపరము కాదని ముఖ్యముగా జెప్పునారాయణ నామము ఇందులో నేల చేర లేదని కొందరందురు. ఈనామము మనుస్మృతి విష్ణుపురాణకూర్మపురాణాదులలో చతుర్ముఖుడైనహిరణ్య గర్భపరముగా జెప్పబడియున్నది. ఈబ్రహ్మహిరణ్మయమైన యండములో నుండు నపుడు ఉదకము లాధారములుగానుండుట వలన ఈపేరువచ్చినట్లు వ్యుత్పత్తి వ్రాయబడి యున్నది. ఇందుకు మనుః ॥ ౧అ॥ ౯ ॥ ౧౦ ॥ శ్లో ॥ తదండమభవద్ధైమం సహస్రాంశుసమప్రభం। తస్మిన్ జజ్ఞేస్వయం బ్రహ్మా సర్వలోకపితామహః ॥ ఆపోనారాఇతిప్రోక్తా ఆపోవైనరసూనవః । తాయదస్యాయనం పూర్వం తేన నారాయణస్స్మృతః॥ అనియున్నది. లేక విష్ణుపరముగా జెప్పినను బరిచ్ఛిన్నత గలిగి దేవునికి నుదకము ఆధారముగా నుండుటచే ఆయన సర్వాధారమయిన దేవుడెట్లగును. ఈనారాయణునికి ఆయుః పరిమాణమును జెప్పబడియున్నది.

అయితే సన్యాసులు ముఖ్యముగా నుచ్చరించెదరేయని యంటె సన్యాసమును జెప్పెడు నుపనిషత్తులలో సన్యాసులకు హిరణ్యా

గర్భలోక ప్రాప్తియని చెప్పియుండుటను బట్టి వారు ఈనామము ను ఉచ్చరింప వలసినట్లు లేపడినది. కాబట్టి ఈలాటివి ఇతరములు దేవునికి ఆధారములుగ్గా జెప్పియుండు నామములు ఏవియు చేరవ లేదు ఎందువల్లనంటే ఇతరములు ఆయనకు ఆధారములయితే దేవు డెట్లగును.

కొందఱు యీనారాయణనామము కారణవాచియని యర్థ ము చెప్పెదరు. మనుధర్మం బావశ్యక మని వేదమునందు జెప్పం బడినది, ఇందువలన మనువు జెప్పిన యర్థమునకు వేఱుగా జెప్పట ప్రమాణముకాదు, ఇందుకు॥ శ్లో॥ వేదార్థోప నిబద్ధత్వాత్ ప్రా ధాన్యంతు మనోస్మృతేః । మన్వర్థ విపరీతాతు యాస్మృతిస్సా నశస్యతే॥ అని బృహస్పతిస్మృతివచనము ॥ అనగా వేదార్థమును అనుసరించి చెప్పబడినందున మనుస్మృతి ప్రధానమయినది, కావున దానికి విరుద్ధమైన స్మృతి ప్రశస్తము కాదు. అనిభావము.
మనుస్మృతి, ౨ అ, ౭ శ్లో॥ యః కశ్చి త్కస్యచి ద్ధర్మో మనునా పరికీర్తితః । స సర్వోఽభిహితో వేదే సర్వజ్ఞాన మయోహిసః ॥ అని యున్నది. అనగా, యేవిషయమై యేధర్మము మనువు చెప్పెనో అది యంతయు వేదోక్తమే-ఆమనువు సర్వజ్ఞుడు-అని భావము.

—(*) చరమశ్లోకభావము. —(*)—

శ్లో॥ జగన్నాథహృషీకేశయనుదానికి.

జగన్నాథ జగత్తునకు నాథుండైన వాడా అనగా నాథృ నాధృ యాచ్ఞోపతా పైశ్వర్యాశీష్షు అని ధాత్వర్థము. దీని కర్థము ముందు వ్రాయ బడి యున్నది హృషీకేశ అనగా హృషీకము లనగా ఇంద్రియములు వానికి ప్రేరకుండనుట విషయాదులందు నా యింద్రియ

ములను బ్రేరేపించుచున్నావు గనుక సద్విషయములలో నాయింద్రియ ములను బ్రేరేపింపుమనుట. ఇంద్రియములకు మనస్సు ప్రేరకము గాదా యనియందురు॥ శ్లో॥ మన షష్ఠానీం ద్రియాణి, యని జ్ఞానేంద్రియము లలోమనస్సు ఆరవ ఇంద్రియమని గీతలలో జెప్పబడియున్నది. గావున మనస్సు ఇంద్రియములకు సాక్షా త్ప్రేరకము గాదు సర్వకారణ కారణ అనగా జగదుత్పత్తి స్థిత్యాదులకు గారణములైన వాటికన్నిం టికిని గారణ స్వరూపుడా యనుట. శ్రీకృష్ణాయ నమస్తుభ్యం భుక్తి ముక్తి ప్రదాయినే, కృష్ణ యను పదమునకు॥ శ్లో॥ కృషి భూవాచక శ్శబ్దో ణశ్చ నిర్వృతి వాచకః। తయో రైక్యం పరబ్రహ్మ కృష్ణఇ త్యభిధీయతే॥ అనగా కృష్-ణః అను నీరెండున్ను చేరి కృష్ణః అని యగుచున్నది ఇందులో మొదటి భాగమైన కృష్ అనేది భూమిని జెప్పుచున్నది రెండవ భాగమయిన ణః అనేది నిర్వాణ సుఖమును జెప్పుచున్నది. ఈరెంటికి ఐక్య మనగా భూసంబంధ సుఖమును మోక్ష సంబంధ సుఖమును గలుగజేయు పరబ్రహ్మము కృష్ణః అని చెప్పబడు చున్నది అని యున్నది గనుక భుక్తి ముక్తుల నిచ్చు వాడని చెప్ప బడుచున్నది ఇందువలన ఈకృష్ణ నామ స్మరణమే సర్వ పాపప్రాయ శ్చిత్తమని చెప్పబడి యున్నది ప్రాయశ్చిత్తములలో భగవన్నామస్మర ణముముఖ్యమనుట ఎట్లనగా విష్ణుపురాణము ద్వితీయాంశము షష్ఠాధ్యా యములో ॥ శ్లో॥ ప్రాయశ్చిత్తా న్యశేషాణి తపఃకర్మాత్మకానివై। యానితేషా మశేషాణాం కృష్ణానుస్మరణం పరం॥ అనగా కాయ క్లేశాత్మక తపోరూప ప్రాయశ్చిత్తములలోను యాగ దానాది క్రియా రూప ప్రాయశ్చిత్తములలోను శ్రీకృష్ణ నామస్మరణమే శ్రేష్ఠమైన ప్రాయశ్చిత్తమని యున్నది. గావున నీగ్రంథములోనుండు లోపములం బోగొట్టి రక్షింపుమనుట.

—(*) { ప్రాయశ్చిత్తములలో కృచ్ఛ్రచాంద్రాయణాదులకంటె భగవన్నామానుస్మరణము ముఖ్యమనుట. } (*)—

అయితే సమస్త ప్రాయశ్చిత్తములలో కృష్ణానుస్మరణము కంటె నుత్కృష్టమైనది లేదని చెప్పుచున్నారే సమస్తస్మృతులలో నున్ను కృచ్ఛ్రచాంద్రాయణా ద్యాచరణమున్ను ప్రతినిధులయిన గోతిలాది దానములున్ను గొన్నింటికి ప్రాణాయామములున్ను ప్రాయశ్చిత్తములుగా విధించియుండు నపుడు భగవన్నామస్మరణ ప్రాయశ్చిత్తమని యెట్లు చెప్పనగునంటే పాపమునకు ఫలము దుఃఖమే కాబట్టి కృఛ్రచాంద్రాయణాది దేహకష్టములున్ను గోతిలాదిదాన రూపక అర్థవ్యయములున్ను మనుజులకు దుఃఖజనకములే యగునని లోకాంతరమందును జన్మాంతరమందును బాపఫలరూపకములయిన దుఃఖముల ననుభవించుచున్నారు గావున దద్దుఃఖంబులకు నిప్పుడె చేయబడు దేహకష్టము వలనను అర్థవ్యయమువలనను గలిగెడు దుఃఖము ప్రతినిధిగా నగుననియు మరియు దానాదులితరులకు సుఖహేతువు లగు ననియు ప్రాణాయామాదులు వీనికి నారోగ్యహేతువు లగుననియు నెంచి కృఛ్రచాంద్రాయణా ద్యాచరణమున్ను గోతిలాది దానములున్ను ప్రాయశ్చిత్తములుగా శాస్త్రములలో చెప్పియున్నారుసరే.

అయితే అట్లు కాక దేహకష్టమున్ను అర్థవ్యయమున్ను భగవద్విషయములుగా నుపయోగించిన యెడల భగవంతునికి దయవచ్చి యీపాపములను మన్నించుటే గాక విశేషముగా శ్రేయస్సును గలిగించును.

—(❋) { భగవన్నామ స్మరణము ముఖ్యప్రాయశ్చిత్తమన్నందుకు ప్రమాణము } (❋)—

భగవన్నామ స్మరణమే ముఖ్యప్రాయశ్చిత్తమన్నందుకుస్మృతిప్రమాణము. భగవన్నామస్మరణ గూడా సర్వపాప ప్రాయశ్చిత్తమనిస్మృతులలో నెక్కుడ విధించియున్నదంటె ఇందుకు యోగయాజ్ఞవల్క్యస్మృతిలో ॥ శ్లో॥ నతావ త్పాప మీయేత యన్నామ్నా నహాతం హరేః । అతిరేక భయా దాహుః ప్రాయశ్చిత్తాంతరం బుధాః ॥ అని యున్నది అనగా నెవడైన గాని భగవన్నామ స్మరణవలన పోజాలని పాపములను చేయజాలడు-

అయితే సులభ ప్రాయశ్చిత్తము చెప్పినందున బుద్ధిపూర్వకముగా దోషములు చేయ బోదు రనియు ఈసులభ ప్రాయశ్చిత్తము మనము చేసితే గొప్ప పాపములను బోగొట్టునా యని శంకింతు రనియు దలంచి పెద్దలు ఇతర ప్రాయశ్చిత్తములను జెప్పిరనియున్నది వసిష్ఠస్మృతిలో ॥శ్లో॥ హిత్వా సకల పాపాని లబ్ధ్వా సుకృత సంచయం। సపూతో జాయతే ధీమాన్ మారజిన్నామ కీర్తనాత్॥ అనగాభగవన్నామ కీర్తనవలన సమస్తపాపములను పోగొట్టుకొని మరియు సుకృత సంచయములను బొందుచున్నాడనియు నున్నది.

మరియు ॥శ్లో॥ నామాపరాధ యుక్తానాంనామాన్యేవహరంత్యఘం । అవిశ్రాంత ప్రయుక్తాని తాన్యేవార్థకరాణిచ ॥ అనియున్నది అనగా నామాపరాధములుగలవారి పాపమ్మునునామములే పోగొట్టుచున్నవి. ఆనామములే అవిచ్ఛిన్నముగ స్మరింపబడి నట్టయితే పురుషార్థంబును గూడ గలిగించును అనిభావము.

ఇందువల్ల పైప్రాయశ్చిత్తములకంటె ఈనామస్మరణ హెచ్చైనది-

—(*) అనుతాప పడుట ప్రాయశ్చిత్తము కాదనుట. (*)—

మఱియును గొందరు అనుతాప పడుటయే ప్రాయశ్చిత్తమని చెప్పుచున్నారు. అది సరిగాదు యేలనంటే అనుతాపము వల్ల వాడు నికమీద పాపములు చేయక యుండునేగాని పూర్వపాపములు ఎట్లు నశించును గనుక దేవుడు శిక్షింపకుండునా.

అయితే దేవుడు పాపములకు అనురూపకమైన శిక్ష చేయకనే తన నామమును స్మరించిన మాత్రముచేతనే పాపములమన్నింప జేయునా యని యంటే దేవుడు సర్పాది విషములు చంపునవిగా సృజించియు బరమ దయాళుడగుటచేత నందుకు పరిహారముగా స్వల్పమైన యోషధియును బుట్టించెను యిదే దృష్టాంతము.

అయితే కాయక్లేశార్థ వ్యయములు గలుగ జేయు కృఛ్రి చాంద్రాయణ గోతిలాది దానములవంటి కష్టములైనవి కాకపోయి నను అనన్యగతికమైన మానసిక దృఢ విశ్వాసము గలుగుటయరుదు అట్టి దృఢవిశ్వాసముతో భగవంతుని స్మరించుట కంటె లోకములో కష్టమైనదియు ముఖ్యమైనదియు గనుపింపదు.

—(*) పుణ్యపాప స్వరూప నిర్ణయము. (*)—

సమష్టికి ముందు వ్రాసిన హేతువుల వల్ల పుణ్యపాపజనక కార్యము లిట్టివని ఘేపడలేదు. అయితే ఆయాదేశములో నాయా కాలములో నాయా జాతిలో అప్పటి విద్యమానమునుబట్టి బుద్ధిమంతులు పదుగురు మంచివని యెంచునవి పుణ్యము లనియు జెడువని యెంచునవి పాపములనియు పండితులువ్రాసినశాస్త్రములని యుక్తికి వచ్చుచున్నది. ఇందుకు ॥ మనుః ॥ శ్లో ॥ జాతిజాన పదాన్ ధర్మాన్ శ్రేణీధర్మాంశ్చ ధర్మవిత్ । సమీక్ష్యకుల ధర్మాంశ్చ స్వధర్మం ప్రతిపాదయేత్ ॥ అనగా తత్తజ్జాతి ధర్మముల నున్న

ఆయా దేశములలో వాడుకగా నడుచు ధర్మములనున్ను ఆయాతెగలవారు యేర్పరచుకొని యుండే శ్రేణిధర్మములనున్ను తన్నే కులములో దేవుడు పుట్టించినాడో ఆయా కులములలో సదాచారముగా వచ్చే ధర్మములనున్ను చక్కగా తెలుసుకొని ధర్మశ్రేష్ఠైన వారి వారి సద్ధర్మములను వారువారు నిర్ణయించుకొని తప్పక జరిపించవలయును, అనిభావము.

కులధర్మవిషయములో మనువు ॥ శ్లో ॥ యేనాస్య పితరో యాతాః యేనయాతాః పితామహాః । తేన యాయా త్సతాంమార్గం తేన గచ్ఛన్నరిష్యతి ॥ అనియున్నది. అనగా, తనతండ్రులు తాతలు ఏమార్గమున నడచిరో, తానును ఆమార్గంబుననే నడువవలయును, ఆమార్గంబుననే నడచినచో సన్మార్గమునుబొందగలడు, అనిభావము.

ఇందుకు గీతలలోతృతీయాధ్యాయములో॥ శ్లో ॥ శ్రేయాన్ స్వధర్మోవిగుణః పరధర్మాత్స్వనుష్ఠితాత్ । స్వధర్మేనిధనం శ్రేయః పరధర్మోభయావహః ॥ అనియున్నది ఇందుకుభావము.

తనధర్మము గుణములేనిదైనప్పటికిన్ని పరధర్మమును అనుష్ఠించుట కంటే తనధర్మమును ఆచరించడమే శ్రేయస్కరమైనది. తనధర్మములోనే చచ్చుటమేలు గాని పరధర్మమెంత మేలైనదిగానుండినను అది భయంకరమైనది అనియున్నది కాబట్టి యెగువజెప్పియుండు ప్రకారము శాస్త్రోక్తములైన వారివారి స్వధర్మములనే వారువారు అనుష్ఠించవలసినది. భాగవతములో, (క) తమతమ ధర్మము దప్పక । సముతైనను నమ్మితిరుగ సమ్యాలకును. బం । ధము

ననుజూచిన విరియాను । గమలా ప్రదు వాజమ విరియు ఘనతమము శ్రియణ॥ అనియున్నది. ఇక్కడ చూచుటనగా తలచుట.

అయితేఆయాశాస్త్రములలో అర్థవాదములుగా నపూర్వ ములను జెప్పియుండు వాట్లవల్ల పుణ్యాపాపములు గలుగవు.

అయితే వారువారు ఏర్పఱచుకొని శాస్త్రములలో వ్రాసి న ధర్మాధర్మములు పుణ్యాపాపహేతువు లెట్లవునని యంటే వా రువ్వారు అట్టి పుణ్యకర్మము లాచరించి నందున దేవుడు రక్షించు నను విశ్వాసము గలిగి నట్టులగుచున్నది గనుక వారలయభి సంధికి దేవునికి ప్రీతి గలిగి రక్షించుచున్నాడు. అట్టిపాపకర్మము లాచరించి నందున దేవుడు శిక్షించు ననుభయమువానికి లేనట్టు లేర్పఱుచున్న ది గావున నిట్టికార్యములు చేయుటచే దేవుడున్నాడనే యాస్తిక్యము నకు లోపము గలిగినందు వల్ల దేవుని కప్రీతిగల్గి వాడిని శిక్షించు చు న్నాడు.

మరియును గొందరు దేవుడు సృజించిన ప్రపంచ భూతము లకు దుఃఖములు చేయుట పాపమనియు సుఖమును జేయుటపుణ్య మనియు జెప్పుచున్నారు. అదిసరియైనదేగాని సాధ్యముకాదు. ఎట్ల నగా॥ మనుః ॥ శ్లో ॥ అహస్తాని సహస్తానా మపదాని చతుష్ప దాం । ఫల్గూని తత్రమహతాం జీవో జీవస్య జీవనం ॥ అనగా జీవములు గల జంతువులలోనే, హస్తములు లేని జీవులు హస్తములు గలజీవులకున్ను, పాదములు లేని జీవులునాలుగు పాదములుగల జీవు లకున్ను, చిన్నవిగా నుండు జీవులుగొప్పజీవులకున్ను, జీవనముగుచు న్నవి అని చెప్పియున్నాడు. జీవులనగా జీవశరీరము లనిభావము.

ఐతే ఇది విధివచనమాయని యంటేకాదు. ఇందుకు మనుః॥ నమాంసభక్షణే దోషో నమద్యేనచ మైథునే । ప్రవృత్తిరేషా భూ

తానాం నివృత్తిస్తుమహాఫలా ॥ అని చెప్పబడియున్నది. అనగామాంసభక్షణమందుగాని, మద్యపానమందుగాని, మైథునమందుగాని, దోషములేదు. ఇదిభూతంబులకు ప్రవృత్తి. వీనిని విడుచుట మాత్రము మహాఫలము అనిభావము.

గనుక ఇది విధికాదు జీవులకు జీవనార్థముగ సృజించినవాని విషయములో దుఃఖము గలుగకుండ జేయుట యసాధ్యము కొందరు ఇతర జీవకోట్లకు ఆత్మలేదనియుప్రాణము మాత్రము కలదనియుదుఃఖముగలుగజేయగూడదనుట వాట్లవిషయముకాదనియు నట్లయినయెడల నెవరికిశక్యముగాదనియుమనుష్యుల విషయమే యనియు గొన్నియుక్తులచేత జెప్పుచున్నారు పాషాణ వృక్ష కీటక పశువృక్షాదులకు గొన్నికొన్నిటికి జ్ఞానేంద్రియ కర్మేంద్రియాదులలో గొన్నికొన్నిలేనందున వాట్లవాట్లకార్యలోపములను బట్టి యాత్మలేదని తలంచుచున్నారు.

అట్లయితే, జడబాల మూకాంధ బధిరాదులకు నింద్రియలోపము లున్నవి వీరలకు ఆత్మ లేనట్లా? మఱియు కడమ వాట్లకు ఆత్మలేనియెడల నవిచేయు కొన్ని కార్యములు,కొన్ని అనగా భ్రమరము కీటకమును దనవలెనే చేయుట ఈలాటివి విద్యాబుద్ధులు గల మనుష్యుడు చేయగలడా చేయజాలడు. ఇందువలన సృష్టిలో నొకదాని వలన నగుకార్యము మరియొకదానివలన గాకుండు నట్లు చేయుటయే, దేవుని చమత్కారము గావున నితర ప్రాణులకు ఆత్మ లేదని చెప్పుటకు వారి యుక్తిచాలదు.

ఐతే దుఃఖమనుభవించుట మనస్సు వలననే గాబట్టి జీవులకు దుఃఖము గలుగ జేయగూడదనుట మానసేంద్రియము లేని వృక్షపాషాణ వ్రీహ్యాది జీవుల విషయముగా నుండదు.

ఇందువలననే ఋషులు కందమూల వ్రీహ్యాదులను భక్షించుచుండిరి. ఇంతేగాక మానస్సేంద్రియము గల జీవకోట్ల విషయమందైనను హింసజేయు నదిగా నుండు వాట్లను హింసించితే పాపము లేదని తోచుచున్నది.

ఇందుకు శత్రుసర్ప శార్దూలాదుల హింసింప వచ్చునని శాస్త్రములలోనుండుటే దృష్టాంతము, ఇట్లనే దనకనర్థము వచ్చునప్పుడు కొన్ని విషయములలో ననృతమాడుట సత్యమనిన్ని చెప్పియున్నారు.

ఇందువల్ల, శరీరమాద్యంఖలు ధర్మసాధనం, అన్నవచనమునుబట్టి ఇవి ధర్మములేయగుచున్నవి మరియు నీలాటివి గాక తక్కినవి యితరులకు జేయు సుఖదుఃఖములే పుణ్యపాపహేతువులగును. అనియంటేఅట్లయినను మనుజునికి సుఖము జేయుటయే గనుక మద్యమాంసమైథునాది దానములును పుణ్యములగునా? ఇన్నిటికి నొకనికి దుఃఖము గలుగనిది మరియొకనికి సుఖముగలుగదు. ఎట్లనగా సేవకుడు కష్టము జేయక పోతే స్వామికి సుఖమెట్లు గలుగును. కష్టమంతయు దుఃఖమేను ఇందుకు వేతనము పరిహార మనిన యెడల పరస్త్రీ గమన విషయములోను దానికి నిచ్చు ధనమే పరిహారము కావలసి వచ్చును ఇట్లనే మద్యమాంసాదులు బ్రాహ్మణులకు క్రయముచేత దోషపరిహారము కావలసి వచ్చును అయితే, తేనె శ్రాద్ధాదులలో నుంచుమని యున్నదే, అభక్ష్యములైన యనేక మధుమక్షికలను జంపితేగాని తేనె దొరకదు. అదిక్రయముచేతనే శుద్ధము కావలెను అయితే కలిలో మాంసనిషేధము విప్రులకు జెప్పబడియున్నదిగాని పూర్వమువీట్ల కన్నిటికి క్రయముచేత శుద్ధియని చెప్పబడియున్నది. ఇది యుక్తికి సరిగానున్నది వాని వాని జీవనార్థము హింసించి విక్రయించు వానికి దోష

నైనప్పటికిని క్రయమిచ్చువానికి దోషముండదుగాని తాను హింసించి మాంసము దినగూడదు. అందులోను ఇట్టి ధర్మసూక్ష్మములు గలవు ఎట్లైనను సమష్టికి భగవత్ప్రీతిని బట్టియే పుణ్యంబును భగవదప్రీతిని బట్టియే పాపంబును నేర్పడుచున్నది గావున భగవన్నామ స్మరణ వలన ఆయన దయగలిగి పాపములను మన్నించుచున్నాడు. అట్లని బుద్ధిపూర్వకముగా బాపములు చేసితే గాపట్య మవునుగాబట్టి మన్నింపకుండుటయే గాక యతిశయముగా భగవంతుడికి కోపము వచ్చి అధికముగా శిక్షించును. ఇందువల్ల యుక్తిచేతనున్ను శాస్త్రముచేతనున్ను భగవన్నామ కీర్తన సర్వపాప ప్రాయశ్చిత్తమగును ప్రాయశ్చిత్తమునకు ముఖ్యముగా కృష్ణనామకీర్తన యేల చెప్పినాడంటే పై వివరించిన కృష్ణ నామ వ్యుత్పత్తి శ్లోకార్థమువలన భుక్తి ముక్త్యర్థముగ గీర్తించే పరబ్రహ్మ విషయక నామ మయినందున బాపరూప ప్రతిబంధకమున్నయెడల భుక్తిముక్తుల నిచ్చుటకు వల్లయుండదు గాబట్టి పాప ప్రాయశ్చిత్తము ఈనామమునకు ముఖ్యమైనముందు పనిగా నున్నది.

—(*) { యుక్తిశాస్త్రము యొక్కయు ఉపదేశ శాస్త్రము యొక్కయు వివరణము. } (*)—

లోకములో శాస్త్రములు రెండువిధములు.

౧ యుక్తిశాస్త్రము అనగా యుక్తిసిద్ధముగా మనస్సాక్షికి వచ్చునది. ఇది ప్రమాణమైనది.

౨ ఉపదేశశాస్త్రము అనగా జెప్పువారికిని వినువారికిని దెలియనిది.

అయితే నాద కళాదులు అష్ట పురుషాది విద్యోపాస్యములు చిత్తైకాగ్ర్య జన్యానందములు అనుభవ వేద్యములు గాన యుక్తికి

రావనిచెప్పెదరు. ఈలాటి సంగతులలోనే గురుకీలకము తెలియవ లెనని చెప్పెదరు గురువులు ఇంద్రియ సన్నికర్షణములవల్ల నాద బిందు కళలు కనుపించే ముద్రాది లక్ష్యములు చిత్తైకాగ్రతవల్ల ఆనందాదులు గలిగే సమాధులు చూపినవి బ్రహ్మము లని భ్రమింప జేసి ద్రవ్యమును సంపాదించుకొనుచున్నారు. ఇందుకు ॥గీ॥ మతము వలసుగ లిగిమాటలు బహుల పల్కి। ముచ్చు సుద్దులనొగి మోస పుచ్చి। కాసు రాబెనగెడి కష్టుడు గురుడౌనె। విశ్వదాభిరామవినురవేమ॥ అనిచెప్పియున్నది. ఇవి దేహస్వభావ సిద్ధము లగుట వలన బ్రహ్మము కావని యుపోద్ఘాత స్తోత్రములో ౧౪ శ్లోక వ్యాఖ్యానమునందు వ్రాయబడియున్నది ఇందువలన యుక్తిసిద్ధముగా మనస్సాక్షికి వచ్చు నిటువంటి గ్రంథ మేదియు గాదని పక్షపాతము లేని బుద్ధిమంతు లంగీకరింతురు.

—(*) కొందఱి మతస్థుల దురభ్యాస దురాచారములు.(*)—

బుద్ధిలేనివారు పిచ్చిసంగతులయినను అభ్యస్త తత్వములైన మతములలోని పిచ్చులను నస్యాదుల వలె విడువ జాలక దీన్ని దూషించుదురు. ఇందు వలననే నీతిశాస్త్రములయందు దురభ్యాసములు చేయగూడదనియు నట్లు చేసిన యెడల నవి సంభవింపనపుడు వీడి కేమియుం దోచక వాట్లకు లోబడి శ్రమపడ వలసి వచ్చుచున్నదనియు చెప్పియున్నారు. ఇందుకుస్మృతిలో ॥ శ్లో॥ గాడీతాడీచ ఖర్జూరీ పౌస్తికీ విజయా జయాషడేతా మదిరాః ప్రోక్తాః ॥ అని చెప్పబడి యున్నది. ఇందుకు భావము గాడీ అనగా గుడముతో జేయ బడిన మద్యాదులన్నియు, తాడీ అనగా తాటిచెట్టు టెంకాయ చెట్టు మొదలయినవి గొలలుకోసి కల్లు కట్టునవియన్నియు, ఖర్జూరీ అనగా ఈతచెట్టు మొదలయినవాట్లకు చెట్టునుగోసి కల్లు కట్టునవి యన్నియు, పౌస్తికీ అనగా గసాల కాయ గీచి తీసినదాని బంక అయిన అభిని, విజయా అన

గా బంగి ఆకు కల్లీ మొదలయినవి, జయా అనగా పొగాకు దాన్ని నస్యముగాను చుట్టగాను హుక్కాగాను సుర్తి అనగా నోటిలో వేసుకోవడముగాను ఉపయోగించడము, ఇవియన్నియు న్మాదమును గలిగించి మనస్సును ఆకర్షించునవి గనుక వీటికి మదిరా అని పేరు వచ్చినది యిదిగాక యేవయినాసరే అభ్యాసపడితే విడుచుట కష్టము॥ శ్లో॥ అనేక దోషదుష్టస్య కాయస్యైకో మహాన్ గుణః। యో యథా వర్తయత్యేనంతం తథైవాను వర్తతే॥ అనియున్నది అనగా ననేకదోషంబులతో గూడిన దేహంబునందొక్క గొప్పగుణంబు గలదు. అది యెయ్యది అనగా ఎవ్వడు దీని నెట్లు మలుపునో, ఇది, అతని నట్లే యనువర్తించును అనిభావము. గనుక మంచి వాట్లవిషయములో శరీరమును మరపవలసినది గాని చెడ్డ వాటియందు మఱపగూడదు మఱియును.

—* దురాచారములు గల మతములు. *—

దురాచారములు శాస్త్రీయములనియు నశాస్త్రీయములనియు ౨, విధములు.

౧, నిర్బాధకభూతముల హింసాదులు అనగా యజ్ఞములలో జెప్పబడి యుండు హింసాదులు శాస్త్రములలో జెప్పబడియుండునవి శాస్త్రీయములు.

౨, శాస్త్రములలో జెప్పబడక తన సంతోషము కొఱకు జేయబడునవి, యశాస్త్రీయములు.

ఇట్టి అభ్యాసదురాచారములైన మతముల స్వరూపము కొంత వ్రాయుచున్నాను ఎట్లనగా ఇందువలన నైహికాముష్మికములు గలుగుచున్నవని కుమారి సాధించుట అనగా తనమూత్రమును తాను త్రాగుట ఇందుకు కాపాలికతంత్రసంగ్రహములోని॥ శ్లో॥ అత్యల్పబలత్వాత్పరి

మాంభధారాం విహాయ నిస్సారత యాంత్యధారాం । నిషేవ్యతే కేవలమధ్య ధారా కాపాలికై ర్యోగివరైః కుమార్యాః అనగా కుమారి యనగా మనుష్యునియొక్క మూత్రము అందులధారలో మొదటి భాగము అతికారైనది కడపటి భాగము నిస్సారమైనది అందుల మధ్యభాగము యోగివర్యులగు కాపాలికులచే సేవింప బడుచున్నది. అని భావము. కొందఱు వైష్ణవులు చతురక్షరి సాధించుట యనగా నారాయణ యనునాలుగు అక్షరములకు గురువు యొక్క మలమూత్రవీర్యోచ్ఛిష్టములు అర్థమని వాటిని గల్పి త్రాగుట. మిధున శేషము సాధించుట యనగా దనభార్యను గురువు నొద్దకు బంపి గురువునకు స్ఖలనమైన రేతస్సును దననాలుకతో నాకుట. అన్న శేషము సాధించుట యనగా గురువునకు మద్య మాంసము లధికముగ నిచ్చి గురువు వమనము చేసుకొంటే దానిని తన చెయ్యి తగలకుండా తన నోటితో దినుట యిదే శునక వత్స న్యాయమని చెప్పెదరు. తోడభిక్ష యిచ్చుట అనగా కొందరు గురువుకోరితేను కొందరు అతిథి కోరితేను తన భార్యనురతికి బంపుట. విష్ణుప్రీతి యని రవికెల యుత్సవము జరిపించుట అనగా గురువు ఎంగిలి చేసి యిచ్చిన మద్య మాంసములను స్త్రీలు పురుషులు బాగాతిని కయిపెక్కిన వెనుక స్త్రీల రవికెలుతీసి కలిపి కుప్పగా నుంచి గురువు సంజ్ఞ చేయగా చూరము నుండిపురుషులు పరుగెత్తుకొని వెళ్లి యెవరికి దొరకిన రవికెను వారెత్తుకొని అందులో తల్లి, తోడబుట్టు, కొమాతెౘ, రవికె వచ్చినను దానితో గ్రీడించుట. ఇందుకు నేను జెప్పించిన బ్రహ్మోచందనశతకము కొనన ఆభాసరసిక తారావళి యందుండుపద్యము॥ సీ॥ మద్య మాంసములతో మహిని రామానుజ కూటముల్ చే సిభక్తులమటంచు । రవికెలోత్సవమున దల్లితోడని లేక క్రీడింతురది విష్ణు ప్రీతియనుచు। దనయాలి గురువు నొద్దకు బంపివాని తేజముదింద్రుమిథున

శేషంబటంచు। మరి మద్యమాంసంబు గురువు మెసవి క్రక్కి- చెలగి వెక్కు-డు రాత్మ శేష మనుచు। చతురతురి యటంచు జతపడె గురు మల మూత్రవీర్యోచ్ఛిష్టములు గుడుతురు। పెరుమాళ్లనైవేద్య పిశిత మద్యంబులు గురువుముందుగ దినికోరి మెంగి। లిచ్చినదినిమదమెక్కి- శిష్యుడు లేచి గురుపత్నిపై బడి గుద్ద పగుల। ద్రొబ్బ గురుడును మదమెక్కి- తోడు తోడ। శిష్య పత్నితో క్రీడించి సిగ్గులేక। పరగనిబ్బంగిపడరాని పాట్లు పడుదు। రవ్వనితో గొంద రాభాస రసికజనులు॥ అనియున్నది మరియు భైరవమతస్థులు॥ శ్లో॥ మద్యం మాంసంచమత్స్యశ్చ ముద్రా మైథునమేవచ। ఏతే పంచ మకారాస్స్యుః మోక్షదాహి యుగేయుగే॥ పీత్వాపీత్వా పునః పీత్వా యావత్పతతిభూతలె। పునరుత్థాయవైపీత్వా పునర్జన్మనవిద్యతే। మాతృ యోనిం పరిత్యజ్య విహారే త్సర్వయోనిషు, అనియు చెప్పుచున్నారు మరియు జచ్చినవారికి స్వర్గము గలుగుచున్నదని వానిచితిలో గాలిన యెముక దెచ్చి పొడిజేసి పాయసములో గల్పి బాపలకు ద్రవ్యమిచ్చి త్రాగించుచున్నారు దీనిపేరు శల్యపాయసము అని చెప్పుచున్నారు.

తనబిడ్డ బ్రతుక వలెనని ద్రిష్టితీసి పరుల బిడ్డలను రహస్యముగా జంపుచున్నారు. ఇదియె జీవికి జీవిబలి యనిచెప్పుచున్నారు.

మరియు వేద మతమువారు సౌత్రామణి యాగములోనుచ్ఛిష్ట భేదము లేకుండ సురాపానము చేయుట పౌండరీక యాగములోయజ్ఞగుండము పైన మంచెగట్టి యందుపైన స్త్రీపురుషులను రమింపజేసి వీర్యమును ఆగుండములో పడునట్లు చేసి అప్పుడు కొన్ని మంత్రములుచెప్పుట.

అశ్వమేధమునందు చంపబడినగుఱ్ఱపు శిశ్నమును యజమానుని

భార్య యుపస్థకు అశ్వవ్యుడుసంధానము చేసి యొక రాత్రియాకీతిగ నుంచుట అప్పుడు యజ్ఞశాల్లలో స్త్రీలను వివస్త్రలచేసి ఋత్విక్కులు క్రీడించుట. అగ్నిష్టోమాది యాగములలో యజమానుని భార్యచేత ఆపె జారుని పేరు అందరిలో జెప్పించుట అశ్వమేధ గోమేధాదుల యందు నాయా మాంసములను భక్షించుట. మరియు భారద్వాజసూత్రములో ఆహితాగ్ని శవ సంస్కార మంచు, ఆశవముతోకూడ రాజుయొక్క గోవును గొంచుకపోయి చితిని బ్రజ్వలింపజేసి, చచ్చినవాని భార్యయెదుట ఆగోవును అనేకులు చేరి దెబ్బలు కొట్టి విశేష శ్రమప రచిచంపవలెను. దానిమాంసము ఆచితిలో హోమముచేసి వెనుక ఆ ఆహితాగ్నిశవమును దానిలో వేయవలెననియున్నది. ఇందుకు అన్ని వేదమంత్రములు వ్రాయబడి యున్నవి.

ఆపస్తంభ గృహ్యా సూత్రములో జెప్పబడిన గోవధా సమయములు. ఏవనగా,

అతిథివచ్చినప్పుడును, పితృ దేవతలనారాధించునప్పుడును, అనగా శ్రాద్ధాదులందును వివాహకాలమందు అల్లుడికి మధుపర్కమిచ్చునప్పుడును, గోవునుజంపి ఆమాంసమును భక్షణకు నివ్వవలెనని చెప్పబడి యున్నది.

ఇవియన్నియు నెంత యసహ్యాకరములైనవో యెంత యన్యాయకరములైనవో ఎంతహింసాకరములైనవోమీరేయోచించుడు ఇట్టి వె యనాది పాడుకలచేత సద్ధర్మములుగా నెంచి జరిపించు వారునేసి గ్రంథమునందు వ్రాసినమనస్సాక్షికములైనతత్వములనెట్లుఒప్పుకొందురు అయినప్పటికిని బహుకాలము ఉండబోవు నీవిస్తారమైన ప్రపంచ

ములో నిప్పుడేని యెప్పుడేని యొకానొక బుద్ధిమంతుడు గలుగడా ఈ గ్రంథముయొక్క గుణగ్రహణము చేయడా అనునీయాసతో బహుప్రయాసపడి ఈ గ్రంథము వ్రాసినాడను ఇదే రీతిన మాలతీమాధవములోనుండు॥ శ్లో॥ యేనామ కేచి దిహనః ప్రథయంత్యవజ్ఞాం జానంతి తేకిమపి తాన్ ప్రతినైషయత్నః। ఉత్పత్స్యతే మమతు కోపి సమానధర్మా కాలోహ్యయం నిరవధి విపులాచ పృథ్వీ॥ అని చెప్పబడియున్నది.



—(*) { ఈగ్రంథ సమష్టి భావము. ఈయం
గుళీయకము నందలి ౪ అక్షరములం
దిమిడియున్న దనుట. } (*)—

ఈ యంగుళీయకము నందు జేర్పఁబడ్డ యీనాలుగక్షరములందె యీమనస్సాక్షిగ్రంథభావముఇమిడియున్నది ఎట్లనగా.

‘‘ దైవం సత్యం,,

అను నీరెండుపదములు.

ఈరెంటిని వేరువేరు వాక్యములుగ జేసిన యెడల
పరమును గురించి దైవమును
ఇహమును గురించి సత్యమును
సేవింప వలయు నని యర్థ మగుచున్నది.

దైవ పద ప్రయోగము భగవంతునియందు హరివంశములో।నదైవంకేశవాత్పరం, అనియు, గీతలలో, దైవంచైవాత్రపంచమం, అనియు బ్రయోగంబున్నది దైవశబ్దవ్యుత్పత్తి దివ్ అను ధాతువు మీద కృత్ ప్రత్యయముగలిగి సుబంతమై దేవశబ్దమేర్పడుచున్నది. దేవ శబ్దముమీద అణ్ప్రత్యయముగలిగి దైవశబ్దమేర్పడుచున్నది దివ్ధాతువునకు క్రీడాదులర్థముగనుక దేవ దైవశబ్దములకు నొకటేఅర్థము. ఎగువజగన్నాథ స్తోత్రములో ౧౦౫ వ నామమైన దేవనామవ్యాఖ్యానమందు నిందుకర్థము వ్రాయబడియున్నది.

సత్యము ఈశ్వరప్రీతి జనకమై పరమునకు సాధనము ఇందు వలన సత్యము పరమును గురించి వ్యవసాయము చేసినట్లగుచున్నది,

రెండుపదము లొక్కటిగ జేసితే,

దైవం సత్యం అని యగుచున్నది ఇందుకు మూడర్థములు.

౧, దైవం - సత్యం = దైవం సర్వశక్తి గల భగవంతుడు సత్యం వాస్తవముగా గలడు. ఇందుకు మనస్సాక్ష్యము చేతనాచేతన మిశ్రిత మైన ఈచిత్ర విచిత్ర ప్రపంచమునున్నూ నానా వస్తువులయందు త త్తత్స్వభావములనున్నూ నిర్మించుటకు స్వనియమనమును జగత్తు అతి క్రమింపకుండు నట్లు చేయుటకు సర్వశక్తిగల భగవంతుని నంగీకరిం పక విధిలేదు.

౨, దైవం సత్యం = దైవం- దేవుడు సత్యం - సత్య స్వరూపుడు అనగా త్రికాలాబాధ్యుడు ఇందుకు అర్థం, భూత భవిష్య ద్వర్త మాన కాలముల నశింపక నిత్యముగా నుండువాడు అనుట.

3, దైవం సత్యం = దైవం- అదృష్టము సత్యం - వాస్తవముగా గలదు అదృష్ట మనగా లౌకిక కారణము కనుపించనిది ఇందుకు మన స్సాక్ష్యము. వారి వారి యనుభవము నందు దమకు గలుగుచుండు నిర్హేతుక సుఖ దుఃఖములు లాభ నష్టములు గారణ సామగ్రి యుండియు నొకప్పుడు కార్యము పుట్టకుండుటయు నొకప్పు డప్రయ త్నముగా కార్యములు సిద్ధించుటయును జూడగా అదృష్టమును నంగీక రింపక విధి లేదు.

అయితే అదృష్టమను నది జడముగనుక యదృష్టానుసారముగ దేవుడే యాఫలముల నిచ్చుచున్నాడు ఇందువలన స్పష్టముగా దేవు డున్నట్లు లేపడుచున్నది.

ఇంతేగాక యీనాలుగు అక్షరములే యిందుకు ప్రతిజ్ఞా దృష్టాంతములగుచున్నవి ఎట్లనగా.

ప్రతిజ్ఞ, దైవంసత్యం = ఇందుకు అర్థము.

దేవుడు వాస్తవముగా గలడు ఈప్రతిజ్ఞకు దైవంసత్యం, అనువదియే దృష్టాంతము ఎట్లనగా దైవం అనగా అదృష్టం।సత్యం అనగా వాస్తవముగా గలదు.

అయితే ఇది జడ మగుటచేత వాని వాని యదృష్టానుసారముగా తత్తత్ కార్యములయందు దేవుడు ఫలముల నిచ్చుచున్నాడు ఈయనుభవమును బట్టి దేవు డున్నాడని యేర్పడు చున్నది గాననిదే దృష్టాంతము ఇందువల్ల నీనాలు గక్షరములలో చేరిన వాక్యమే ఇందుల ప్రతిజ్ఞా దృష్టాంతము లగుచున్నది.

వీడి యదృష్టాను సారముగ దేవుడు సిద్ధ్యసిద్ధి రూపక ఫలములనిచ్చుట. ఇట్లుస్పష్టముగానుండ దీనికి కొందరు చెప్పేదియేమంటే.

కొన్ని కార్యములు సిద్ధ్యసిద్ధి విషయములలో సూక్ష్మములైన కొన్ని కారణము లుండుట తెలియరానందున నదృష్టానుసారముగా దేవుడు జరిపించు నట్లు ఆస్తికులు పొరపాటుగా దలచెదరని నాస్తికులు ఆక్షేపించు చున్నారు అది సరికాదు యేల నంటే మనకు తెలియని కొన్ని కారణము లున్నవని వారు చెప్పుటకు యేమి యుక్తి అట్లనుటకంటే అదృష్టాను సారముగా ఫలములు జగత్కర్తవలన నియ్య బడుచున్న వనుటకు నేమి యాక్షేపము.

అయితే జగత్తు కర్త లేకయే స్వభావముగా కలుగుచున్నదని చెప్పుదురు. అట్లు కాజాలదని ఇందు స్వభావవాద నిరాకరణమందు వివరముగా వ్రాసి యున్నాను కాబట్టి సర్వమునకు జగన్నాథుడే ముఖ్యకారణము.

—(❁)జగన్నాథుని ప్రతిపాదించు ముఖ్యశ్లోకము.(❁)

అట్టి జగన్నాథుని ప్రతిపాదించు ముఖ్యమైన॥ శ్లో॥ జగన్నాథో జగత్కర్తా జగత్త్రాతా జగద్విభుః। జగదీశో జగద్భర్తా జగద్వంద్యో జగన్నుతః॥ దీనికి అర్థము.

జగన్నాథో — జగత్తుకు నాథుడైనవాడు.

జగత్కర్తా — జగత్తును నిర్మించినవాడు.

జగత్త్రాతా — జగత్తును రక్షించువాడు.

జగద్విభుః — జగమునందంతటా వ్యాపించి యుండువాడు.

జగదీశో — జగత్తుకు నియామకుడైనవాడు.

జగద్భర్తా — జగత్తును భరించియుండువాడు.

జగద్వంద్యో — జగత్తుచే నమస్కరింప దగినవాడు.

జగన్నుతః — జగత్తుచేత స్తుతింపదగినవాడు.

అయిన నీ ప్రేరణచేత నేను వ్రాసిన ఈ గ్రంథ మందుండు లోపాలోపములు తండ్రికి పసిబిడ్డని యొక్క అవ్యక్త వాక్యములు ఆనంద జనకము లైనట్లు నీకు ఆనంద జనకము లగునని నమ్మెదను.

—(❁) { ఇహమునకుమానమును పరమునకు నామమును ముఖ్యసాధనమనుట. } (❁)—

ధర్మార్థ కామ మోక్షములను దెలుపు సహేతుక నీతి సూత్రములు హితశత వాక్యములతో జేర్చి యొక నీతిగ్రంథము ను వ్రాసి యున్నాడను. అందులో సారమయినది పరలోకమునకు నిహలోకమునకు ముఖ్యమయిన నీతి యీ రెండక్షరము లందు నిమిడి యున్నది యెవ్వియనిన.

నామం.

ఈ రెండు అక్షరములను మాత్రము అనగా
హల్లులను వ్యత్యాసము చేసితే;

మానం

అనియగుచున్నది.

ఇవి పరమునకు నిహమునకు ముఖ్యములైనవి ఎట్లనగా
పరమునకు ముఖ్యము భగవన్నామము.
ఇహమునకు ముఖ్యము వారివారి మానము.
ఈ రెంటిని గల్పితే.
నామం మానం అని యగుచున్నది.

అనగా పరమును గురించి భగవన్నామము, మానం అనగా నామమె ముఖ్యప్రమాణమని యగుచున్నది. మరియు భగవన్నామమును మానమనగా మానుకొన మనుట. ఈ రెండు పదములను జేర్చి వ్యత్యస్తము చేసితే.

మానం నామం అని యగుచున్నది.

అనగా నిహములో దనప్రతిష్ఠను గాపాడుకొనుటయేమానం. నామం అనగా తనమానమును గాపాడుకొనుటయే తనపేరుప్రతిష్ఠ లోకి రావడము ఇందువల్లనే మ నమునకు మానుషమని పేరు మానుషమనగా మనుష్యధర్మము అది లేకపోతే మనుష్యపశువని భావము పరమునకు ఇందువలన అనన్యగతికమైన దృఢవిశ్వాసముతో అందుకు అనుభావమైన భగవన్నామ కీర్తన చేయుట వలన సర్వపాప పరిహారమును గలుగజేసి వీడికేది పరమమయిన శ్రేయస్సో దానిని

భగవంతుడు కలుగఁ జేయుచున్నాడు. ఇహమునకు తనమానమందు దృష్టి గలిగి యసత్యా ద్యక్రమములు చేయకుండి నందున లోకహింస లేక యుండుటయు అందువలన లోకములో కీర్తి ప్రతిష్ఠలు గలుగుటయు నెప్పుడు జగత్తు సంతోషించుచున్నదో అప్పుడు జగత్కర్తయైన పరమాత్మ సంతోషించుటయు గలుగు [illegible] కాబట్టి నీతిశాస్త్రములలో "నామం" అను సిరోవతీరములు [illegible] ములకు ముఖ్యమతైనవి. ఈగ్రంథములో సుధాహృత [illegible] గ్రంథ విస్తర భీతిచే ముఖ్యములైన వానిలో నతిసంగ్రహము చేసి వ్రాయ బడినవి. ఇందువలన స్థాలీపులాక న్యాయముగా బుద్ధిమంతులైనవారు ఇందలి భావములను గ్రహించ వలయును విపులముగా వ్రాసినయెడల నొక్కొక్క విషయము ఈగ్రంథమంతయగును గావున సంగ్రహించి వ్రాసితిని.

—(*) ఎల్లవారికిం దెలియుటకై యిందు గ్రామ్య
పదంబులును బ్రయోగింప బడ్డవనుట. (*)—

మరియు నందరికి దెలియుటకు తేలికయగు వాడుక మాటలు గాను గ్రామ్య ప్రయోగములు గాను వ్రాసినాడను ఎందువల్లనంటే. తెనుగు వ్యాకరణము చిన్నగ్రంథ మైనను పూర్వీకులు చదివించడము లేదు ఏలనంటే యేభాష యేనియు ఆ దేశములో నుండు వారు విశేషాభ్యాసము చేత నుచ్చారణ సౌకర్యార్థము గొన్ని యక్షరములు లోపించునట్లు కొంచెముగా మాటలాడుట యాచారమైనందున అంతగా ఆవశ్యకము లేదని మాని వేసినారు ఆలాగు చదివిన వారే బహుజనులు ఉండుట చేతనున్ను వ్యాకరణము చదివిన వారైనను మాటలాడు నప్పుడు గ్రామ్యముగానే ఉచ్చరించుట వలననున్ను వ్యాకరణ శిక్షితముగా వ్రాసితే కొందరికి తాత్పర్యము భిన్నముగనగు ననియు నెంచి ఈగ్రంథాభిప్రాయము అందరికి చక్కగా దెలియవలె

నని వాడుకగా నుండు మాటలతో వ్రాసినాడను ఏలక్షణశాస్త్ర మేనియు లక్ష్యము చూచి పిమ్మట కొన్ని సంకేతములు ఏర్పరచగా లక్షణము పుట్టుచున్నది ఇందువలన తెనుగుభాష యనాదిగా నుండి నన్నయభట్లు ఈవల లక్షణము చేసినందున పూర్వపు వాడుకప్రకారమే సమస్త జనులు ఉచ్చరించుచు నుండుట వలన గ్రామ్యప్రయోగములే అందరికి తెలియ దగినవి గాన నీలాగు వ్రాసినందుకు అంగీకరింప వలయును.

ఈమనస్సాక్ష్యము అను తత్త్వగ్రంథము, ప్రమాణ మయ్యెడి పక్షములో తమ తమ మనస్సునకు దోచిన దంతయు మనస్సాక్ష్యమై ప్రమాణము కావలసి వచ్చునని కొందఱు చెప్పెదరు. ఇది అలాటిది గాదు, అట్లయ్యెడి పక్షములో, దేవుడున్నాడు, లేడు, అను మతములు వారివారి మనస్సుకు దోచి వ్రాసినవేను. మరియు దనసుఖము నిమిత్తముగ నితరులకు దుఃఖ జనకములైనవి కూడ తన మనస్సుకు దోచినవికూడ ప్రమాణములు గావచ్చును. ఈ మనస్సాక్ష్యముఅట్టిది గాదు. ఎట్టిదనగా. ఇందుకు మనుస్మృతియందు॥ శ్లో॥ ప్రత్యక్షం చానుమానంచశాస్త్రంచ వివిధాగమం। త్రయం సువిదితం కార్యం ధర్మశుద్ధి మభీప్సతా ॥ అనియున్నది అనగా, ధర్మశుద్ధిని గోరువాడు ప్రత్యక్షానుమాన ప్రమాణములును, నానావిధ వేదశాస్త్ర ప్రమాణమును,ఈ మూడింటిని జక్కగా దెలిసికొని యనుష్ఠింప వలయును అనిభావము.

మఱియు, శ్లో॥ పరిత్యజే దర్థ కామౌ యౌస్యాతాం ధర్మవర్జితౌ । ధర్మ మప్యసుఖోదర్కం లోక విక్రుష్ట మేవచ ॥ అని యున్నది అనగా శాస్త్రోక్త ధర్మవిరుద్ధములైన యర్థ కామములను విడువ వలయును. ఉత్తరత్ర దుఃఖమును గలిగించు నదియు లోక

విరుద్ధంబును నగు శాస్త్రోక్త ధర్మంబు నైనను విడువ వలయును అని భావము.

ఇందువలన శాస్త్రోక్తధర్మ విరుద్ధమైన మనస్సాక్ష్యము పనికి రాదు. తనకు, లోకమునకు, సుఖవిరోధమైన శాస్త్రము పనికిరాదు.

ఇంద్రియ గోచరమగు ప్రత్యక్ష ప్రమాణమును, కార్యమును బట్టి కారణమును నిశ్చయించు అనుమానప్రమాణమును, యుక్తియు, తదనుగుణ నానా మతశాస్త్ర ప్రమాణములును తనకు లోకమునకు సుఖకరమైన యంశంబును, ఇవి మొదలగు నంశములు తోచెడు మన స్సాక్షియొక్క భావము గలది యీమనస్సాక్ష్యము అనుగ్రంథము.

దీనిని బుద్ధిమంతులు పక్షపాత బుద్ధిలేక యోచించి యంగీకరించుదురని నమ్మి అట్టివారికి వందనములు చేయుచున్నాడను.

ఈగ్రంథములో నేర్పడిన సారాంశములు. ౬.

౧, దైవము సత్యము.

ప్రపంచ కర్తృత్వము వలనను, అదృష్టానుసార ఫలప్రదాతృత్వము వలనను, దైవము సత్యముగా నున్నాడనియు.

౨, నామ స్మరణము ముఖ్యము.

భగవంతునికి రూపములేనందున అనన్యగతిక దృఢవిశ్వాసముతో జేయు తద్గుణక్రియా ప్రతిపాదక నామస్మరణము శరణమనియు,

3, ఉపకారము చేయదగినది.

ఉపకారమునకు మించిన భగవత్ప్రీతి లేనందున నుపకారము చేయదగిన దనియు,

౮, తన సద్ధర్మములను విడువగూడదు.

దేవుడు, ఆయా మనుజుని ఆయాకాలములో పుట్టించి నందున, ఆయామనుజుడు తన సద్ధర్మములను విడువ గూడ దనియు,

౯, మానము నామము.

తనమానమును గాపాడు కొనుటయే, తనపేరు ప్రతిష్ఠకు వచ్చుట యనియు.

౧౦, భవిష్యత్తు ఆలోచింప వలసినది.

లౌకిక కార్య విషయమై ముందు ఆలోచింప వలసినది. అది అట్లుండగా "నాస్తిచేన్నాస్తినోహాని రస్తిచేన్నాస్తికోహతః" అనగా, ముందు ఆలోచన దేవుడు లేని యెడల నున్నాడను వానికి హానిలేదు, దేవుడున్న యెడల లేడనువాడు ముందు చెడి పోవుచున్నా డనియు.

ఇవియే యీగ్రంథములో సారాంశములు.

"దైవము సత్యము" అనునది ముఖ్య ప్రమాణము. దీని ననుస రించినవి, తక్కిన ౯, అని తెలియ వలెను.

ఈమనస్సాక్ష్య మనుగ్రంథముమొట్ట మొదట నాకు దోచినయం శములు వ్రాసి ౧౮౮౬ వ సం॥ మార్చి నెలలో అచ్చు వేయించి ప్రచురపరచితిని.

ఈవల మఱికొన్ని నాకుదోచిన విశేష విషయములు చేర్చి ౧౮౮౬ వసం॥ అక్టోబరు నెలలో రెండవమాఱును, మఱి కొన్ని విశేషములు చేర్చి ౧౮౮౭ వ.సం॥ జులై నెలలో మూడవమారును అచ్చువేయించి ప్రచుర పరచితిని.

ఇందుమీద నేవిధమైన యాక్షేపములు గలిగి స్థిరపడలేదు.

ఇప్పుడు నాల్గవమారు నాకు దోచినవి చేర్చి, గొప్పపండితులయొక్క యభిప్రాయము పుచ్చుకొనియు, విపులముగా వ్రాసి అచ్చువేయించి ప్రచుర పరచితిని.

ఇకమీద నేహేతువు చేతనైనను మార్చుటకు వలనుపడదు.

—(*)మనస్సాక్ష్యము.(*)—

అను తత్త్వగ్రంథము.

శ్రీకృష్ణార్పణమస్తు.

రచయిత ....

పుస్తకము ....

ఈయవలసిన తేది.	ఈయవలసిన తేది.	ఈయవలసిన తేది.

శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషానిలయము
సుల్తాన్ బజారు - హైద్రాబాదు

ఈ దిగువ పేర్కొనబడిన తేదినాడు కాని అంతకు పూర్వము కాని ఈ పుస్తకము వాపసు చేయవలెను. (తిరిగి ఈయవలెను)